ఏప్రిల్ - 2018 రూ.15/-

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక


డా॥ బి.ఆర్.అంబేద్కర్


మహాత్మా జ్యోతిరావు పూలే



## రాజ్యాంగ హక్కుల పరిరక్షణ బాధ్యత ఎవరిది?




విశ్వాంతరాళ పరిశోధకుడు

## స్టీఫెన్ హాకింగ్‌కు నివాళి



మంత్రి గంటా శ్రీనివాసరావుకు
యుటియఫ్ రాష్ట్ర నాయకులు ప్రాతినిధ్యం



ఆదిత్యనాథ్‌దాస్‌కు ప్రాతినిధ్యం



కరికాలవలవన్ కు ప్రాతినిధ్యం చేస్తున్న ఫ్యాప్టో నాయకత్వం



పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, యుటియఫ్ నాయకులతో కమీషనర్ చర్చలు




ఏవిఎస్ స్మారకోపన్యాసం కర్నూలు




ప్రత్యేక హోదా - విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలని పోస్టర్ విడుదల

పెన్షన్ సాధన సమితి నిరాహారదీక్షలు




యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి




యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ

# ఐక్య ఉపాధ్యాయ

**విద్యా విషయక మాసపత్రిక**

**ఏప్రిల్ - 2018**

**సంపుటి- 44** **సంచిక : 04**



## సంపాదక వర్గం

**టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వర రావు**
ప్రధాన సంపాదకులు

**షేక్ సాబ్జీ** సంపాదకవర్గ సభ్యులు

**పి.బాబురెడ్డి** సంపాదకవర్గ సభ్యులు

**సిహెచ్.శ్రీహరి** సంపాదకవర్గ సభ్యులు

కె.నాగమల్లేశ్వరరావు సంపాదకవర్గ సభ్యులు


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | -04 |
| మతోన్మాదం - అభివృద్ధికి ఆటంకం | -05 |
| బోధనా పద్ధతులు ఎన్ని రకాలు | -06 |
| డా॥ బిఆర్.అంబేద్కర్ జయంతి... | -07 |
| నేలకొరిగిన వైజ్ఞానిక తార! | -09 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | -10 |
| ఫ్యాప్టో డిమాండ్స్.... | -11 |
| పిడిఎఫ్ ఎమ్మెల్సీలు చర్చించిన .... | -12 |
| సిఎఫ్ఎంఎస్ ద్వారా జీతాల .... | -13 |
| ఎంప్లాయిూస్ హెూమ్ ఉద్యమ.... | -15 |
| ఫ్యాప్టో పిలుపుమేరకు నిరసనలు... | -16 |
| సమస్యలపై ప్రాతినిధ్యాలు | -20 |
| నిరసనలు - ధర్నాలు | -22 |
| ప్రశ్నోత్తరాలు | -23 |
| ప్రత్యేక హోదా - ఆంధ్రుల హక్కు | -24 |
| సదస్సులు - సమావేశాలు | -25 |
| ప్రభుత్వఉత్తర్వులు | -42 |



| | | | |
|---|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ | 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ | 650-00 |
| సం॥ చందా | : | ₹ | 150-00 |
| విడిప్రతి | : | ₹ | 15-00 |

**Union Bank Online**
**A/c No. 346402010025027**
**IFSC Code : UBIN0534641**



**ఐక్య ఉపాధ్యాయ**
యుటిఎఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2573763
9494112533
Website: www.aputf.org
E-mail: ikyopadhyaya1975@gmail.com


# రాజ్యాంగ హక్కులను పరిరక్షించాలి

డా॥ బి.ఆర్.అంబేద్కర్ నాయకత్వంలో రూపొందించబడిన భారత రాజ్యాంగం అన్ని వర్గాలకు సమాన హక్కులు అవకాశాలు కల్పించింది. పౌరులందరూ స్వేచ్ఛా, సమానత్వంతో జీవించాలని ఆకాంక్షించింది. కుల,మత వివక్షకు తావులేకుండా లౌకిక తత్వాన్ని నిర్దేశించింది.

కాని దేశంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు రాజ్యాంగ హక్కులపై దాడి చేస్తున్నట్లుగా అనిపిస్తోంది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత నాలుగు సంవత్సరాలలో దళిత బలహీన మైనార్టీ వర్గాలమీద దాడులు విపరీతంగా పెరిగాయి. దేశంలో ఒకే మతం ఉండాలనే వారి మతచాంధసవాద భావజాలమే ఈ దాడులకు మూలం. తినే ఆహారాన్ని సైతం మత ప్రచారాలకు వాడుకోవడం అత్యంత దుర్మార్గం. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరునుసైతం మార్పుచేసి ఒక మతానికి పరిమితం చేయాలనే వారి ఆలోచన మత దురహంకారానికి పరాకాష్ట. బిజెపి పాలిత రాష్ట్రాలలో అణగారిన వర్గాలపై దాడులు మరి ఎక్కువగా ఉన్నాయి.

మన రాష్ట్రంలో ఇటీవల జరిగిన గగనపర్రు, పెద్దగొట్టిపాడు ఘటనలు ఆందోళన కలించేవే. ఒక వర్గంపై జరిగిన దాడులను అరికట్టడంలో వైఫల్యం చెందడమే కాక వారిని పరామర్శించడానికి బయలుదేరిన ప్రజా సంఘాల నేతలను అడ్డుకోవడం పాలకుల వైఖరిని తెలియజేస్తుంది. ఒక ప్రక్క బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకునే వేలాది పాఠశాలలను రేషనలైజేషన్ పేరుతో మూసివేస్తూ, ఆ వర్గాలను చదువులకు దూరం చేస్తూ మరో ప్రక్క 'దళిత తేజం' పేరుతో వారిని ఉద్ధరిస్తామనడం ప్రభుత్వ ద్వంద వైఖరికి అద్దం పడుతోంది. ఎవరిని ఉద్ధరించడానికి దళిత తేజం? ఇది ఆయావర్గాలపై ఉన్న నిజమైన ప్రేమేనా అనేది ప్రజాస్వామిక వాదుల ప్రశ్న.

వీటన్నింటి నేపథ్యంలో ఇటీవల ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు సహజంగానే ఆ వర్గాలలో ఆందోళన కలిగించింది. తీర్పు సవరించాలన్న ఆందోళనకారులపై కాల్పులు జరపగా 9మంది మృతి చెందారు. రాజ్యాంగ హక్కులను పరిరక్షించాల్సిన వారే ఈ విధమైన తీర్పులిస్తే రాజ్యాంగ హక్కుల పరిరక్షణ బాధ్యత ఎవరిది?

పైగా కేంద్ర ప్రభుత్వమే ఆ చట్టాన్ని సమీక్షించాలని కోరిందని న్యాయస్థానం వ్యాఖ్యానించినట్లు వస్తున్న వార్తలు కేంద్ర పాలకుల వైఖరిని ప్రతిబింబిస్తోంది.

అంబేద్కర్ జయంతి జరుపుకొనే సందర్భంలో దేశంలో లౌకికతత్వం, రాజ్యాంగ హక్కులు పరిరక్షించబడాలనేది అందరి ఆకాంక్ష.

అంబేద్కర్ రాజ్యాంగాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెడుతూ "రాజ్యాంగంలో అంశాలు అమలు కాకపోతే రాజ్యాంగం తప్పుకాదు, రాజ్యాంగం అమలు చేసేవారిదే తప్పు" అని చెప్పారు. రాజ్యాంగాన్ని అమలు చేయాల్సిన వారు ఆ స్పృహలేకుండా కేవలం మత వాదమే ఎజెండాగా పనిచేస్తున్న రాజ్యాంగ లక్ష్యాలను, హక్కులను కాపాడుకోవడమే నేటి తక్షణ కర్తవ్యంగా మారింది.

# జాతీయం అంతర్జాతీయం

## మహారాష్ట్ర రైతుల లాంగ్‌మార్చ్

సరళీకరణ విధానాల ఫలితంగా ఛిద్రమౌతున్న జీవితాలతో, ఎలా పరిష్కరించుకోవాలో తెలీని దేశ ప్రజానీకానికి మహారాష్ట్ర రైతన్నలు మార్గం చూపారు. దేశంలో మారుమూలనున్న వారిని సైతం కదిలించే విధంగా చారిత్రాత్మక లాంగ్‌మార్చ్ నిర్వహించారు. ఆలిండియా కిసాన్ సభ ఆధ్వర్యంలో నాసిక్‌లో 25,000 మందితో ప్రారంభమైన ర్యాలీ, దారిలో గ్రామాల నుంచి చిన్నచిన్న పాయలను కలుపుకొంటూ 50000 మందితో ఎర్రజెండాలతో మహా ప్రవాహం లాగా ముంబై చేరింది. మార్చి 6న ప్రారంభమైన ర్యాలీ రోజుకు 30, 40 కి.మీ.వంతున 180 కి.మీ. సాగింది. బొబ్బలెక్కిన పాదాల తో, రక్తమోడుతున్న కాళ్ళతో బాధల్ని లెక్కచేయక విప్లవోద్రేకంతో రైతులు నడిచారు. కొండలు గుట్టలు దాటుకొంటు ఎర్రటి జలపాతం లా ర్యాలీ సాగింది. మొదటి రోజు "నాసిక్‌లో మొదలైన రైతుల ర్యాలీ" అంటూ నిర్లిప్తంగా ఏదోఒక మూలన వార్తగా రాసిన మీడియా, ర్యాలీ ఉధృతికి తలొగ్గి పోటీపడి విస్తృతంగా ప్రచారంలోకి తెచ్చింది. పోరాటం తీవ్రత అటువంటి అనివార్యతను ఉదారవాదులలో సైతం తెస్తుంది మరి!

దారిపొడుగునా రాజకీయ పార్టీలు (బిజెపి తప్ప), స్వచ్ఛంద సంస్థలు, యూనియన్లు, వ్యక్తులు ముందుకొచ్చి నీళ్ళు, ఆహారం, చెప్పులు ఇచ్చి సంఘీభావం తెలిపారు. గతంలో జులై 1 నుండి 11 వరకు రైతుల సమ్మె ఫలితంగా ఇచ్చిన హామీలు నేటికీ నెరవేర్చని మహారాష్ట్ర ప్రభుత్వం ఈ దెబ్బకు దిగివచ్చింది. ముఖ్యమంత్రి ఫడ్నావీస్ దిగివచ్చి 3 గం॥లపాటు కిసాన్ సభ నాయకులతో చర్చలు జరిపారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం కలిపి గిట్టుబాటు ధర, ఋణ మాఫీ వంటి డిమాండ్లపై అంగీకారానికి రావడం జరిగింది. ఇది రైతుల విజయం! విజయాలకు రైతులు చూపిన మార్గం!!

## ఎఫ్‌ఆర్‌డిఐ బిల్లుపై బ్యాంకు సంఘాల ధర్నా

ఎఫ్‌ఆర్‌డిఐ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మార్చి 21న పార్లమెంట్ స్ట్రీట్‌లో "బ్యాంకు ఉద్యోగ సంఘాల ఐక్య వేదిక" ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో సిపిఎం, సిపిఐ, ఆర్ఎస్‌పిల యం.పిలు తపన్‌సేన్, రాజా, ప్రేమచంద్రన్ పాల్గొని సంఘీభావం తెలిపారు. తపన్‌సేన్ మాట్లాడుతూ ప్రభుత్వరంగ బ్యాంకులపై దుష్ప్రచారం జరుగుతోందని, దీనికి మోడీ ప్రభుత్వమే సారథ్యం వహిస్తున్నదని తెలిపారు. ఎఫ్‌ఆర్‌డిఐ బిల్లు ఎంత ప్రమాదకరమో సిపిఎం పార్లమెంటులో వివరించిందని చెప్పారు. రైతులు, గ్రామీణులు అత్యధికంగా ప్రభుత్వ బ్యాంకులపై ఆధార పడుతున్నారని, వాటిని మూసివేసి ప్రైవేటు కంపెనీలకు అప్పగించాలని ప్రయత్నం జరుగుతుందన్నారు.

ప్రభుత్వ సొమ్మును కాపాడండి!

ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరించొద్దు

ఎఫ్‌ఆర్‌డిఐ బిల్లు ఉపసంహరించుకోవాలి! అంటూ నినదిస్తూ ధర్నా సాగింది.

## చార్టర్ స్కూళ్ళకు ముగింపుపలికిన న్యూజిలాండ్

న్యూజిలాండ్ విద్యామంత్రి చార్టర్ స్కూళ్ళను నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించాడు. ఇదొక విఫల ప్రయోగంగా అభివర్ణించాడు. చార్టర్ స్కూళ్ళు ప్రైవేటు భాగస్వామ్యంతో నడిచే స్కూళ్ళు. వీటిని భాగస్వామ్య స్కూళ్ళు అనికూడా అంటారు. వీటిని 2011లో ప్రారంభించారు. కరికులం, ఉపాధ్యాయ విద్యార్హతలు, జీతాలు, స్కూలు వేళలు తదితర అంశాలు ఏ స్కూలుకాస్కూలు తమ ఇష్టం వచ్చినట్లు నిర్ణయించుకొనే విధంగా వీటికి స్వయంప్రతిపత్తి కల్పించారు. స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వర్గాలు నడుపుకొనే విధంగా పూర్తి వెసులుబాటు ఇచ్చారు. అయితే ఇటీవల ఈ చార్టర్ స్కూళ్ళపై ఉపాధ్యాయ సంఘాల నుంచి, రాజకీయ పార్టీల నుంచి, ప్రజలనుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో ప్రభుత్వం ఈ స్కూళ్ళను మూసేయాల్సి వచ్చింది.

ప్రభుత్వ నిర్ణయంపట్ల ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. పిపిటిఏ అధ్యక్షుడు జాక్ బాయల్ మాట్లాడుతూ "ప్రపంచమంతా లాభాపేక్షతో ప్రైవేటు స్కూళ్ళవైపు మరలుతుండగా, న్యూజీలాండ్ ప్రభుత్వ స్కూళ్ళ పటిష్టతవైపుకు దారిచూపింద"న్నారు. అట్టడుగు స్థాయిలో ఉపాధ్యాయ సంఘాలు చేసిన ప్రచారాందోళనల వల్ల విద్యామంత్రిత్వశాఖను ప్రభావితం చేయగలిగామని జాక్ తెలిపారు.

## ఉపాధ్యాయ వృత్తి ఔన్నత్యానికి అంతర్జాతీయ సదస్సు

ఉపాధ్యాయవృత్తికి సంబంధించిన 8వ వార్షిక అంతర్జాతీయ సదస్సు మార్చి 22,23 తేదీలలో పోర్చుగల్‌లో లిస్బన్ పట్టణంలో జరిగింది. పాలకవర్గాల ప్రతినిధులకు, ఉపాధ్యాయ ప్రతినిధులకు మధ్య మంచి చర్చ జరిగేందుకు ఈ వేదిక దోహదపడింది. సమాజ కేంద్ర స్థానంలో స్కూలు, భవిష్యత్ విద్యా ప్రణాళికలు, ఉపాధ్యా యుల సంక్షేమం అనే మూడు అంశాలపై చర్చ నడిచింది.

స్కూలు సమాజ అంతర్భాగమని, నాణ్యమైన విద్యకై పాఠశాల అభివృద్ధితోపాటు ఉపాధ్యాయ వృత్తిపట్ల గౌరవం అత్యావశ్యక అంశాలని సమావేశం అభిప్రాయపడింది. టెక్నాలజీ పేరుతో టీచరును తగ్గించడం, చిన్నచూపు చూడడం తగదని సమావేశం తెలిపింది. బోధనావృత్తి బాగా వుండడం అంటే సానుకూల, సంఘీభావ బోధనాభ్యసన వాతావరణం ఏర్పాటు చేయడమేనని చెప్పింది. "ప్రభుత్వాలే విద్యలో పోటీతత్వాన్ని ప్రవేశపెట్టాయి. దీనివల్ల టీచర్లలో మంచి మార్పు, నిబద్ధత వస్తుందని భావించారు. కానీ ఇది మంచి ఫలితం ఇవ్వలేదు. పరీక్షల కోసమే చదువు వల్ల పిల్లల్లో ఆసక్తి తగ్గిపోయింది. టీచర్లుకూడా నియంత్రించలేని దుష్ప్రవర్తన పిల్లల్లో ఏర్పడడానికి ఈ పోటీతత్వమే కారణమైంద"ని సమావేశం విశ్లేషించింది.

# మతోన్మాదం - సమాజ అభివృద్ధికి ఆటంకం




మత విశ్వాసం వేరు, మతోన్మాదం వేరు. నేడు విశ్వాసం ఉన్మాదంగా మారుతోంది. మతోన్మాదం సమాజాభివృద్ధికి ఆటంకంగా మారుతోందని ప్రొ॥ హరగోపాల్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి 17వ వర్ధంతి సందర్భంగా కర్నూలులో జరిగిన సభలో ప్రొఫెసర్ హరగోపాల్ "విద్యా రంగం - మతోన్మాదం" అనే అంశంపై స్మారకోపన్యాసం చేశారు.

ఈ సందర్భంగా ప్రొ॥ హరగోపాల్ మాట్లాడుతూ అమరజీవి అప్పారి వెంకటస్వామిలాంటి అనేకమంది ఆదర్శమూర్తులు త్యాగాలతో విలువలతో ఉద్యమాలు నడిపారన్నారు. ఉపాధ్యాయుల స్ఫూర్తి దాయకంగా ఉండాలని పిలుపునిచ్చారు.

నేడు దేశంలో అన్నిరంగాల్లో మతోన్మాద శక్తులు వ్యాపిస్తున్నాయని శాస్త్రీయ పద్ధతిగా ఆలోచించేవారిపై ప్రశ్నించే వారిపై దాడులు పెరిగాయని అన్నారు. కల్బుర్గీ, దబోల్కర్, గౌరీలంకేష్ హత్యలే అందుకు నిదర్శనం. దళితుల మైనార్టీలు, స్త్రీలపై దాడులు పెరుగుతున్నాయని అన్నారు. మేధావులను తయారు చేసే యూనివర్శిటీల్లో హింసాత్మక సంఘటనలు జరుగుతున్నాయని, గ్రాంట్లు తగ్గించి మూతపడేలా చేస్తున్నారు. మరోవైపు విదేశీ యూనివర్శిటీలను ఆహ్వానిస్తున్నారు. ఉన్నత విలువలు కలిగిన విశ్వవిద్యాలయాలను కాపాడుకోవాలని అన్నారు.

కేంద్రం కార్పొరేట్ శక్తుల చేతిలో కీలుబొమ్మగా మారిందన్నారు. సరళీకరణ ఆర్థిక విధానాలతో కార్పొరేటీకరణ పెరిగింది. దానితో పాటు మతోన్మాదం పెరిగిందన్నారు. ఆర్థిక సంస్కరణలు అసమానతలు పెంచాయని, దేశంలో 73 శాతం సంపద 1 శాతం వద్ద ఉండగా మిగిలిన 99 శాతంమంది 27 శాతం సంపద కలిగి ఉన్నారు. దేశ పాలన పెట్టుబడిదారుల కనుసన్నల్లో నడుస్తోంది. వారికి అనుకూలంగా ఉన్నవారే పాలకులు అవుతున్నారు.

కార్మిక చట్టాలు మార్పుచేశారు. ప్రజాస్వామిక హక్కులపై దాడులు జరుగుతున్నాయి. సైన్సును అవహేళన చేస్తున్నారు. ఆర్థిక అసమానతల వల్ల ఏర్పడే ఉద్యమాలను, తిరుగుబాటులను అదుపులో పెట్టేందుకు మతోన్మాదం పెరుగుతోంది. సామాజిక జీవనంలో శాస్త్రీయ దృక్పథం ఉండాలి. కాని మన దేశంలో మత ప్రాధాన్యత పెరుగుతోందన్నారు. అందుకోసం విద్యారంగంపై ఆ శక్తులు కేంద్రీకరిస్తున్నాయి. పాఠ్యాంశాలను కూడా ప్రభావితం చేస్తున్నాయి.

మన దేశం అనేక మతాలకు, సంప్రదాయాలకు సంస్కృతులకు నిలయం. ఫలితంగానే లౌకిక రాజ్యస్థాపన సులభతరం అయింది. ప్రస్తుతం దానికి తూట్లు పొడుస్తున్నారు.

ఉపాధ్యాయులు శాస్త్రీయ దృక్పథం కలిగిఉండాలి. విద్యార్థుల్లో శాస్త్రీయ భావాలు పెంచాలి. మనుషుల మధ్య నిత్య జీవితంలో, ప్రవర్తనలలో మానవ సంబంధాలు కలిగిఉండాలి. మనుషుల్ని ప్రేమించేలా పిల్లల్ని తయారుచేయాలి. ఆలోచించడం నేర్పాలి, ప్రశ్నించడం నేర్పాలి. అందుకు ఉపాధ్యాయుల, ఉపాధ్యాయ సంఘాలు ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు.

స్మారకోపన్యాస సభకు అధ్యక్షత వహించిన యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి ఆశయాలు అమలు చేయడం ద్వారానే ఈ సమాజాభివృద్ధి కృషి చేయగలమన్నారు. సమాజంలో పెరిగిన అసమానతలు తొలగి పోవాలంటే ప్రభుత్వరంగంలోనే విద్యావిధానం ఉండాలన్నారు. నేటి ప్రభుత్వాలు కార్పొరేటీకరణ వైపు ప్రయాణిస్తున్నాయని అందుకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

యుటియఫ్ పూర్వపు అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంఘం పెట్టుకొనే హక్కుకోసం చెన్నుపాటి పోరాడారని, ఉపాధ్యాయుల హక్కులకోసం వెంకటస్వామి జీవిత కాలం పోరాటం చేశారని అన్నారు. కార్పొరేట్‌కు దోచిపెట్టడమే లక్ష్యంగా పాలకులు పనిచేస్తున్నారని, ఆ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే వెంకటస్వామికి నిజమైన నివాళులు అన్ని అన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి తయారుచేసిన కార్యకర్తలు ఆయన ఆశయాలతో యుటియఫ్‌ను నిర్మించారని అందుకే రాష్ట్రంలో అగ్రగామి సంఘంగా ఉందన్నారు. యుటియఫ్ సహకారంతో ఎన్నికైన పిడిఎఫ్ ఎమ్మెల్సీలంతా విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికే కాక రాష్ట్రంలోని వివిధ రంగాల్లోని ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై పోరాడుతున్నామని తెలిపారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ అప్పారి చూపినబాటలో అవినీతికి వ్యతిరేకంగా పోరాడటం, సమస్యలపై సమరశీల ఉద్యమాలు నడపడం ద్వారానే యుటియఫ్ ఎదిగిందని అన్నారు. ప్రభుత్వాలను శాసిస్తున్న కార్పొరేట్ శక్తుల జోక్యం అంగన్వాడీల నుండి విశ్వవిద్యాలయాల వరకు పాకిందన్నారు.

నోట్లరద్దు, జిఎస్‌టి లాంటి చర్యలతో రాష్ట్రాల హక్కులను కేంద్రం హరిస్తోందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రం నిర్లక్ష్య వైఖరివల్లే ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు కాలేదని, 4 సం॥లు అధికారం ఉన్న పాలకపార్టీ స్పందించలేదని, ప్రతిపక్ష పార్టీలు ప్రజల తరపున పోరాడటంలో విఫలం అయిందన్నారు.

సంస్కరణల అమలువల్ల సిపిఎస్ విధానం వచ్చిందని దానికి వ్యతిరేక పోరాటాలు చేయాలన్నారు. విద్యారంగం కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అని అన్నారు.

మహారాష్ట్ర రైతుల మహాపాదయాత్ర స్ఫూర్తితో దేశంలో జరుగుతున్న కార్పొరేటీకరణ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ సభలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, మహమ్మద్ జిలాన్, బి.లక్ష్మిరాజాతోపాటు కర్నూలు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎల్లప్ప, సుధాకర్, అనంతపురం జిల్లా అధ్యక్షులు ఎం.సుధాకర్, తూర్పుగోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వర రావులతోపాటు పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బోధనా పద్ధతులు ఎన్ని రకాలు

## (Teaching Methods)



ఉపాధ్యాయ వృత్తిలో నిత్యమూ వినిపించే మాట బోధన. బోధన అంటే ఏమిటి? బోధనా పద్ధతులు ఎన్ని రకాలు ఉన్నాయి? వీటిని గురించి తెలుసుకుందాం.

ఈ బోధనా పద్ధతులు యుద్ధ రంగంలో ఉన్న సైనికుడి చేతిలోని ఆయుధాలువంటివి. కనుక ప్రతి ఉపాధ్యాయుడు వీటి గురించి తెలుసుకొని ఉండడం అవసరం.

పాఠాలు, పరీక్షలు కాలానికంటే ముందు పరుగెత్తి ఉపాధ్యాయులనూ విద్యార్థులనూ, ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే ఇలాంటి విషయాలు తెలుసుకోడానికి సమయం ఉండని మాట నిజమే. కాని జీవితమంతా ఉపాధ్యాయ వృత్తిలో ఉండే మనకి బోధన అంటే ఏమిటో స్పష్టంగా తెలిసి ఉండడం అవసరం.

బోధన అంటే ఏమిటి? బోధన అనేది ఒక కళ. అది ఒక వృత్తో, ఒక పనో కాదు. ఆ కళ ఎదుటివారికి ఆలోచనలు పంచడం. అవి విజ్ఞాన సంబంధమైన విషయాలు గావచ్చు, జీవితానికి సంబంధించిన విషయాలుగావచ్చు.

విద్యా బోధనకు సంబంధించి బోధనా పద్ధతులు చాలా ఉన్నాయి. కాని స్థూలంగా వీటిని మూడు రకాలుగా విభజించవచ్చు. (1) ఉపన్యాస పద్ధతి (2) చర్చా పద్ధతి (3) ప్రశ్నోత్తర పద్ధతి. ఈ మూడు పద్ధతుల్లోని మంచి చెడుల గురించి వివరంగా తెలుసుకొందాం.

1. **ఉపన్యాస పద్ధతి :** ఇది ఉపాధ్యాయుడు కేంద్రంగా జరిగే బోధన. అంటే పాఠాన్ని ఉపాధ్యాయుడే చదివి అర్థం చేసుకొని సర్వసన్నద్ధుడై క్లాసురూంలో విద్యార్థులకు వినిపించడం-ఇంతటితో ఉపాధ్యాయుడి బాధ్యత పూర్తవుతుంది. అర్థం చేసుకొని వంట బట్టించుకోనాల్సిన బాధ్యత విద్యార్థులది.



సి.వి. కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

ఇందులో చాలా లోపాలున్నాయి. విద్యార్థులు వినడానికి సిద్ధంగా లేకపోవచ్చు. చెప్పే విషయాలు అర్థంగాకపోవచ్చు. అర్థం అయినప్పటికీ క్షణం క్రింద చెప్పిన విషయంలో మనస్సు లగ్నమై వర్తమానంలోకి రాకపోవచ్చు. సందేహం వచ్చి నా తీర్చుకోడానికి వీలులేక నిశ్శబ్దంగా ఉండిపోవచ్చు. టీచర్ చెప్పలేక అలసిపోయి ఉండవచ్చు. నిర్దిష్ట సమయంలో పాఠం పూర్తి చేయాలి గాబట్టి వేగంగాను అసంపూర్తిగాను వదలివేయవచ్చు.

టీచర్ కంఠ స్వరం గంభీరంగాను, ఉచ్చారణ స్పష్టంగాను ఉండాలి. అందరికీ అలా ఉండకపోవచ్చు.

ఈ ఉపన్యాస పద్ధతి విద్యార్థులను ఉత్సాహపరచడానికీ, పాఠంపై ఆశక్తి కల్గించడానికీ, సూచనలు ఇవ్వడానికి ఉపయోగపడుతుంది. విద్యార్థులకు పాఠం అర్థం చేసుకోడానికి ఉపయోగపడదు. టీచర్లకు శ్రమ విద్యార్థులకు నిరుపయోగం.

2. **చర్చా పద్ధతి :** ఇది విద్యార్థి కేంద్రంగా జరిగే బోధన. పిల్లలు సొంతంగా నేర్చుకోడానికి (స్వయం అభ్యసన) ప్రోత్సహించే పద్ధతి. పిల్లలే తమకైతాము పాఠానికి సంబంధించి తనకు ఏమి తెలుసో, ఏమి తెలియదో అర్థం చేసుకొని తెలుసు కోవలసిన విషయాల గురించి అన్వేషించడం. గ్రంథాలయాన్ని, స్నేహితుల్ని, తల్లిదండ్రులను సంప్రదిస్తాడు. టీచర్ విద్యార్థికి కావలసిన సమాచారాన్ని అందిస్తూ సహకరిస్తాడు.

ప్రాజెక్టు పద్ధతి, కృత్యాధారంగా నేర్చుకొనే పద్ధతులు విద్యార్థి కేంద్రంగా నేర్చుకొనే పద్ధతులే.

ఇందులో ఉండే ప్రధాన సూత్రం బిడ్డ తనకై తాను నేర్చుకోవడం. (డూయింగ్ అండ్ లెర్నింగ్) శరీరానికి వ్యాయామం ఎలానో మెదడుకు వ్యాయామం వంటిది. పెరిగి పెద్దవాళ్ళవుతూ ఏనాటికైనా వ్యక్తి తమ కాళ్లమీద తాము నిలబడాలి గదా! అందుకోసం ముందుగానే సన్నద్ధులను చేయడం. ఒక పిల్లవాడు కొండ ఎక్కాలి. ఎక్కలేడని మనమే ఎత్తుకొని కొండ శిఖరంపైకి చేర్చంగదా! మనం వెంట ఉంటాం. ఎక్కాల్సింది పిల్లవాడే. అలాగే పాఠాన్ని గూడా పిల్లలే చదివి అర్థం చేసుకోవాలి.

అయితే పిల్లలు నేర్చుకోవాల్సిన అంశాలను జాగ్రత్తగా ఎన్నిక చేయాలి. వయస్సుకు స్థాయికి మించకుండా ఉండాలి. విద్యార్థి చేయాల్సిన ప్రాజెక్టు పనుల వంటివి తాను చేయకుండా ఇతరులచేత చేయించుకొని వచ్చాడేమో పరిశీలించాలి. సాధారణంగా పిల్లలు తమ పనులు తామే చేసుకోడానికి ప్రయత్నిస్తారు. అనుమానించి అవమానించగూడదు.

3. **ప్రశ్నోత్తర పద్ధతి :** ఇందులో ఉపాధ్యాయుడికీ, విద్యార్థికీ సమాన భాగస్వామ్యం ఉంటుంది. ఉపాధ్యాయుడు ఉప న్యాస పద్ధతిలో మాదిరి పాఠానికి సంబంధించి సర్వ సన్నదుడై ఉంటాడు. విషయాన్ని ఏకబిగిన వినిపించకుండా తాను చెప్పదలుచుకొన్న అంశాన్ని విద్యార్థుల ద్వారా రాబడతాడు. ఇందుకోసం పిల్లల పూర్వ జ్ఞానాన్ని ప్రశ్నలద్వారా పరీక్షిస్తూ (రాబడుతూ) అవసరమైనప్పుడు తెలియని విషయాన్ని అందిస్తూ పాఠాన్ని పూర్తిచేస్తాడు.

ఉపన్యాస పద్ధతికంటే ఇదికొంత మెరుగు. ఇందులో కొన్ని లోపాలున్నాయి. క్లాస్ నిర్వహణ కష్టం. ప్రతి ఒక్కరినీ ప్రశ్నించాలి. సమయం ఎక్కువ తీసుకొంటుంది.

ఈ మూడు పద్ధతులతో పాటు, గ్రూపు చర్చలు (జట్టు పద్ధతి) నాటకీకరణ పద్ధతి, పప్పెటు షోలు, డిజిటల్ క్లాస్‌రూం కూడా మంచి బోధనా పద్ధతులే. ఇంటర్నెట్, కంప్యూటర్ వంటి సాంకేతిక పరికరాలు ఉపయోగించుకొని స్వయంగా నేర్చుకోవచ్చు.

ఉపాధ్యాయుడే నిర్ణయించుకోవాలి. పై పద్ధతుల్లో ఏది మంచిది. ఏ సందర్భంలో దేన్ని ఎంత ఉపయోగించుకోవాలి ఉపాధ్యాయుడి శక్తి సామర్థ్యాలు తెలివి తేటలను బట్టి స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవాలి.

పిల్లలు ఆసక్తిగా నేర్చుకోవడమే ముఖ్యం. చిన్న పిల్లలకు ప్రాథమిక స్థాయిలో ఉపన్యాస పద్ధతి పనికిరాదు. కృత్యాధార బోధన, నాటకీకరణ, పప్పెటు షోలు ఉపయోగపడతాయి. మాధ్యమిక, హైస్కూల్ స్థాయిల్లో ప్రశ్నోత్తర పద్ధతి, ప్రాజెక్టు పద్ధతులు ఉపయోగపడతాయి. కాలేజీ స్థాయిలో ప్రశ్నోత్తర ప్రాజెక్టు పద్ధతులతో పాటు ఉపన్యాస పద్ధతి కూడా ఉపయోగ పడుతుంది.

సమకాలీనం

# డా॥బి.ఆర్.అంబేద్కర్ జయంతి తక్షణ కర్తవ్యాలు



కెఎస్ లక్ష్మణరావు
మాజీ శాసనమండలి సభ్యులు

ఏప్రిల్ 14న జన్మించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆధునిక సామాజిక తాత్వికుడిగా ప్రసిద్ధిచెందారు. భారత సమాజాన్ని విశ్లేషిస్తూ అనేక రచనలు చేశారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా 60 రాజ్యాంగాలను తులనాత్మక అధ్యయనం చేసి భారతదేశ భిన్నత్వ, బహుళత్వ పరిస్థితులకనుగుణంగా ఉన్నతమైన భారత రాజ్యాంగాన్ని రూపొందించారు. రాజ్యాంగ పీఠికలో లక్ష్యాలను, ఆశయాలను పొందుపరచారు. సమాఖ్య విధానం, లౌకిక వాదం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, న్యాయవ్యవస్థ స్వతంత్రత, ఆర్థిక-సామాజిక-రాజకీయ న్యాయం రాజ్యాంగ లక్ష్యాలుగా ఉండాలని డాక్టర్ అంబేద్కర్ పేర్కొన్నారు. భారత సుప్రీం కోర్టు కేశవానందభారతి vs స్టేట్ ఆఫ్ కేరళ కేసులో ఈ అంశాలనే భారతరాజ్యాంగ మౌలిక స్వరూపంగా పేర్కొన్నది. రాజ్యాంగ మౌలిక అంశాలను దెబ్బతీసే విధంగా కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం గత నాలుగుగేళ్లుగా వ్యవహరిస్తున్నది. మోడీ ప్రభుత్వ చర్యలను, సంఘ్‌పరివార్ రాజ్యాంగ లక్ష్యాలను దెబ్బతీయటానికి చేస్తున్న కార్యకలాపాలను అడ్డుకుని రాజ్యాంగాన్ని కాపాడుకోవటమే ప్రస్తుతం ప్రజాస్వామ్యవాదుల ముందు, మనముందు ఉన్న తక్షణ కర్తవ్యం.



### సమాఖ్య స్ఫూర్తికి విఘాతం

భారత రాజ్యాంగం కేంద్రం, రాష్ట్రాలకు సమాన ప్రాధాన్యత యిచ్చినది. రాజ్యాంగంలో 1వ నిబంధన భారత దేశాన్ని "యూనియన్ ఆఫ్ స్టేట్స్" అని పేర్కొన్నది. 7వ షెడ్యూల్‌లో అధికారాల విభజన చేసినది. కాని గత నాలుగేళ్లుగా కేంద్రం రాష్ట్రాల హక్కులు హరించే విధంగా అనేక చర్యలు చేపట్టినది. పెద్దనోట్ల రద్దు, జి.ఎస్.టి.వలన రాష్ట్రాల ఆదాయాన్ని కోల్పోయాయి. అన్ని రాష్ట్రాలలో బిజెపి అధికారంలో వుండాలనే అభిప్రాయంతో "జమిలి ఎన్నికలు" గురించి ప్రస్తావన చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా యివ్వటంలో గాని, విభజన చట్టం హామీలు అమలు చేయటంలోగాని పూర్తి నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించారు. గోవా, మణిపూర్ వంటి రాష్ట్రాలలో ఇతర పార్టీలకు మెజార్టీ లభించినా, ఆధిపత్య ధోరణితో తమ పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేశారు. 15వ ఆర్థిక సంఘం ప్రతిపాదిత అంశాలలో రాష్ట్రాలకు వనరులు పంపిణీ చేయటానికి 2011 జనాభా లెక్కలను ఆధారం చేసుకోవాలని ప్రతిపాదించారు. దీనివలన దక్షిణాది రాష్ట్రాలకు పూర్తి అన్యాయం జరుగుతుంది. దీనికి కారణం గత నాలుగు దశాబ్దాలుగా ఉత్తరాది రాష్ట్రాలలో జనాభా పెరుగుదల భారీగా కొనసాగుతుండగా, దక్షిణాది రాష్ట్రాలలో నియంత్రించబడినది. ఈ అంశంపై రాష్ట్రాలతో చర్చించవలసిన అవసరమున్నది.

### న్యాయవ్యవస్థలో జోక్యం

కార్యనిర్వాహక వర్గం, శాసన నిర్మాణశాఖ, న్యాయ వ్యవస్థలను ప్రభుత్వం అంటారు. ఈ మూడు అంగాలు స్వతంత్రంగా ఉంటూ, సమన్వయంతో పనిచేయాలి. గత నాలుగేళ్లుగా కేంద్రం న్యాయ వ్యవస్థ వ్యవహారాలలో జోక్యం చేసుకుంటున్నదని సుప్రీంకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ జె.చలమేశ్వర్ ఇటీవల రాసిన లేఖలో పేర్కొన్నారు. నాలుగు నెలల క్రితం జస్టిస్ చలమేశ్వర్ ఆధ్వర్యంలో కొలీజియంలోని నలుగురు న్యాయమూర్తులు పత్రికా సమావేశం పెట్టి న్యాయ వ్యవస్థ పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేశారు. కొలీజియం, న్యాయ మూర్తుల నియామకం, కేసుల కేటాయింపు మొ॥ విషయాలలో ప్రభుత్వ జోక్యం పట్ల ప్రజాస్వామ్య వాదులు ఆందోళన చెందుతున్నారు.

### ఆర్థిక, సామాజిక సమానత్వం

గత నాలుగేళ్లుగా నరేంద్రమోడీ ప్రభుత్వం ఆర్థిక, సామాజిక లక్ష్యాల సాధనలో పూర్తిగా విఫలమైనది. స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) తగ్గిపోయినది. వ్యవసాయరంగ సంక్షోభం, రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఉపాధి, ఉద్యోగుల కల్పనలో పూర్తిగా వైఫల్యం చెందినది. పెద్దనోట్ల రద్దు అసంఘటిత రంగాన్ని వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసినది. వేలాదిమంది కార్మికులు ఉపాధి కోల్పోయారు.

### దళిత, మైనార్టీ వర్గాలపై దాడులు

భారత దేశ భిన్నత్వాన్ని, లౌకికతత్వాన్ని దెబ్బతీసే విధంగా గత నాలుగేళ్లుగా సంఘ్‌పరివార్ చేస్తున్న చర్యలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకారం అందిస్తున్నది. గోరక్షక దళాల పేరుతో గుజరాత్‌లో ఉనాతోసహా దేశవ్యాప్తంగా అనేకచోట్ల దళితులపై దాడులు జరిగాయి. ప్రజల ఆహారపు అలవాట్లపై దాడి చేయడం ద్వారా ప్రజల మధ్య మతపరమైన విభజన తేవడానికి ప్రయత్నిస్తున్నారు. భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను ప్రశ్నించి, రద్దు చేయాలనే ఆలోచనలు వ్యక్తం చేస్తున్నారు.

### విద్యారంగ కాషాయీకరణ

జాతీయస్థాయిలో, బిజెపి పాలిత రాష్ట్రాలలో విద్యారంగ కాషాయికరణ పెద్ద ఎత్తున జరుగుతున్నది. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, జాదవ్ పూర్ యూనివర్సిటీ మొ॥ చోట్ల సంఘ్‌పరివార్ శక్తులు ప్రత్యేకంగా అభ్యుదయ శక్తులను దెబ్బతీయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ICHR, ICSIR, UGC మొ॥ ఉన్నత విద్యా సంస్థలలో ఆర్.ఎస్.ఎస్. నేపథ్యం ఉన్నవారిని చైర్మన్లుగా నియమిస్తున్నారు. చరిత్ర పుస్తకాలలో

పాఠ్యాంశాలు మార్పులు చేస్తున్నారు. జాతీయ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలలో కూడ శాస్త్రీయ పరిశోధనలకంటే పురాణాలకు ప్రాధాన్యత యిచ్చే ప్రక్రియకు పెరుగుతున్నది.

### భావప్రకటన స్వేచ్ఛపై దాడులు

భారత రాజ్యాంగం 3వ భాగంలో ప్రాథమిక హక్కులను చేర్చి, 19వ నిబంధన ద్వారా పౌరుడికి "భావప్రకటన స్వాతంత్ర్యాన్ని" కల్పించారు. గత నాలుగేళ్ళుగా భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తూ దేశవ్యాప్తంగా దాడులు జరుగుతున్నాయి. ప్రభుత్వాలు శాంతియుతంగా జరిగే నిరసన ప్రదర్శనలకు కూడ (ఏపి, తెలంగాణతో సహా) అనుమతి ఇవ్వటంలేదు. భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేసినందుకు గౌరీలంకేష్, ఎం.ఎం.కల్బుర్గి, నరేంద్ర ధబోల్కర్, గోవిందపన్సారీ మొ॥ మేధావులను చంపివేశారు. హంతకులను ఇంతవరకు పట్టుకోలేదు. ఇటువంటి సంఘటనలు దేశవ్యాప్తంగా పెరుగుతున్నాయి.

రాజ్యాంగం లక్ష్యాలను అమలు చేయాలనే చిత్తశుద్ధి పాలకులకు ఉన్నప్పుడే ఫలితాలు ప్రజలకు అందుతాయని డాక్టర్ అంబేద్కర్ పేర్కొన్నారు. గత నాలుగేళ్లుగా రాజ్యాంగ లక్ష్యాలకు ఏర్పడిన ప్రమాదాన్ని గుర్తించి, లక్ష్యాలను కాపాడుకోవడానికి ప్రయత్నం చేయడం ఈనాటి తక్షణ కర్తవ్యం, అదే డాక్టర్ అంబేద్కర్‌కు నిజమైన నివాళి.

| ఫారం IV | ఐక్య ఉపాధ్యాయ<br>యాజమాన్యం, తదితర వివరాల స్టేట్‌మెంట్ |
|---|---|
| ప్రచురణ స్థలం | : విజయవాడ |
| ప్రచురణ కాలం | : మాసపత్రిక |
| ముద్రాపకుని పేరు | : **పి. బాబురెడ్డి** |
| జాతీయత | : భారతీయుడు |
| చిరునామా | : 27-31-11, చెన్నుపాటి భవన్<br>పాలపర్తి వారి వీధి,<br>రాఘవయ్యపార్క్ దగ్గర, జయవాడ-02 |
| ప్రచురణకర్త పేరు | : **పి.బాబురెడ్డి** |
| జాతీయత | : భారతీయుడు |
| చిరునామా | : పైన తెలిపినదే |
| సంపాదకుడు | : **టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు** |
| చిరునామా | : పైన తెలిపినదే |
| యాజమాన్యము | : పత్రిక ఆస్తులన్నీ **ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్** రాష్ట్ర కమిటీకి చెందినవి. |

**పి.బాబురెడ్డి** అను నేను పైన ప్రకటించిన వివరములు యదార్థములని పేర్కొనుచున్నాను.

పి. బాబురెడ్డి

(సం॥) **పి. బాబురెడ్డి**
ప్రచురణకర్త

## బయోమెట్రిక్ హాజరు - ఉపాధ్యాయుల పాట్లు

**- ఎన్.ఎస్.ఎస్.వి.ఏ.ఆర్.కుమార్,** గంగవరం(మం)

ఓ యంత్రమా! ఓ ఐరిష్ యంత్రమా!
మా సమయపాలన, కార్యోన్ముఖతను
మా నిజాయితీని, నిబద్ధతను
పరిశీలించే, అధికారిక తంత్రమా!
సర్వర్ బిజీగా ఉందని
సిగ్నల్ సరిగా లేదని
నీ పనితీరు లోపంతో
ఉపాధ్యాయులకు పాట్లు
అవస్థలు, అగచాట్లు
జైలు అధికారి ముందు క్యూకట్టిన ఖైదీల్లా
నీ ముందు వరుసలో నుంచుని
మా ట్రెజరీ ఐడీని నమోదు చేసి
కంటి వైద్యుడి ముందు కంప్యూటర్ పరీక్షకు
కూర్చున్న రోగిలా మా కళ్ళను నీకప్పగించి
రెడ్‌లైట్ ఎప్పుడు ఆరి
భూ చక్రం ఎప్పుడు తిరగడం మాని
గ్రీన్ టిక్ మార్క్ ఎప్పుడు పడుతోందోనని
వర్షపు చినుకు కోసం
కళ్ళు కాయలు కాసేలా ఎదురు చేసే 'అన్నదాత' లా
వార్షిక పరీక్ష ఫలితాల కోసం
టెన్షన్‌తో నిరీక్షించే 'విద్యార్థి'లా
ప్రత్యేక హోదా ప్రకటన కోసం
ఆత్రంగా ఎదురుచూసే 'ఆంధ్రుడి'లా
'పేషంట్‌కు పర్వాలేదు' అనే డాక్టర్ మాట కోసం
ఐసీయు ముందు నిరీక్షించే 'రోగి బంధువు'లా
హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు లేని
దినపత్రిక కోసం ఎదురుచూసే 'పాఠకుడి'లో
తాను చేసుకోబోయే ఆదర్శ ప్రేమ వివాహానికి
తల్లిదండ్రుల గ్రీన్ సిగ్నల్ కోసం నిరీక్షించే 'ప్రేమికుడి'లా
కుట్రలు, కుతంత్రాలు, ఏడుపులు, పెడబొబ్బలు లేని
సీరియల్స్ కోసం ఎదురుచూసే టీవీ 'ప్రేక్షకుడి'లా
కార్తీక మాసం ఎప్పుడు అయిపోతుందా అని
ఆత్రంగా నిరీక్షించే 'మాంసాహార ప్రియుడి'లా
సక్సెక్ అనే మాటకోసం నీ వంక
తదేకంగా చూసి చూసి, ఎదురుచూసి
కాలచక్రం గిర్రున తిరుగుతుంటే ఏమీ పాలిపోక
క్లాస్ రూంకు పరుగులు పెడుతున్నాం....
రేపైనా నీ పని తీరు మెరుగుపడుతుందనే
ఆశతో..... ఆకాంక్షతో....
ఇకనైనా మనిషికి, మనిషిపై నమ్మకం పెరగాలని
యంత్రాలను, మంత్రాలను, తంత్రాలను విడిచి పెట్టాలనే
కోరికతో .... గంపెడాశతో....

హాకింగ్‌కు నివాళి



# నేలకొరిగిన వైజ్ఞానిక తార!

ఐన్‌స్టీన్ తర్వాత అంతటి వైజ్ఞానికుడు, సైద్ధాంతిక భౌతిక శాస్త్ర వేత్త, 20వ శతాబ్దపు అత్యంత ప్రభావశీల సైంటిస్టు అయిన స్టీపెన్ హాకింగ్ 2018 మార్చి 14న మరణించాడు. 21 ఏళ్ళ వయస్సులోనే ఎప్పటికీ నయంకాని మోటార్ న్యూరాన్ వ్యాధి రావడంతో 25వ పుట్టిన రోజు కూడా జరుపుకోవడం సాధ్యంకాదు అనుకొన్న స్టీపెన్ హాకింగ్, 76 ఏళ్ళవరకు జీవించి వుండడం ఒక అద్భుతమే కాదు మానవజాతి చేసుకొన్న అదృష్టంకూడా. 50 సంవత్సరాలపాటు శరీరంలో మెదడు తప్ప అన్ని అవయవాలు దాదాపు పనిచేయక పోయినా, మృత్యువు ప్రక్కనే కుర్చీవేసుకు కూర్చొని "నువ్వా నేనా" అంటున్నా విశ్వ రహస్యాలను శోధించాడు. ఆయనే ఒక సంవత్సరం క్రితం మాట్లాడుతూ "త్వరలో చనిపోతాను అనే భావంతో 49 సం॥లు జీవించాను. నేను మరణానికి భయపడడం లేదు, కానీ త్వరగా మరణించాలనుకోవడం లేదు. నేను చేయాల్సింది చాలావుంది" అన్నాడు.

**హాకింగ్ జీవితం :**

రెండో ప్రపంచయుద్ధ సమయంలో 1942, జనవరి 8న ఇంగ్లాండులోని ఆక్స్‌ఫర్డ్‌లో స్టీపెన్ విలియమ్ హాకింగ్ జన్మించాడు. ఆ సమయంలో జర్మనీ నిరంతర బాంబింగ్ నుంచి తప్పించుకోడానికి హాకింగ్ కుటుంబం లండన్‌కు మకాం మార్చింది. అక్కడే సెయింట్ ఆల్బాన్స్ హైస్కూల్లో 1950 నుండి 1953 వరకు చదివాడు. 1959లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ కాలేజీలో చేరి సాపేక్ష సిద్ధాంతం, క్వాంటమ్ మెకానిక్స్‌ను ప్రత్యేక శ్రద్ధతో అధ్యయనం చేశాడు. 1962లో బిఏ డిగ్రీ ప్రథమ శ్రేణిలో పాసయ్యాడు. తర్వాత కేంబ్రిడ్జికు వెళ్ళి అప్పటి ప్రఖ్యాత రోదసి నావికుడు ఫ్రెడ్ హోయల్ శిష్యరికం చేశాడు. కానీ ఒక్క యేడాది లోపే భయంకరమైన మోటార్ న్యూరాన్ జబ్బు బారిన పడ్డాడు. రెండు మూడేళ్ళలలో మరణం ఖాయంగా డాక్టర్లు తేల్చారు.



సి హెచ్. శ్రీహరి
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు

1965లో ఇంగ్లీషు గణిత శాస్త్రవేత్త రోజర్ పెన్‌రోజ్ స్థలకాలం, ఏకబింధుత్వం (Singularity) మీద ఇచ్చిన ఉపన్యాసం హాకింగ్‌లో నూతనోత్సాహాన్ని ఇచ్చింది. మృత్యు పరిష్వంగాన్ని విదుల్చుకొన్నాడు. అక్కడి నుండి పెన్‌రోజ్‌తో కలిసి అనేక పరిశోధనా పత్రాలు రూపొందించాడు. అందులో 1970లో బ్లాక్ హోల్స్‌మీద పత్రం ప్రఖ్యాతమైనది. మరొక మలుపు 1965లో "జానె"ను వివాహమాడడం. ఆమె సహకారంతో మృత్యుభీతిని అధిగమించి శాస్త్ర పరిశోధనలవైపు మళ్ళాడు. 1974 నాటికి కదలలేక మంచానికి పరిమితమైపోయాడు. 1985కి మాట్లాడలేని దశ వచ్చేసింది. వాయిస్ సింథసైజర్ ద్వారా వ్యక్తీకరించడం మొదలు పెట్టాడు. 1988లో "కాలంకథ" (A Brief history of time) ఇంకొక కీలక మలుపు. ఈ పుస్తకం బెస్ట్ సెల్లర్‌గా అనేక సంవత్సరాలు వుండింది. అన్ని ప్రపంచ భాషల్లోకి అనువదించబడింది. దీంతో సమకాలీన శాస్త్ర జగత్తులో హాకింగ్ ఒక ఐకాన్‌గా మారిపోయాడు.

అతి తక్కువ వయస్సులోనే (32 ఏళ్ళకే) రాయల్ సొసైటీ ఫెలోషిప్ ఇచ్చింది. అనేక డాక్టరేట్లు, అవార్డులతోపాటు ప్రతిష్ఠాత్మక ఐన్‌స్టీన్ అవార్డు (సైద్ధాంతిక భౌతిక శాస్త్రంలో అత్యున్నత అవార్డు) పొందాడు. 2010లో దేవుడి ఉనికిని ప్రశ్నిస్తూ "గ్రాండ్ డిజైన్" పుస్తకం ప్రచురించాడు.

**కాలం కథ – కొన్ని ప్రశ్నలు :**

1970లో పెన్‌రోజ్‌తో కలిసి ప్రచురించిన పత్రంలో విశ్వసృష్టికి సంబంధించి ఏకబింధుత్వం ఉంటుందని సైద్ధాంతికంగా ఋజువు చేశాడు. గతంలో పెన్‌రోజ్ పతనమౌతున్న ఏ నక్షత్రమైనా చివరకు ఏకబింధుత్వంగా అంతమౌతుందని చెప్పివున్నాడు. అయితే దీనికి అనేక శాస్త్రవేత్తల నుండి వ్యతిరేకత వచ్చింది. ప్రతిదానికీ ఆది, అంతం వుండాలన్న భావవాద దృక్పధానికనుగుణంగా ఈ ప్రతిపాదన వుందని వారి వాదన. మతభావనలైన స్థితి లయలకు ఊతమిచ్చేదిగా వుందని వారి విమర్శ. దీనిపై హాకింగ్ "కాలానికి ఆది ఉందన్న భావన చాలా మందికి నచ్చుదు. ఎందుకంటే బహుశా ఈ భావన దేవుడి జోక్యాన్ని సూచిస్తుంది" అని రాశాడు. బిగ్‌బాంగ్ (విశ్వ ప్రారంభం) బైబిల్ ప్రకారమే జరిగిందని 1951లో చర్చి ప్రకటించిందని కూడా హాకింగే అన్నాడు.

"బిగ్‌బాంగ్‌కు ముందు ఏముందో తెలీదు. బిగ్‌బాంగ్ దగ్గరే కాలం ప్రారంభమైంది" అని హాకింగ్ అనడం పరస్పర వైరుధ్యంతో వుందని కూడా శాస్త్రవేత్తలలో చర్చ వచ్చింది. "కాలం లేని కాలం బిగ్‌బాంగ్‌తో మొదలైంది. ఇవి స్వీయవైరుధ్యం. పదార్థం యొక్క రూపురీతి స్థల కాలాలు. స్థలం లేదు, కాలం లేదు, పదార్థం లేదు మరి బిగ్‌బాంగ్‌కు ముందు ఏముంది శక్తి? ఖాళీ సంచిలోంచి కుందేలును తీయడం ఎలా" అంటూ మేధోచర్చలు నడుస్తున్నాయి.

ఈ చర్చోపచర్చలు అటుంచితే, సాపేక్ష సిద్ధాంతాన్ని చేతపట్టుకొని విశ్వాన్ని శోధించే గొప్ప ప్రయత్నం హాకింగ్ చేశాడు. మన ఆలోచనలను విశ్వాంతరాళాల్లోకి తీసు కెళ్ళాడు. దేవుడికి సృష్టిలో జోక్యం చేసుకొనే అవకాశం ఇంకెక్కడ వుండి వుంటుందంటూ ప్రశ్నలేవదీశాడు. "నా దృష్టిలో మెదడు కంప్యూటర్ లాంటిది. మరణంతో ఈ కంప్యూటర్ పనిచేయకపోతే తదనంతర జీవితమూ, స్వర్గమూ ఏమీ లేదు. స్వర్గం అంటే చీకటిని చూసి భయపడే మనుషులు చెప్పుకొన్న కట్టుకథ!" అంటూ చెప్పుకొచ్చాడు.

మృత్యునీడలో హాకింగ్ చేసిన గొప్ప వైజ్ఞానిక కృషి అనితర సాధ్యమైనది. బ్లాక్‌హోల్స్ గురించి ఆయన చూపిన దారి భవిష్యత్ విశ్వ ద్వారాలు తెరిచే అవకాశాలు కల్గిస్తున్నది. ఆయనే చెప్పుకొచ్చినట్లు గెలీలియో పుట్టిన 300 సంవత్సరాలకు తాను పుట్టాడు. అలాగే ఐన్‌స్టీన్ జయంతిరోజు చనిపోయాడు. యాదృశ్చికత తనకు పరిశోధనల్లోనే కాదు జనన మరణాల్లోనూ సంభవించింది.

"కాలం కథే" కాదు ఆయన కథ కూడా చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుంది.

### బోధనేతర పనులు రద్దు చేయాలి

విద్యాహక్కు చట్టం ప్రకారం బోధనేతర పనులకు ఉపాధ్యాయులను వినియోగించరాదు. కాని పాఠశాలల్లో టాయిలెట్స్ ఫోటోల నుండి వివిధ రకాల యాప్‌లలో ఆన్‌లైన్ అప్‌లోడింగ్ పనులు ఉపాధ్యాయుల బోధనకు తీవ్ర ఆటంకంగా మారింది.

జిల్లాల్లో కలెక్టర్‌లు స్వంతంగా యాప్‌లు ఏర్పాటుచేసి అప్‌లోడింగ్ పనులు పెడుతున్నారు. ఏపి టెల్‌లో సెలవుల అప్‌లోడింగ్ చేయడం లాంటి పనులు ఉపాధ్యాయులకు తొలగించాలని లేని పక్షంలో రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభం నుండి అన్ని బోధనేతర పనులు బహిష్కరిస్తామని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది.

మార్చి 15వ తేదీన ఇవే సమస్యలపై ఫ్యాప్టో ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఎంఇఓలకు ప్రాతినిధ్యాలు చేయడమైనది.

విద్యాశాఖ మంత్రి ఫ్యాప్టోతో జరిపిన చర్చల్లో ప్రధాన అంశంగా చర్చ జరిగింది. సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా కంప్యూటర్ అవగాహన కలిగిన సిబ్బందిని నియమించేందుకు విద్యాశాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

### ఇన్విజిలేటర్ల నియామకాల్లో లోపాలు సవరించాలి

మార్చి 15 నుండి జరిగిన పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేటర్లను నిబంధనల ప్రకారం నియమించాలని జంబ్లింగ్ వల్ల 40 కి.మీ. దూరం వెళ్ళవలసివస్తోంది.

ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారకుండా ఎక్కువమంది ఎస్‌జిటిలు ఉన్న పాఠశాలల నుండి మాత్రమే డ్యూటీ వేయాలని, 8 కి.మీ.కంటే దూరంగా డ్యూటీ వేసినవారికి నిబంధనల ప్రకారం టిఏ, డిఏలు ఇవ్వాలని విద్యా శాఖ కమీషనర్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

దూరప్రాంతాల్లో డ్యూటీలు వేసిన సందర్భాలలో ఆయా డివైఇఓ ప్రాంతంలో ఎంఇఓల సహకారంతో మార్పు చేయాల్సిందిగా సూచనలు డిఇఓలకు వెళ్ళాయి.

### బదిలీలు పొందిన వారిని రిలీవ్ చేయాలి

2017-18 విద్యా సంవత్సరం ప్రారంభంలో బదిలీలు జరిగిన రిలీవర్ లేని కారణంగా సుమారు 900మంది ఉపాధ్యాయులు రిలీవ్ కాలేదు. ప్రత్యేకించి తూర్పుగోదావరి జిల్లాలు ఏజెన్సీ ప్రాంతం అనే పేరుతో 50% రిలీవ్ చేయాలనే నిబంధన పాటించ లేదు.

కావున ఏప్రిల్ 23నాటికి బదిలీలు పొందిన వారందరిని రిలీవ్ చేయాలని విద్యాశాఖ మంత్రి, ముఖ్యకార్యదర్శి, కమీషనర్‌కు ప్రాతినిధ్యం చేయడమైనది.

ఆ మేరకు ఏప్రిల్ చివరి పనిదినం నాటికి రోజుకు రిలీవ్ అయ్యేలా ఉత్తర్వులు ఇస్తామని అంగీకరించారు.

### ఇన్విజిలేటర్ల అక్రమ సస్పెన్షన్‌లు రద్దు చేయాలి

పదవ తరగతి పరీక్షల డ్యూటీలో ఉన్న ఉపాధ్యాయుల సస్పెండ్ చేయడం సరైంది కాదని, బాలికలున్న పరీక్షా కేంద్రాల్లో మహిళా ఉపాధ్యాయులు కూడా లేని విధంగా పరీక్షలు నిర్వహిస్తూ స్లిప్‌లు దొరికాయంటూ ఉపాధ్యాయుల్ని బలిచేయడం మానుకోవాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ప్రాతి నిధ్యం చేయడమైనది.



పశ్చిమగోదావరి జిల్లావ్యాపితంగా ఆందోళనలు చేయగా నెల్లూరు జిల్లా ఉదయగిరిలో నిరసన, ర్యాలీ చేపట్టారు.

విద్యాశాఖ అధికారులు స్పందించి సస్పెన్షన్‌లు రద్దు చేయుట కు అంగీకరించారు.

### ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ టీచర్‌ని నియమించాలి

పాఠశాల విద్యలో ఆన్‌లైన్ అప్‌లోడింగ్ పనులు పెరగడంతో పాటు టెక్నాలజీతోనే అన్ని కార్యక్రమాలు ముడిపడిన నేపథ్యంలో ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ టీచర్‌ని లేదా ఇన్‌స్ట్రక్టర్‌ని నియమించాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, కమీషనర్‌లకు ప్రాతినిధ్యం చేయడమైనది.

### పరీక్షల డ్యూటీలతో ప్రాథమిక పాఠశాలలను మూతవేయరాదు

పదవ తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షలలో ఇన్విజిలేటర్లుగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను నియమించడం, స్పాట్ వాల్యుయేషన్‌లో స్పెషల్ అసిస్టెంట్స్‌గా వేయడం వలన నెలల తరబడి ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక బోధన కుంటుబడుతోందని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను ఈ డ్యూటీల నుండి మినహాయించాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, కమీషనర్‌లకు ప్రాతి నిధ్యం చేయడమైనది.

### హిందీ పండిట్స్‌కు జీతాలు ఇవ్వాలి

శ్రీకాకుళం జిల్లాల్లో డిఎస్‌సి 2002 ద్వారా ఎంపిక అయిన ఉపాధ్యాయుల నియామకాలు సాంకేతిక కారణాలతో ఆలస్యం అయినవి. చివరికి కోర్టు ఆదేశాల మేరకు 2017లో అపాయింట్ మెంట్స్ ఇచ్చినప్పటికి గత 7 నెలలుగా 71మంది హిందీ పండితులకు జీతాలు లేని పరిస్థితి ఏర్పడింది. వారికి వెంటనే జీతాలు చెల్లించాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది.


**ఐక్య ఉపాధ్యాయలో ప్రకటనల రేట్లు**

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - | ₹ 30,000 |
| 2వ కవర్ పేజీ (కలర్) | - | ₹ 20,000 |
| 3వ కవర్ పేజీ (కలర్) | - | ₹ 20,000 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | - | ₹ 10,000 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్)ఆప్షనల్ | - | ₹ 11,000 |

**ఐక్య ఉపాధ్యాయ చందా రేట్లు**

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | - | ₹ 150 |
| అర్ధదశాబ్ది చందా | - | ₹ 650 |
| దశాబ్ది చందా | - | ₹ 1250 |

# ఫ్యాప్టో డిమాండ్స్ విద్యాశాఖ మంత్రితో చర్చలు

ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఫ్యాప్టో ప్రత్యక్ష పోరాటంగా స్పాట్ వాల్యుయేషన్ సెంటర్‌ల వద్ద ఏప్రిల్ 4వ తేదీన పికెటింగ్‌లకు పిలుపునిచ్చిన నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి ఫ్యాప్టో నాయకత్వంతో మార్చి 28వ తేదీన విజయవాడ గేట్‌వే హోటల్‌లో చర్చలు జరిపారు. ఈ చర్చల్లో విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాసరావుతో పాటు పాఠశాల విద్య కమీషనర్, ఎస్‌పిడి, జాయింట్ డైరెక్టర్స్ మరియు విద్యాశాఖ సిబ్బంది ఫ్యాప్టో రాష్ట్ర నాయకత్వం పాల్గొన్నారు.



**ప్రధాన అంశాలు :**

1. 2008 డిఎస్‌సి (హామీ పత్రాల) టీచర్లకు వేతన స్థిరీకరణ వ్యత్యాసాన్ని తొలగించడం.
2. 398/- వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు, 1990-96 మధ్య రెగ్యులర్ అయినవారికి ఏఏఎస్ అమలు గురించి. రెండు అంశాలు ఆర్థిక శాఖ మంత్రితో చర్చించి పరిష్కరిస్తామని హామీఇచ్చారు.
   ఎ) ఉన్నత పాఠశాల్లోని పండిత, పిఇటి, సెకండరీ గ్రేడ్ పోస్టులు అన్ని అప్‌గ్రేడ్ చేయాలి.
   గతంలో అప్‌గ్రేడ్ అయిన పోస్టులలో 30% పోస్టులను ప్రమోషన్స్‌కి ఇవ్వాలి.
   బి) రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో మిగిలిపోయి ఇప్పుడు అంతరాష్ట్ర బదిలీలు కోరుతున్నవారికి తెలంగాణా ప్రభుత్వంతో చర్చించి బదిలీ అవకాశం కల్పించాలి.
   ఈ అంశాలను ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కరిస్తామని ప్రత్యేకంగా ఫైల్స్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.
3. ఉమ్మడి సర్వీస్‌రూల్స్‌పై కోర్టులో ఉన్న కేసును త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నియమిత సమయంలోగా కేసు పరిష్కారంకాని పరిస్థితుల్లో నెలావారీ ప్రమోషన్స్‌కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరగా న్యాయవాదులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
4. 610 జిఓ పరిధిలో ఉన్నవారికి ప్రమోషన్స్ ఇచ్చేందుకు తగిన చర్యలు చేపట్టేందుకు అంగీకరించారు.
5. శాశ్వత బదిలీల కోడ్ తయారు చేసి వేసవి సెలవుల్లోనే బదిలీలు జరపాలి. అంతర్‌జిల్లా బదిలీలకు అవకాశం ఇవ్వాలని కోరగా బదిలీలకు శాశ్వత జిఓలు ఇస్తామని, బ్యాన్ తొలగించినప్పుడు నిబంధనల మేరకు అంతర్‌జిల్లా బదిలీలకు అవకాశం ఇస్తామని అంగీకరించారు.
6. స్పాట్ వాల్యుయేషన్ రేట్లు పెంచాలి అని ప్రతిపాదించగా ఎగ్జామినేషన్ బోర్డుతో కూడా చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.
7. ఎయిడెడ్ ఖాళీలు భర్తీ చేయడం, ప్రమోషన్స్ కొనసాగించాలని కోరగా, కోర్టులో కేసులకు లోబడి ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.
8. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తొలగించాలి అనే అంశంపై పట్టుబట్టగా రాబోయే విద్యా సంవత్సరం నుండి ఉపాధ్యాయులకు ఈ పనులు లేకుండా చేస్తామని ప్రత్యామ్నాయ చర్యలు చేపడతామని అన్నారు.
9. సిసిఇ పరీక్షా విధానం, ఎస్‌సిఇఆర్‌టి క్యాలెండర్ అమలు విషయమై ఎస్‌సిఇఆర్‌టితో ప్రత్యేక సమావేశం కోరగా అందుకు అంగీకరించారు.
10. పాఠశాలల, ఉపాధ్యాయులు దైనందిన కార్యక్రమాల్లో కలెక్టర్ల జోక్యం నివారించాలనే అంశంపై తగు చర్యలు తీసుకుంటామని బోధనకు ఆటంకం కల్గించే పనులను అనుమతించమని తెలిపారు.
11. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సకాలంలో అందించాలని, బాలికలకు సైకిళ్ళు పంపిణీ చేయాలని, యూనిఫామ్స్‌లో నాణ్యత ఉండాలని, కొలతలు సరిపోయేలా చూడాలని కోరగా అందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
12. అప్‌గ్రేడ్ అయిన ఉర్దూ యుపి పాఠశాలల పోస్టులు ఇవ్వాలి.
13. గత సంవత్సరం అప్‌గ్రేడ్ అయిన హైస్కూళ్ళలో 9వ తరగతి అనుమతి అన్ని పాఠశాలలకు వర్తించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరగా అందుకు అంగీకరించారు.

ఫ్యాప్టోతో జరిగిన చర్చలు మినిట్స్ రూపంలో వచ్చిన తర్వాత తదుపరి నిర్ణయాలు ప్రకటించాలని ఫ్యాప్టో రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది.

## మ్యూచువల్

టి.లక్ష్మీకనకదుర్గ, ఎస్ఏ (ఎస్ఎస్), జెడ్‌పిహెచ్ఎస్ సిద్ధాంతం, పెనుగొండ (మం), పశ్చిమగోదావరి జిల్లా నుండి తూర్పుగోదావరి జిల్లాకు మ్యూచువల్ కావలెను.

**సంప్రదించ వలసిందిగా 9849150162.**

# శాసనమండలి బడ్జెట్ సమావేశాల్లో పి.డి.ఎఫ్ చర్చించిన సమస్యలు

రాష్ట్ర శాసనమండలి బడ్జెట్ సమావేశాలు మార్చి 5 నుండి ఏప్రియల్ 6 వరకు జరిగాయి. ఈ సమావేశాల్లో పి.డి.ఎఫ్. ఎమ్మెల్సీలు చర్చించిన వివిధ వర్గాల సమస్యల్ని కొన్నింటిని ఈ క్రింద ఇస్తున్నాము. పిడిఎఫ్ ఎమ్మెల్సీల క్రియాశీలత దీన్ని బట్టి అంచనా వెయ్యవచ్చు.

1. సి.పి.యస్. విధానం రద్దు.
2. 2008 డి.యస్.సి. హామీ పత్రాల ఉపాధ్యాయులకు వేతన వ్యత్యాసం సవరించుట
3. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పి.ఆర్.సి. డి.ఏ. బకాయిలు, నూతన పే రివిజన్ కమిషన్ ఏర్పాటు.
4. పాఠశాల విద్యార్థులకు సమ్మెటివ్ పరీక్షలు, సమ్మెటివ్ -1పరీక్ష ఆబ్జెక్టివ్ పద్ధతిలో నిర్వహించుట వలన కలిగిన నష్టాలు, అయిన ఖర్చు.



బొడ్డు నాగేశ్వరరావు
పిడిఎఫ్ ఎమ్మెల్సీ

5. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు బోధనేతర, విద్యేతర కార్యక్రమాలకు తరలించకుండా ఉండటం.
6. చీరాల, గూడూరు మున్సిపాల్టీలలోని ఉపాధ్యాయుల పి.ఎఫ్, డి.ఎ., పి.ఆర్.సి. ఎరియర్సు గల్లంతు.
7. ఆంగ్లమాధ్యమం గల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని ఆంగ్ల ఉపాధ్యాయులను నియమించుట.
8. ఇంటర్మీడియేట్ విద్యార్థులకు వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్ కళాశాలల పై కఠిన చర్యలు.
9. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల డిగ్రీ కళాశాలలకు కామన్ అకడమిక్ క్యాలండర్ అమలు
10. విశ్వ విద్యాలయాల్లో 2006-2008 మధ్య పదవీ విరమణ పొందిన అధ్యాపకుల పెన్షన్ స్థిరీకరణ.
11. విశ్వవిద్యాలయాల్లో బి.సి.లకు రిజర్వేషన్ కోటా సక్రమంగా అమలు.
12. ప్రైవేటు పాఠశాలల్లోని ఉపాధ్యాయుల గుర్తింపు, హెల్త్‌కార్డులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం.
13. రాష్ట్రంలోని మదర్సాలలో చదువుచున్న పిల్లలకు గణితం, ఆంగ్లం బోధన
14. సర్వశిక్ష అభియాన్‌లో పనిచేయుచున్న ఉద్యోగుల వేతనాల పెంపుదల, ఇతర సమస్యలు.
15. అంగనవాడీ వర్కర్లకు, హెల్పర్లకు వేతనాల పెంపు, పెన్షన్, గ్రాట్యుటీల పెంపుదల.
16. విజయవాడ కనకదుర్గమ్మ గుడి వద్ద జాతీయ రహదారి పై వంతెన నిర్మాణంలో జరుగుచున్న జాప్యం.
17. గుంటూరుజిల్లా గొట్టిపాడు దళితులపై అగ్రవర్ణాలదాడులు, సాంఘిక బహిష్కారం.
18. రాష్ట్రంలోని హోంగార్డులకు కానిస్టేబుల్ ఎంపికలో ప్రాధాన్యత కల్పించడం.
19. విశాఖ ఉక్కు కర్మాగారానికి స్వంత ఇనుపగనుల మంజూరు, ప్రవేటీకరణ రద్దు.
20. గ్రామపంచాయితీ వర్కర్లకు 151 జి.ఓ. ప్రకారం కనీసవేతనాల పెంపు
21. గుంటూరు నగరంలో కలుషిత నీటి సరఫరా వలన జరిగిన ప్రాణనష్టం, తీసుకోవలసిన చర్యలు
22. గ్రామ రెవెన్యూ సహాయకుల వేతనాల పెంపుదల, 010 ద్వారా జీతాల చెల్లింపు, ప్రమోషన్లు, పెన్షన్ సదుపాయం.
23. కృష్ణాజిల్లా ఎ.కొండూరు, గంపలగూడెం మండలాల్లోని గిరిజన తండాల ప్రజలకు కిడ్నీ వ్యాధినుండి రక్షణ చర్యలు.
24. ఆశావర్కర్లకు రూ. 6000/-ల గౌరవ వేతనం చెల్లింపు.
25. రజక వృత్తిదారులకు బ్యాంకు ఋణాలు, సబ్సిడీలు, వృత్తి గౌరవం, సామాజిక భద్రత.
26. విజయవాడలోని యస్.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల ఆవరణలోని విద్యార్థినులకు కలుషిత ఆహారం తీసుకోవడం వలన కలిగిన తీవ్ర అస్వస్థత, బాధ్యులపై చర్యలు.
27. వైద్య, ఆరోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి జివో 27ను సవరించి వేతనాలలో జరిగిననష్టాన్ని సవరించుట.
28. జర్నలిష్టులకు సంక్షేమనిధి, గృహనిర్మాణ పథకం, అక్రిడియేషన్ సమస్యలు.
29. దివ్యాంగుల బ్యాక్‌లాగ్ వెకెన్సీల భర్తీ, సంక్షేమ నిధి ఏర్పాటు, ఇళ్ళస్థలాలు, గృహనిర్మాణం, అందరికి రూ. 1500/- పెన్షన్ మంజూరు.
30. హంద్రీనీవా-గాలేరు నగరి, వెలుగొండ ప్రాజెక్టుల అంచనాలను రివైజ్‌చేయడం, సత్వర నిర్మాణం.
31. వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యాక్టు 1984 ప్రకారం పశువైద్యుల నియామకం, పశువైద్యుల సంఖ్య పెంపుదల.


**యునైటెడ్ టీచర్సు కో-ఆపరేటివ్ సొసైటి**

**పెద్దఅంబరుపేట, హైదరాబాద్, చెన్నుపాటిభవన్, టిఎస్ యుటియఫ్ ఆఫీసు, దోమల్‌గూడ, హైదరాబాద్-29**

పై సొసైటీలో ప్లాట్లు కలిగిన వారు ప్రస్తుతం వారి చిరునామాలు మారియున్నాయి. ప్రస్తుతం వారి చిరునామా, ప్లాట్ నంబరుపై అడ్రసుకు తెలుపవలసినదిగా కోరుచున్నాము. డి-బ్లాకులో కొన్నవారి ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లో సర్వే నంబరు పొరపాటుగా నమోదు అయినవి. అవి రెక్టిఫికేషన్ చేపించుకోవలసియున్నది. రెక్టిఫికేషన్ చేపించుకొనని వారు రెక్టిషికేషన్ చేపించుకోవలసినదిగా కోరుచున్నాము.

- **ఆర్.నరసింహాచారి,** అధ్యక్షులు, పర్సన్ ఇంచార్జ్

# CFMS ద్వారా జీతాల చెల్లింపు - ఒక అవగాహన



ఎన్.కుమార్‌రాజా
రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జీతాల చెల్లింపు 2018 ఏప్రిల్ 1వ తేదీనుండి సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (CFMS) ద్వారా జరుగనున్నాయి. CFMS అంటే ఏమిటి? CFMS ఎలా పనిచేస్తుంది? ఈ నూతన పద్ధతిలో జీతాల బిల్లుల తయారి, డిడిఓలు పాత్ర, చెల్లింపు విధానం గురించి తెలుసుకుందాం.

## CFMS అంటే:

సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (Comprehensive Finance Management System) CFMS అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం యొక్క అన్ని ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే ఒక వ్యవస్థ. ఈ వ్యవస్థ ద్వారా బడ్జెట్ తయారి, నిధులు విడుదల మరియు పంపిణీ, డిడిఓల ద్వారా జీతాల బిల్లులు తయారి, ట్రెజరీల ద్వారా బిల్లుల ఆడిటింగ్, ఈ-నిధి ద్వారా జీతాల చెల్లింపులు, అకౌంట్స్ నిర్వహణ, ఈ-సర్వీసు పుస్తకాల నిర్వహణ, సెలవుల నిర్వహణ తదితర కార్య కలాపాలు నిర్వహించబడతాయి.

CFMS నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం SAP India Pvt.Ltd. అనే ప్రైవేటు సంస్థతో అంగీకారం కుదుర్చుకున్నది. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ సెంటర్ ఫర్ ఫైనాన్స్ సిస్టమ్ అండ్ సర్వీసెస్ CFMS(APCFSS) అనే సంస్థ CFMS కార్యక్ర మాలను పర్యవేక్షిస్తుంది.

ప్రస్తుతం అమలులో ఉన్న హూమన్ రిసోర్సు మేనేజ్‌మెంట్ సిస్టమ్ (HRMS)లోని పలు కార్యకలాపాలను CFMS నిర్వహిస్తుంది. అంటే ఉద్యోగుల ఆర్థిక సంబంధమైన, ఆర్థిక సంబంధం కాని పనులు నిర్వహించడం, ఖాళీలను అంచనా వేయడం, నియామ కాలను ఆథరైజ్ చేయడం, పదోన్నతులకు ప్యానెల్స్ తయారు చేయడం, వేతన స్థిరీకరణలు, పే స్కేల్సు రివిజన్, ఎలక్ట్రానిక్ సర్వీసు రిజిష్టరుల నిర్వహణ, పే రోల్స్ తయారు చేయడం, రిటైర్మెంట్ చెల్లింపులు సకాలంలో చెల్లించడం, ఇంక్రిమెంట్లు సకాలంలో చెల్లించడం వంటి కార్యకలాపాలు CFMS నిర్వహిస్తుంది.

CFMS కార్యక్రమాన్ని రాష్ట్రంలో అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఆర్‌టి నం.2067 ఫైనాన్స్ (ఐటి) డిపార్ట్‌మెంట్; తేది. 26.10.2017 ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వుల మేరకు నవంబర్ 2017లో రాష్ట్ర ప్రభుత్వ శాఖల, ఉద్యోగుల వివరాలు 3 భాగాలుగా CFMS ద్వారా శాఖాధిపతులు (హెచ్ఒడి) డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులు (డిడిఓ) నుండి సేకరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగులతోపాటు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉద్యోగులు, తాత్కాలిక ఉద్యోగులు, వర్క్ చార్జ్‌డ్ సిబ్బంది, కంటింజెంట్ ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలు సేకరించబడ్డాయి. జిఓ ఎంఎస్ నం.39; తేది.17.03.2018 ద్వారా ఏప్రిల్ 2018 నుండి రాష్ట్ర ప్రభుత్వ అన్ని శాఖల్లో అమలుపరచవలసిందిగా సంబంధిత శాఖాధిపతులను కోరింది.

## జీతపు బిల్లుల తయారి బాధ్యులు :

CFMS ద్వారా జీతపు బిల్లులు తయారికి డ్రాయింగ్ మరియు డిస్బర్సింగ్ అధికారి (డిడిఓ) పూర్తి బాధ్యత వహిస్తారు. ఇందుకు డిడిఓ తన కార్యాలయంలో మేకర్, చెక్కర్ మరియు సబ్మిటర్లను ముందుగా ఏర్పాటు చేసుకోవాలి.

'మేకర్' అంటే బిల్లును ఆన్‌లైన్‌లో సిద్ధంచేసే ఉద్యోగి. ఉదా: జూనియర్ అసిస్టెంట్ లేదా సీనియర్ అసిస్టెంట్, ఉన్నత పాఠశాలల్లో జూనియర్ అసిస్టెంట్ లేదా రికార్డు అసిస్టెంట్ 'చెక్కర్' అంటే మేకర్ తయారుచేసిన ఆన్‌లైన్ బిల్లును పరిశీలించి సబ్మిటర్‌కు పంపే పై స్థాయి ఉద్యోగి, ఉదా: కార్యాలయ సూపరిండెంట్‌ల లేదా సెక్షన్ అధికారి. మేకర్ పంపిన బిల్లులోని లోపాలను గుర్తించి చెక్కర్ తన రిమార్క్సుతో సబ్మిటర్‌కు పంపుతారు. 'సబ్మిటర్' అంటే డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారి (డిడిఓ) చెక్కర్ నుండి వచ్చిన బిల్లును సమగ్రంగా పరిశీలించి తన డిజిటల్ సిగ్నేచర్‌తో ఆన్‌లైన్‌లో ట్రెజరీ అధికారికి సబ్మిట్ చేస్తారు. బిల్లులో ఏవైనా లోపాలను గుర్తించిన యెడల తిరిగి చెక్కర్, మేకర్‌లకు పంపి సరిచేయమని కోరవచ్చును.

## వర్క్‌ఫ్లో కాన్ఫిగరేటర్ :

డ్రాయింగ్ మరియు డిస్బర్సింగ్ అధికారి (డిడిఓ) తన కార్యాలయంలో మేకర్, చెక్కర్‌లను గుర్తించిన తర్వాత ఏడు అంచెల వర్గీకరణ (Seventies clarification) వారు చేయవలసిన పనిని అప్పగిస్తారు. వీరికి CFMS ద్వారా 8 అంకెల యూజర్ ఐడి మరియు డిఫాల్ట్ పాస్‌వర్డ్ కేటాయించడబడుతుంది. డిఫాల్ట్ పాస్‌వర్డ్‌ను మొదటిసారి లాగిన్ అయిన తరువాత మార్చుకోవలసి ఉంటుంది.

## CFMSలో బిల్లు తయారి :

ఎ) జీతపు బిల్లుల తయారికి మొదట మేకర్ https://apfinance.apcfss.in వెబ్‌సైట్‌లోకి తన లాగిన్ ఐడి, పాస్‌వర్డ్ ద్వారా లాగిన్‌అవ్వాలి. అనంతరం

* బిల్ జనరేషన్ మాడ్యూల్ (బిఎల్ఎం) బిల్ లైఫ్ సైకిల్ మేనేజ్‌మెంట్‌పై క్లిక్ చేయాలి.

* తర్వాత క్రియేట్ బిల్‌పై క్లిక్ చేయాలి.
* కావలసిన బిల్‌పై అంతే హెచ్‌ఆర్ బిల్, నాన్ హెచ్‌ఆర్ బిల్ మొదలగు వాటిపై క్లిక్ చేయాలి.
* బిల్‌లో చూపిన అన్ని బాక్సులను నింపాలి.
* అవసరమైనచో కావలసిన ధృవపత్రాలను స్కాన్‌చేసి అప్‌లోడ్ చేయాలి.
* బిల్ ప్రాసెస్ పూర్తి అయిన తరువాత, బల్లుకు సంబంధించిన రిమార్క్స్ వ్రాసి 'సేవ్' చేసి 'సెండ్' బటన్‌పై క్లిక్ చేయాలి.
* వెంటనే ఒక యూనిక్ నంబర్ వస్తుంది.
* తర్వాత చెక్కర్ నేమ్‌పై క్లిక్ చేస్తే బిల్ చెక్కర్‌కు చేరుతుంది.

బి) చెక్కర్ తన లాగిన్ ఐడి, పాస్‌వర్డ్ ద్వారా లాగిన్ అవ్వాలి.

* మేకర్ పంపిన బిల్లును క్షుణ్ణంగా పరిశీలించాలి.
* తన రిమార్క్‌ను సంబంధిత బాక్స్‌లో వ్రాసి సేవ్ చేసి సబ్మిటర్ అంటే డిడిఓకు పంపాలి.

**బిల్లులు పంపునప్పుడు డిడిఓ లు గమనించవలసిన అంశాలు**

1. డిడిఓ ట్రెజరీకి బిల్లులు ఆన్‌లైన్‌లో పంపిన తర్వాత సంబంధిత ట్రెజరీలోని ఆడిటర్ ఇన్‌బాక్స్‌కు చేరుతుంది.
2. ప్రస్తుతం ఉన్న ట్రెజరీ ఐడి స్థానంలో ప్రతి ఉద్యోగికి 8 అంకెల ఎంప్లాయి నుండి కేటాయించడం జరుగుతుంది.
3. బిల్లులు ఆన్‌లైన్‌లో పంపినప్పుడు సంబంధిత ధృవపత్రాలపై బిల్లు నంబరు వేసి స్కాన్ చేయవలెను.
4. టిబిఆర్, ఫారం 101, పేపర్ టోకెన్ తదితర ఫారములు సిఎఫ్‌ఎంఎస్ విధానంలో పంపవలసిన అవసరం లేదు.
5. బిల్లు ఏవైనా తిరస్కరించబడిన యెడల, సవరణ చేసి మొదట జనరేట్ అయిన బిల్లు నంబర్‌తోనే బిల్లు సబ్మిట్ చేయవలెను.
6. ఉన్నత పాఠశాలలో వంటి చిన్న కార్యాలయాలలో చెక్కర్ తప్పని సరికాదు.
7. జీతాలు, అరియర్లు, తదితర ప్రభుత్వ చెల్లింపులు అన్ని ఇకపై బ్యాంకుల ద్వారా జరుగవు. ఆర్‌బిఐకు చెందిన ఈ-కుబేర్ ద్వారా మాత్రమే జరుగుతాయి.

**ఏప్రిల్ నెలనుండి బిల్లుల తయారి విధానం**

ఏప్రిల్ నెలనుండి సిఎఫ్‌ఎంఎస్‌లో బిల్లుల తయారి ప్రస్తుత విధానంలోనే డిడిఓ రిక్వెస్ట్ ద్వారా జరుగుతుంది. ట్రెజరీ వెబ్‌సైట్‌లో డిడిఓ రిక్వెస్ట్‌లో లాగిన్ అయి బిల్లులు ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేయాలి.

టిబిఆర్ నంబర్ జనరేట్ అవుతుంది. నంబర్ జనరేట్ అయిన 15 నిమిషాలలో సిఎఫ్‌ఎంఎస్ వెబ్‌సైట్‌లో సబ్మిటర్ అంటే డిడిఓ లాగిన్‌లో బిల్లు జనరేట్ అవుతుంది. డిడిఓ బిల్లును పరిశీలించి డిజిటల్ సిగ్నేచర్‌తో బిల్లును ట్రెజరీకి ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయాలి. ఇలా కొద్ది నెలలు సిఎఫ్‌ఎంఎస్ విధానం పూర్తిస్థాయి అమలులోకి వచ్చునంతవరకు కొనసాగుతుంది. ☯

# పాఠశాలలా? ప్రచార వేదికలా?

– చందలూరి నారాయణరావు, కోరిశపాడు (మం), ప్రకాశం జిల్లా

మా బడిని ఏ వాహనం పలకరించినా
ఏ అధికార ప్రతినిధి హెడ్మాష్టర్‌ను కలిసినా
బడి గంట ముందే మూస్త్రాధై మోగేందుకు సిద్ధమౌతుంది
ఏ ప్రభుత్వ పథకం కన్నుతెరచినా
క్షణం సర్క్యులర్ హెలికాప్టర్‌లా చెక్కర్లు కొడుతుంటే
తరగతి గదిలో పాఠం తలపట్టుకొని కూర్చోంది
తరగతి గదులన్నీ తిరుణాళ్ళ వీధులై, పిల్లలు గొంతులు బాకలై రొద పెడుతుంటే
తెల్లముఖం వేసిన నల్లబల్ల సుద్ధముక్కతో చేరి
మధ్యలో ఆగిన పాఠానికి సంతాపాన్ని తెలిపాయి.
అకాల ప్రకటనకు .... అర్థాంతర వాయిదాకు
విధుల్ని విధిలేక వీధిన పడేసిన అయ్యవార్లు
బడిని బసవన్నను చేసి ఆడించే ఆటతో మేళగాళ్ళగా మారారు
సాయంత్రం ఆరుదాక రాళ్ళ చప్పడులా, రోకలి దంపుడులా ప్రసంగాలు జలపాతలా దూకుతుంటే
పిల్లల నుదుటి రాతలు చెరిగేలా
అరచేతుల గీతలు అరిగేలా చప్పట్లు కొట్టిస్తుంటే
చదువుల తల్లి సిగ్గుపడుతుంది
బడి సమయాన్ని బలవంతంగా ఖర్చుచేసి
విద్యార్థుల అమూల్యమైన సమయం అన్యాక్రాంతం అవుతుంటే
'బడితనం' బడియంతా ముడుచుకుపోతుంది
అధ్యయనం అంపశయ్యను చేరి కొనూపిరితో ఉంది
ఉపాధ్యాయుడి ఊపిరి పోస్తే
బడి బ్రతికి బట్టకడుతుంది
అందుకు
ఈ హింస రచనలో విద్యార్థులకు మినహాయింపు కావాలి
ఈ ధ్వంసరచనలో విద్యాలయాలు బలికాకుండా చూడాలి

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

"ఐక్యఉపాధ్యాయ" మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియ జేయగలరు.

**ఉత్తరాల ద్వారా ...."ఐక్యఉపాధ్యాయ"**, యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారివీధి, గవర్నరుపేట, విజయవాడ– 520002.

**E-Mail**: **ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

– సంపాదకవర్గం





# ఎంప్లాయీస్ హోమ్ ఉద్యమ కేంద్రంగా కొనసాగాలి

అమరజీవులు అప్పారి వెంకటస్వామి, వత్సవాయి సూర్య నారాయణ రాజులు 1967 సం॥లో రుద్రరాజు సూర్యనారాయణరాజు భూరి విరాళంతో నెలకొల్పిన ఆర్.ఎస్.రాజు ఎంప్లాయీస్ హోమ్ పునర్నిర్మాణం ప్రారంభోత్సవం మార్చి 25వ తేదీన అమలాపురంలో జరిగింది. నూతన భవనాన్ని అమరజీవి వత్సవాయి సూర్యనారాయణ రాజు సతీమణి వత్సవాయి రాధామణి ప్రారంభించారు. నూతన భవనంలో గల మినీ మీటింగ్ హాలును అమరజీవి అప్పారి వెంకట స్వామి తనయులు మరియు హైకోర్టు ప్రముఖ న్యాయవాది అప్పారి సత్యప్రసాద్, ఆఫీస్ రూమ్‌ను వత్సవాయి సూర్యనారాయణ రాజు తనయులు మరియు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్, న్యూఢిల్లీ జడ్జి వత్సవాయి అజయ్‌కుమార్, గెస్ట్ రూమ్‌లను రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డిలు, ఫ్యామిలీ పోర్షన్‌ను పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు, మీటింగ్ హాలును ఉద్యమ సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు, డిజిటల్ ప్రొజెక్టర్‌ను టీచర్ ఎమ్మెల్సీ రాము సూర్యారావులు ప్రారంభిం చారు.



మీటింగ్ హాలునందు దాతల చిత్రపటాలను ఆర్.ఎస్.రాజు తనయులు ఆర్.రామకృష్ణంరాజు ఆవిష్కరించారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్ వత్సవాయి సూర్యనారాయణ రాజు చిత్ర పటానికి, యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు డి.వి.రాఘవులు అప్పారి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత ప్రాంగనంలో జరిగిన పతాకావిష్కరణలలో భాగంగా జాతీయ పతాకాన్ని అమలా పురం మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల వినాయకరావు (గణేష్), ఎస్టిఎఫ్ఐ పతాకాన్ని జిల్లా పూర్వ గౌరవాధ్యక్షులు కడలి సత్యనారాయణ, యుటియఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు దంగుడు బియ్యం శ్రీరామమూర్తి ఎగురవేశారు. భవన ప్రారంభోత్సవం అనంతరం బోధనేతర పనులకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు.

### మతతత్వ ధోరణులు దేశానికే ప్రమాదకరం

విద్యారంగంలో వేళ్ళూనుకుంటున్న మతతత్వ ధోరణులు దేశానికి ప్రమాదకరమని ఆంధ్రజ్యోతి సంపాదకులు డాక్టర్ కె.శ్రీనివాస్ అన్నారు. విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించే బోధన చేయాలని, పిల్లలలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేలా విద్యాబోధన చేయాలని ఉపా ధ్యాయులకు పిలుపునిచ్చారు. పాఠ్యాంశాలను మతతత్వ ధోరణితో రూపొందించాలనే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. అమలాపురం జిల్లా ప్రజాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణం లో అమరజీవులు అప్పారి వెంకటస్వామి 17వ వర్ధంతి, వత్సవాయి సూర్యనారాయణ రాజు 25వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని "మతతత్వ – విద్యా విధానం" అనే అంశంపై స్మారకోప న్యాసం చేశారు. యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యుటియఫ్ పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు ప్రారంభ సందేశాన్నిస్తూ దేశంలో లౌకిక వ్యవస్థ వర్ధిల్లాలని యుటియఫ్ కోరుకుంటుందన్నారు. మానవతాభూమిని మతతత్వ భూమిగా మార్చాలని చూస్తున్న శక్తులకు వ్యతిరేకంగా యుటియఫ్ పోరాడుతుం దన్నారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ అమర జీవుల ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని, అమరజీవుల ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు సమర శీల పోరాటాలు చేయడానికి సిద్ధంకావాల న్నారు. సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ జడ్జి వత్సవాయి అజయ్‌కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా యుటియఫ్ ఉద్యమాలకు సహకారాన్ని అందిస్తామని అన్నారు.

ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థిని గెలుపించుకోవాలని కార్య కర్తలకు పిలుపునిచ్చారు. యుటియఫ్ నాయకుల త్యాగాలను గుర్తెరిగి వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. వత్సవాయి రాధామణి మాట్లాడు తూ ఈ రోజు కార్యక్రమాన్ని చూస్తుంటే మరలా ఉద్యమాలలో పాల్గొనాలనిపిస్తోందన్నారు.

సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, జిల్లా కోశాధికారి పెంకే వెంకటేశ్వరరావు, రాష్ట్ర బాధ్యులు కెఎస్ఎస్ ప్రసాద్, జి.ప్రభాకరవర్మ, కె.సత్తిరాజు, ఉద్యమ సీనియర్ నాయకులు జి.చిట్టి బాబు, పి.పుల్లయ్య, సదానందమూర్తి, రెడ్డి వీరాస్వామి, బి.లచ్చారావు, రామరాజు, అప్పరి ఉమామహేశ్వరరావు, ఐ.భాగయ్య శాస్త్రి, ఎన్.రామకృష్ణంరాజు, రామరాజు, జిల్లా బాధ్యులు జోగా అప్పారావు, యం.విజయగౌరి, చక్రవర్తి, యస్.జ్యోతిబసు, ఇ.చైతన్య కిరణ్, నల్లి విశ్వనాథ్, యం.ఆర్.సి.మోహన్, వాషింగ్టన్, షరీఫ్, చలపతి, సోనీ, ఆర్.వి.రమణమూర్తి, కె.వి.వి.నాగేశ్వరరావు, జి.వి. రమణ, కె.సురేష్ కుమార్, యం.వి.సాయిరామ్, యు.వి.సత్య నారాయణ, యస్. సరోజినీ దేవి, యం.శివాజీ, కె.ఆదిరెడ్డి, యస్. వీరబాబు, సిహెచ్.వి. రమణ, కె.వి.ప్రసాద్‌బాబు, ఐ.ప్రసాదరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.అరుణకుమారి, బేతినీడి శ్రీనివాస రావు, జె.సత్యనారాయణ, వి.వి.నరసారెడ్డి, జె.రూపస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాప్టో పిలుపుమేరకు నిరసనలు - ఆందోళనలు

## శ్రీకాకుళం జిల్లా

**హిర మండలం :** ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగించొద్దని ఉపాధ్యాయులు కోరుతూ మార్చి 15న ఫ్యాప్టో పిలుపు మేరకు ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. పాఠశాల విరామ సమయంలో నిరసన తెలిపారు. బోధనేతర పనులకు ఉపాధ్యాయులను ఉపయోగించడం వల్ల చదువులపై ప్రతికూల ప్రభావం పడుతుందని హిరమండలం మండల యుటియఫ్ శాఖ కార్యదర్శి కె.కోటేశ్వరరావు తెలిపారు.

## విజయనగరం జిల్లా




**పార్వతీపురం :** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో ఇచ్చిన పిలుపు మేరకు ఉపాధ్యాయులు పార్వతీపురంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11వ వేతన సంఘాన్ని నియమించాలని, 10వ వేతన సంఘం బకాయిలను చెల్లించాలని కోరారు. పురపాలక పాఠశాలల ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి, భవిష్యనిధి సమస్యలు పరిష్కరించాలని, ఉమ్మడి సర్వీసు నిబంధనలలో ఉన్న సమస్యలు పరిష్కరించి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్డీఓ సుదర్శనదొరకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎస్.మురళీమోహన్, కృపానందం తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### బోధనేతర పనులు అప్పగించొద్దు ఉపాధ్యాయుల ర్యాలీ




**భీమవరం :** ఫ్యాప్టో కమిటీ పిలుపు మేరకు మార్చి 15న భీమవరం మండల కేంద్రంలో పాఠశాల, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ప్రదర్శన నిర్వహించి ఎంఇఓకి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫ్యాప్టో జిల్లా చైర్మన్ మరియు యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేశారు. బి.గోపిమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని ప్రతినెల శాఖలవారీగా సమస్యలు చర్చించి పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి హామీ జరగలేదని, 10వ పిఆర్‌సి పదినెలల అరియర్‌లు చెల్లించాలని, 11వ పిఆర్‌సి కమీషన్ నియమించాలని, ఎయిడెడ్, మున్సిపల్ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని, సిసిఇ పరీక్షా విధానాన్ని సమీక్షించాలని, పాఠశాల విద్యలో కలెక్టర్ జోక్యాన్ని తగ్గించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్. పట్టాభిరామయ్య, ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జి.ప్రకాశం, యుటియఫ్ మండల అధ్యక్షులు జి.అబ్రహం, ఏపిటిఎఫ్ అధ్యక్షులు ఐ.శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి డి.డి.ఈస్టర్‌బాబు, బి.వెంకటేశ్వర్లు, ఆర్.రాజేశ్వరశర్మ, సూర్యనారాయణ, ఆర్.రామమూర్తి, ఎ.లోకేశ్వరరావు, జెఎన్‌వి హనుమంతరావు, ఐవిఆర్ మోహనరావు, ఎస్.జితేంద్రనాథ్, జిడబ్ల్యుపి కుమార్, టి.నాగేశ్వరరావు, కె.శ్రీరామకృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**పాలకోడేరు :** ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మార్చి 15న పాలకోడేరు మండల కేంద్రంలో పాఠశాల, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ప్రదర్శన నిర్వమించి ఎంఇఓకి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఫ్యాప్టో చైర్మన్ బి.గోపీమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేశారు. బి.గోపిమూర్తి మాట్లాడుతూ ఎయిడెడ్, మున్సిపల్ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.ఎస్. విజయరామరాజు, జి.సుధాకర్, ఎం.శ్రీనివాస్, కె.చంద్రరావు, అబ్దుల్ అమీర్, పి.శ్రీనివాసరాజు, ఎం.సురేష్‌వర్మ, బి.రెజీనా ఆనంద బాబు, పి.చంద్రకళ, ఏ.వి.నాగేశ్వరరావు, ఎం.విజయకుమార్, ఎ. వెంకన్న, పి.రమణరాజు, వి.భారతి, వివిఎల్‌జి శాంతి, ఎం.రామ చంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

### బోధనేతర పనులు అప్పగించొద్దు




**విజయవాడ :** ప్రభుత్వం ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించి విద్యాబోధనకు తీవ్ర ఆటకం కల్గిస్తోందని, విద్యాబోధనకు తీవ్ర నష్టం కలుగతోందని దానికి నిరసనగా ఫ్యాప్టో ఆధ్వర్యంలో మార్చి 15న విజయవాడ ఎంఇవో కార్యాలయం ఎదుట ర్యాలీ, ధర్నా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి హాజరయిన యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి మాట్లాడుచూ ప్రభుత్వం విద్యారంగం పట్ల చిత్తశుద్ధిలేకుండా ఉందని, విద్యా, ఉపాధ్యాయరంగలో అనేక సమస్యలు ఏళ్ళతరబడి పేరుకుపోయాయని, గత పిఆర్‌సి బకాయిలు, కొత్తపిఆర్‌సి కమిటి నియామకం, డిఎ బకాయిలు వంటివి ఉన్నాయని, సమస్యలపై ప్రాతినిధ్యాలు, పోరాటా

లు చేస్తున్నా పరిష్కారాలు లేకపోవడం శోచనీయమని, విద్యార్థులను టాయిలెట్ సర్వేలకు వినియోగించడం వంటివి, ప్రజాప్రతినిధులు వస్తే స్వాగతం పలకడానికి గంటల తరబడి ఎండలో నిలబెట్టడం దారుణమని అన్నారు.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.పి.మనోహర్ కుమార్ మాట్లాడుచూ ప్రభుత్వం వెంటనే సమస్యలపై స్పందించి ఫ్యాప్టో నాయకత్వాన్ని చర్చలకు పిలవాలని లేకుంటే తదుపరి ప్రత్యక్ష పోరాటానికి పిలుపునిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లాశాఖ సహాధ్యక్షులు కె.భగీరది, కార్యదర్శి, జి.శాంతకుమారి,యుటిఎఫ్ విజయవాడ సిటి నాయకులు, కె.శ్రీనివాసరావు, షేక్ సైదా, విజయవాడ యుటిఎఫ్ జనరల్ సెక్రటరీ రత్నకమల్,గోపాలకృష్ణ రామకృష్ణ తదితర సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం విజయవాడ మండలవి ద్యాశాఖాధికారి ఎ.వెంకటరత్నం గారికి మొమెరాండం ఇవ్వడం జరిగినది.

**మచిలీపట్నం :**




బోధనేతర పనులకు నియమించవద్దంటూ ఏపి ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో మార్చి 15న డిఇఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. నాయకులు కె.ఉమా మహేశ్వరరావు, ఎం.రాజేష్, ఎన్.రామబ్రహ్మం, డి.వెంకటేశ్వర రావు, జె.ప్రసాదరావు, ఎం.అగస్టీన్, జె.లెనిన్‌బాబు తదితరులు ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం డిఇఓ కార్యాలయం నుంచి కోనేరు సెంటర్ వరకు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, ఎంపిడిఓ సూర్యనారాయణ లకు వినతిపత్రాలు అందజేశారు.

**గుడ్లవల్లేరు :**



ఉపాధ్యాయులకు బోధనేరత విధులు కేటాయించ వద్దని ఫ్యాప్టో ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మార్చి 15న నిరసన వ్యక్తం చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి నినాదాలు చేశారు. తక్షణం ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు తొలగించి అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నేతలు కొమ్మనబోయిన శ్రీనాధ్ తదితరులు పాల్గొన్నారు.

**నందివాడ :** ఫ్యాప్టో పిలుపు మేరకు నల్లబ్యాడ్జీలు ధరించి ఎస్ఎస్‌సి విధుల నిర్వహణ, పాఠశాల విధుల నిర్వహణకు సిబ్బంది మార్చి 15న హాజరైనట్లు యుటియఫ్ మండల కార్యదర్శి అశోక్‌బాబు చెప్పారు. సాయంత్రం తహశీల్దార్ శ్రీనివాస నాయక్‌ని కలిసి ప్రత్యక్ష పోరాటం నోటీసులను నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవిఎస్ఎన్ ప్రసాద్, శ్రీనివాస్, శీరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కంకిపాడు :** ఉపాధ్యాయులకు బోధనేతర విధులు కేటాయిం చొద్దని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో పిలుపుమేరకు ఉపాధ్యాయులు మార్చి 15న నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. పిఆర్‌సి, డిఏ బకాయిలు విడుదల చేయాలని, బోధనేతర పనులకు కేటాయిం చొద్దని ఫ్యాప్టో నిరసనలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా మండలంలోని పరీక్షల విధులకు హాజరైన సిబ్బంది, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు.

**ముదినేపల్లి :**



ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు ప్రభుత్వం అనేక బోధనేతర పనులు అప్పగించి బోధనకు ఆటంకం కలిగిస్తోం దని, బోధనేతర పనులు అప్పగించవద్దని, ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమేష్ డిమాండ్ చేశారు. ఫ్యాప్టో ఇచ్చిన పిలుపుమేరకు మండలశాఖ ఆధ్వర్యంలో ముదినేపల్లిలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

**కలిదిండి :**



విద్యార్థులకు బోధించాల్సిన ఉపాధ్యాయులతో బోధనేతర పనులు చేయించడం తగదని ఫ్యాప్టో ఆధ్వర్యంలో మండలం లోని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు అన్నారు. ఇందులో భాగంగా ఎంఈఓని మార్చి 15న కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. యుటియఫ్, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నున్న ఆంజనేయులు, మత్తి శ్రీనివాస్, ఫ్యాప్టో నాయకులు వై.నరేంద్రబాబు, కెవిఎన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**పెనమలూరు :** మార్చి 15న పెనమలూరు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించరాదని డిమాండ్

చేశారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.లీల, మండలశాఖ ప్రధాన కార్యదర్శి లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**రెడ్డిగూడెం :**



పాఠశాల విద్యారంగంలో సమస్యల పరిష్కారం కోసం ఫ్యాప్టో పిలుపు మేరకు రెడ్డిగూడెంలో మార్చి 15న ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం 10 నెలల పిఆర్‌సి బకాయిలు వెంటనే మంజూరు చేయాలి. పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం బకాయిలను మంజూరు చెయ్యాలి. 11వ పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలి. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చెయ్యాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గుంటూరు జిల్లా

### బోధనేతర పనులు రద్దు చేయాలి




ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించరాదని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో మార్చి 15న నగరంలో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక స్టాల్ స్కూల్ నుండి ప్రదర్శనగా వెళ్లి గుంటూరు నగర ఎంఇఓకు వినతిపత్రం అందజేశారు. ఎంఆర్‌సి వద్ద జరిగిన నిరసన ప్రదర్శనలో జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ బోధనేతర కార్యక్రమాల వల్ల విద్యారంగం కుంటుపడుతుందన్నారు. ఫ్యాప్టో సెక్రటరీ వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు నల్లబ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు పరీక్షల విధులకు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో ఫ్యాప్టో కో-చైర్మన్ కె.బసవ లింగారవు, ఫ్యాప్టో కో-చైర్మన్ ఎంవి ప్రసాద్, కోశాధికారి పి.సాంబయ్య, కార్యదర్శి ఎం.సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు కె. నాగమల్లేశ్వరరావు, ఎస్.రామచంద్రయ్య, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఆర్‌యుపిపి అదనపు కార్యదర్శి ఆర్. బుర్రెయ్య వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**అచ్చంపేట :** ఫ్యాప్టో పిలుపుననుసరించి మార్చి 15న అచ్చంపేట మండల ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో "ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించరాదని" మండల ఎంఆర్‌ఓ, ఎంపిడిఓ, ఎంఇఓలకు ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలను ధరించి వినపత్రాన్ని సమర్పించుట జరిగింది. ఈ కార్యక్రమానికి యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రాజశేఖర్, యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎ.నాగకుసుమ కుమారి, యుటియఫ్ మండల గౌరవాధ్యక్షులు కె. హనుమంతరావు, యుటియఫ్ మండల సహాధ్యక్షురాలు విజయ కమల, బాబూరావు పిఇటి సభ్యులు సుజాత, ఎస్‌టియు సంఘ సభ్యులు ఎ.వీరయ్య, సుధీర్, ఎం.శ్రీనివాసరావు, సిపిఎస్‌ఇఏ సభ్యులు పి.లక్ష్మి నారాయణ యుటియఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా

### సమస్యల పరిష్కారానికై ఆందోళనలు



ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. కావున రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు పోరాటాలకు సిద్ధం కావాలని చిత్తూరు జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ఎం.సోమశేఖరనాయుడు, మండల కేంద్రంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

బోధనేతర పనులు రద్దు చేయాలని, ప్రస్తుతం పాఠశాలల్లో బోధన జరగకుండా రోజుకు రెండుసార్లు టాయిలెట్స్ శుభ్రం చేయు ఫోటోలు తీసి పంపడం, ఆన్‌లైన్ నమోదు, అవసర వీడియో, టెలికాన్ఫరెన్స్‌లు తదితర కార్యక్రమాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఫ్యాప్టో నాయకులు డి.ఏకాంబరం, ఐ.కన్నయ్య, గిరిబాబు, కె.ప్రభాకర్, సుబ్రహ్మణ్యం, కె.అరుణ్‌కుమార్, జి.రమణమూర్తి, ఎస్.పి.బాషా, ఈశ్వరయ్య, వసంత, రాజారెడ్డి, కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.

### టీచర్లకు బోధనేతర పనులు అప్పగించొద్దు

**పిలేరు :** ప్రభుత్వ పాఠశాలల్లో బోధనకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్న బోధనేతర పనులను ఉపాధ్యాయులకు అప్పగించరాదని ఫ్యాప్టో జిల్లా కమిటీ సభ్యుడు పోతంశెట్టి రమేష్, జి.రాధాకృష్ణ అన్నారు. పీలేరు ఎమ్మార్సీ వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఓడిఎఫ్ కృత్యాలు, ఆన్‌లైన్ వ్యవహారాలు, సూర్య నమస్కారాలు, మరుగుదొడ్ల నిర్మాణాలు తదితర పనుల వల్ల అకడమిక్ క్యాలెండర్‌కు విఘాతం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు చెంగల్‌రాయుడు, జి.మహేశ్వర్‌రెడ్డి, పి.ప్యారూ ఖాన్, టి.రహత్‌భాషా, విశ్వనాధరెడ్డి, శివారెడ్డి, కృష్ణారెడ్డి, ప్రసాద్, వేణుగోపాల్, జనార్ధన్‌రెడ్డి, శెట్టి సుబ్రహ్మణ్యం, నాగరాజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### బోధనేతర పనులు అప్పగించవద్దు




ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించరాదని ఫ్యాప్టో రాష్ట్ర సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు కోరారు. ఫ్యాప్టో రాష్ట్రశాఖ పిలుపు మేరకు మార్చి 15న స్థానిక కలెక్టరేట్ ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హృదయరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించడం వల్ల వారు నాణ్యమైన విద్య నందించలేకపోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ హెచ్. తిమ్మన్న, జనరల్ సెక్రటరీ ఇస్మాయిల్, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, ఫ్యాప్టో నాయకులు నాగేంద్ర, సుధాకర్, రఫి, రఘు, మరియానందం తదితరులు పాల్గొన్నారు.

**నందికొట్కూరులో:**



ఉపాధ్యాయులకు బోధనేతరపనులు అప్పగించరాదని ఫ్యాప్టో డివిజన్ కార్యదర్శి ఎస్.ముద్దుజావలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినపత్రాన్ని మండల విద్యాధికారికి ఫ్యాప్టో నాయకులు అందజేశారు. నందికొట్కూరు పట్టణములోని మండల రీసోర్స్ సెంటర్‌నందు మధ్యాహ్న సమయములో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వెంకటేశులు, ఈరన్న, వెంకటరాముడు, ఆంజనేయులు, బాష, శ్రీనివాసులు, కోటేశ్వరరావు, శ్రీరాములు, జాన్ క్రిసోస్టమ్, వేణుమాధవరావు, గోపాల్, తిమ్మప్ప, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్యాపిలి :**



కర్నూలు జిల్లా ప్యాపిలి మండల ఫ్యాప్టో నాయకులు ఉపాధ్యాయులకి బోధనేతర పనులు అప్పగించరాదని డిమాండ్ చేస్తూ ప్యాపిలి మండల విద్యాశాఖాధికారికి మార్చి 15న వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ కర్నూలు జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్, ఎస్‌టియు జిల్లా కార్యదర్శి వెంకట్ నాయక్, మండల శాఖ అధ్యక్షులు రఘునాయక్, లక్ష్మి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

### ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించకూడదు

**ఉరవకొండ :** ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించ కూడదని, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 13న ఫ్యాప్టో పిలుపుమేరకు ఉరవకొండ ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట యుటియఫ్ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ రకాల బోధనేతర కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులను తీవ్ర మానసిక వేదనకు గురి చేస్తున్నారని అన్నారు.

అనంతరం మండల విద్యాశాఖాధికారికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు గోపాల్, సంజీవ్‌కుమార్, జిల్లా కౌన్సిలర్ మారుతి, రామచంద్ర, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

## కుటుంబ సంక్షేమ పథకం చెక్ పంపిణీ



రాజానగరం మండలం లాలాచెరువు ఆదర్శ ప్రాథమిక పాఠశాల సహోపాధ్యాయుడు వి.ఆదినారాయణ సంతాప సభ మండల శాఖ అధ్యక్షులు సిహెచ్.దయానిధి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కుటుంబ సంక్షేమ పథకం జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, కుటుంబ సంక్షేమ పథకం జిల్లా గౌరవాధ్యక్షులు జి.చిట్టిబాబు, యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డి.వి. రాఘవులు రెండు లక్షల రూపాయల సంక్షేమ పథకం చెక్ దివంగత వి.ఆదినారాయణ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి.పుల్లయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు యం.విజయగౌరి, జిల్లా కార్యదర్శి యం.శివాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.అరుణకుమారి, రాజానగరం మండల శాఖ ప్రధానకార్యదర్శి యం.శ్రీనివాస్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్.డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

## శ్రీకాకుళం జిల్లా

### అవినీతి అక్రమాలపై విచారణ జరపాలి



శ్రీకాకుళం జిల్లా వంగర మండల విద్యాశాఖాధికారి దుర్గారావు అవినీతి అక్రమాలపై విచారణ జరిపి క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ధనుంజయరెడ్డి, ఆర్‌జెడి దేవానంద రెడ్డి కాకినాడ, జిల్లా విద్యాశాఖాధికారి యం.సాయిరాంలకు మార్చి 22న యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా నాయకత్వం వినతి పత్రం అందజేశారు.

## విజయనగరం జిల్లా

### ఎంఈఓ కార్యాలయాల్లోనే ఆన్‌లైన్ చేయాలి

**కొత్తవలస :** ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థుల మార్కులు మండల విద్యా వనరుల కేంద్రాలు (ఎమ్మార్సీల) ద్వారా ఆన్‌లైన్ చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వులు విధిగా అమలు చేయాలని యుటియఫ్ కొత్తవలస శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కె.బాపునాయుడు, జి.వెంకటనాయుడు, గౌరవాధ్యక్షులు కోన వెంకటరావు, సహాధ్యక్షులు పి.సూరి అప్పారావు, సిహెచ్.నిర్మలాదేవి, కోశాధికారి జి.విజయగౌరి మార్చి 23న ఓ ప్రకటనలో కోరారు. ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులే ఆన్‌లైన్ చేయాలని అధికార్లు ఒత్తిడి చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధానోపాధ్యాయులకు మెమోలు జారీచేస్తామని ఎంఇఓ హెచ్చరించడం సరికాదని వ్యాఖ్యానించారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### పదవ తరగతి పరీక్ష విధుల కేటాయింపులో అసంబద్ధతలు తొలగించాలి



జిల్లాలో పదవ తరగతి పరీక్షల విధులకు ఉపాధ్యాయులను 30-40 కిలో మీటర్లు దూరంలోను, మండలాలు, మండలాలు మార్చుడం, సింగిల్ స్కూలు టీచర్లను నియమించడం పదవీ విరమణ, అదే విధంగా ఇంటర్మీడియట్ పరీక్షల డ్యూటీలు వేసిన వారికే ఇప్పుడు పదవ తరగతి డ్యూటీ కూడా వేయడం, మెడికల్ లీవు, స్టడీ లీవుల్లో ఉన్న ఉపాధ్యాయులకు, విధులకు నియమించడం మొదలగు అసంబద్ధాలు చోటు చేసుకున్నాయని వీటిని సవరణ చేసే అవకాశం మండల విద్యాశాఖాధికారులకు ఇచ్చి వెంటనే సరిచేయాలని జిల్లా ఫ్యాప్టో ఆధ్వర్యంలో డిఈవో ప్రాతినిధ్యం చేయడం జరిగింది. డిఈవో సానుకూలంగా స్పందించి అసంబద్ధాలను తొలగించే విధంగా ఎంఈవో, డివైఈవోలకు మెయిల్ ద్వారా ఆదేశాలు ఇస్తానని హామీ ఇచ్చారని ఫ్యాప్టో నాయకులు తెలిపారు. ప్రాతినిధ్యం చేసినవారిలో ఫ్యాప్టో జిల్లా చైర్మన్ బి.గోపీమూర్తి, సెక్రటరీ జనరల్ బి.ఏ సాల్మన్‌రాజు, కో-చైర్మన్స్ జి.కృష్ణ, కె.నరహరి, డిప్యూటి సెక్రటరీ జనరల్ కె.రమణ, కోశాధికారి జి.వెంకటేశ్వరరావు, నారాయణ, ఎన్.శ్రీనివాసరావు, సిహెచ్.పట్టాభిరామయ్య, జి.సుధీర్ కుమార్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా

### ఉపాధ్యాయుల సస్పెన్షన్‌ను రద్దు చేయాలి

అకారణంగా సస్పెండ్ చేసిన ఎస్ఆర్ పురం ఇద్దరు ఉపాధ్యాయుల సస్పెన్షన్‌ను రద్దు చేయాలని యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మార్చి 20న జిల్లా విద్యాశాఖాధికారి కె.శ్యాముల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఇన్విజిలేటర్లను నియమించకపోవడం, అమ్మాయివద్ద చిట్టా ఉంటే పురుష ఉపాధ్యాయులు ఎలా తనిఖీ చేయగలరని దానికి ఉపాధ్యాయులను ఎలా బాధ్యులను చేస్తారని ప్రశ్నించారు. ఈ కారణంగా ఉపాధ్యా యులను సస్పెండ్ చేయడం దారుణమన్నారు. ఇలాంటి పరిస్థితులు ఇలాగే కొనసాగితే విధులను బహిష్కరిస్తామని తెలిపారు.

డిఇఓ స్పందిస్తూ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారని అన్నారు. ఈ విషయంపై సస్పెండ్‌ను నిరసిస్తూ ఉదయగిరిలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, శ్రావణ్‌కుమార్, హరిబాబు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రాతినిధ్యం



ఎయిడెడ్ ఉపాధ్యాయుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వివరాలు తప్పులుగా ఉన్నాయని వాటిని సవరించేందుకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని జిల్లా ఖజానాధికారికి ఏప్రిల్ 4న యుటియఫ్ జిల్లా శాఖ ప్రాతినిధ్యం చేసింది. ప్రాతినిధ్యం చేసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ వీరేంద్ర నాథ్, జిల్లా కార్యదర్శి అచ్చయ్యలు వున్నారు.

## చిత్తూరు జిల్లా

### ఉపాధ్యాయుల సమస్యలపై డిఇఓకి ప్రాతినిధ్యం

ఎస్ఎస్‌సి ఇన్విజిలేషన్ విషయంలో ఏర్పడిన గందరగోళాన్ని

తొలగించాలని, మధ్యాహ్న భోజన పథకం గ్యాస్ కొరకు ఉపాధ్యాయులు ఖర్చుచేసిన సొమ్ము మంజూరు చేయాలని, విద్యుత్ కనెక్షన్ పాఠశాలల పేరుతో ఇప్పించాలని తదితర సమస్యలపై జిల్లా శాఖ పక్షాన జిల్లా విద్యాశాఖాధికారికి మార్చి 13న ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ప్రాతినిధ్యం చేసిన వారిలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.ముత్యాలరెడ్డి, జి.వి.రమణ, సీనియర్ నాయకులు ఎమ్.సోమశేఖర నాయుడు, జిల్లా గౌరవాధ్యక్షులు జి.రాధాకృష్ణ, కోశాధికారి పి.రమేష్‌నాయుడు, ఎస్‌పి భాషా తదితరులున్నారు.



**కడప జిల్లా**

### ఉపాధ్యాయుల సమస్యలపై ఆర్‌జెడికి ప్రాతినిధ్యం



పదో తరగతి పరీక్షల విధి నిర్వహణలో ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతూ విధులు నిర్వహిస్తున్నారని జిల్లా ఫ్యాప్టో చైర్మన్ రఘునాథరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి విజయ్‌కుమార్ అన్నారు. పరీక్ష కేంద్రాలలో సరైన వసతులు కల్పించకుండా యాక్ట్ 25ని అమలు చేస్తామనడం సరికాదన్నారు. సంబంధిత విషయమై మార్చి 19న ఆర్‌జెడి బండ్లపల్లె ప్రతాప్‌రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్, బయట వ్యక్తులు పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

### డిఇఓ ఆఫీసులో సమస్యలను త్వరగా పరిష్కరించాలి



జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఉపాధ్యాయులకు సంబంధించిన పనులను పరిష్కరించుటలో జరుగుతున్న జాప్యాన్ని అరికట్టి త్వరితగతిన జరిగేటట్లు చూడాలని లేని పక్షంలో కార్యాలయం ఎదుట మార్చి 14న ధర్నా కార్యక్రమం చేపడతామని యుటియఫ్ రాష్ట్రకార్యదర్శి బి.లక్ష్మిరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు విజయకుమార్, సుబ్బరాజులు డిఇఓకి నోటీసు ఇచ్చారు. ఉపాధ్యాయులకు సంబంధించిన మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు సంవత్సరమునకు కూడా వచ్చే అవకాశము లేదు. కొంతమంది ఉపాధ్యాయుల బిల్లులు అసలు రికార్డులలో లేవు. 10వ తరగతి పరీక్షా డ్యూటీలు సీనియార్టీకి భిన్నంగా ఉన్నాయని తెలిపారు. ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు, ఇంక్రిమెంట్లు, అరియర్ బిల్లుల మంజూరులో జరుగుచున్న జాప్యాన్ని తొలగించాలి. ఉపాధ్యాయుల సర్వీసు రెగ్యులరైజేషన్ 2002 నుండి చేయవలసివున్నదన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయవలెనని, ఈ నెల 11వ తేదీ లోపల ఈ సమస్యలను పరిష్కరించకపోతే ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఆర్‌జెడికి ఫిర్యాదు చేశారు.

అయిన సమస్యలు పరిష్కారం కానందున మార్చి 14న డిఇఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు విజయకుమార్, సుబ్బరాజు, కోశాధికారి డి.హరిప్రసాద్, జిల్లా కార్యదర్శులు నాగర్జునరెడ్డి, రవికుమార్, జాబీర్, సి.వి.రమణ, పి.మహేష్‌బాబు, యస్.రామాంజనేయులు, ప్రేమ్‌కుమార్, శ్రీనివాసులు, నరేంద్ర, రాష్ట్ర కౌన్సిలర్ గంగన్న, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### బోధనేతర పనులు అప్పగించవద్దు

**బుక్కరాయ సముద్రం :** ఉపాధ్యాయులకు ప్రభుత్వం పలు బోధనేతర పనులు అప్పగించడం వల్ల ఏకాగ్రత దెబ్బతిని పాఠాలు బోధించలేకపోతున్నారని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌విడి రమణయ్య అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించవద్దని యుటియఫ్ నాయకులు మార్చి 13న ఎంఇఓకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్రీనివాసులు, ఖాన్, ఈశ్వరోజి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ సెలవు దినాల్లో పనిచేసిన ఉపాధ్యాయులకు కాంపెన్సేటరీ సెలవు మంజూరు చేయాలి



ప్రభుత్వ ఉత్తర్వులు నియమనిబంధనల మేరకు సెలవు రోజులలో పనిచేసిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి కాంపెన్సేటరీ క్యాజువల్ లీవు మంజూరు చేయాలని యుటియఫ్ జిల్లా శాఖ జిల్లా విద్యాశాఖాధికారికి ప్రాతినిధ్యం చేశారు. సెలవు దినాల్లో జన్మభూమి, ఇన్‌స్పైర్, 10వ తరగతి పరీక్షలు తదితర విధులలో పనిచేసిన సిబ్బందికి కాంపెన్సేటరీ క్యాజువల్ సెలవు మంజూరు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారికి ప్రాతినిధ్యం చేయగా సానుకూలంగా స్పందించినట్లు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు సి.కె.నాగేంద్రబాబు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్య, జిల్లా కార్యదర్శులు కోటేశ్వరప్ప, సరళ, అనిల్‌కుమార్, తాహిర్, నాయకులు ఎస్ఎస్ రెడ్డి, రమేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరసనలు - ధర్నాలు

## శ్రీకాకుళం జిల్లా

### ఎంఇఓ నిరంకుశ వైఖరికి నిరసనగా ధర్నా



**వంగర :** ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్ మంజూరు చేయడంలో వంగర మండల విద్యాశాఖాధికారి నిరంకుశ వైఖరికి నిరసనగా మార్చి 22న యుటియఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులను సైతం ఇంక్రిమెంట్ మంజూరు చేయాలంటే వ్యక్తిగతంగా ఎంఆర్‌సికి వచ్చి కలవాలని చెప్పడం ఎంఇఓ అహంకారానికి నిదర్శమని ధర్నాలు పాల్గొన్న ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అనంతరం ఎంపిడిఓకు వినతిపత్రం అందజేశారు.

### ఇన్విజిలేటర్లపై క్రమశిక్షణ చర్యలు సరికాదు

**భామిని :** ప్రస్తుతం జరుగుచున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు చూచిరాతలకు పాల్పడితే ఇన్విజిలేటర్లను బాధ్యులను చేస్తూ వారిపై క్రమశిక్షణ చర్యలకు పాల్పడటం సరికాదని మండల యుటియఫ్ ప్రధానకార్యదర్శి వై.గౌరునాయుడు, ఎన్.రత్నకుమార్‌లు ఖండించారు. ఈ సందర్భంగా బాబేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి వినతి పత్రాన్ని మండల విద్యాశాఖాధికారికి అందజేశారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు ఎన్.మహేష్, బి.చిన్నారావు, సిహెచ్. మర్కోఆర్, కిషోర్, టి.సంజీవరావు, కె.మురళీ, ఎల్.సత్యన్నారాయణ, వై.శ్రీనివాసరావు, ఎన్.మోహనరావు, వి.కుమారి, పి.సుధారాణి, బి.విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### ఇన్విజిలేటర్ల సస్పెండ్‌ను ఉపసంహరించుకోవాలి




**ఏలూరు :** పదో తరగతి పరీక్షలో విద్యార్థుల మాల్‌ప్రాక్టీస్ / మాస్ కాపీయింగ్‌కు బాధ్యులను చేస్తూ పరీక్ష విధులు నిర్వరిస్తున్న ఇన్విజిలేటర్లను సస్పెండ్ చేస్తుండడంపై ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీచర్ల సస్పెన్షన్లపై యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ తదితరులు పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఆదిత్య నాథ్‌దాస్‌ను కలిసి విద్యార్థుల తప్పులకు టీచర్లను ఏ విధంగా శిక్షిస్తారని ప్రశ్నించారు. సస్పెన్షన్ల వేటుపడిన టీచర్లపై చర్యలను మార్చి 20వ తేదీలోగా ఉపసంహరించుకోని పక్షంలో మార్చి 21 నుంచి టెన్త్ పరీక్షల విధులను తొలుత పశ్చిమగోదావరిలో బహిష్కరించి ఆ తదుపరి రాష్ట్రవ్యాప్తంగా చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. జిల్లాలో గత యేడాది నుంచి సస్పెన్షన్‌లో ఉన్న మరో ఇద్దరు టీచర్లపైన కొనసాగుతున్న చర్యలను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. వీటిపై స్పందించిన ముఖ్యకార్యదర్శి అక్కడికక్కడే విద్యాశాఖ కమీషనర్ సంధ్యారాణికి ఫోన్‌చేసి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### చర్చలు సఫలం - ఉద్యమం తాత్కాలిక వాయిదా

ఎస్ఎస్‌సి పరీక్షల్లో అక్రమంగా ఉపాధ్యాయులపై విధించిన సస్పెన్షన్‌లను ఎత్తివేయాలని, గత సంవత్సరంలో సస్పెండ్ అయిన ఉపాధ్యాయుల సస్పెన్షన్ ఎత్తివేయాలని, పరీక్ష విధులు 8 కి.మీ. లలోపు నియమించాలని మొ॥ డిమాండ్‌లతో పశ్చిమగోదావరి జిల్లా టీచర్ జెఏసి ఆధ్వర్యంలో మార్చి 19న జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శనలు చేశారు. పోరాటంలో భాగంగా 10వ తరగతి పబ్లిక్ పరీక్షల విధులు బహిష్కరిస్తామని డిఇఓకి నోటీసు ఇవ్వడం జరిగింది. దీనికి స్పందించిన డిఇఓ మార్చి 20న ఉపాధ్యాయ జెఏసిను చర్చలకు పిలిచారు. జెడి సర్వీసెస్ రవీంద్రనాథ్‌రెడ్డి మరియు డిఇఓలతో జెఏసితో చర్చలు జరిగాయి. సస్పెన్షన్‌ను 10వ తరగతి పరీక్షలు అయ్యేలోపు ఎత్తివేస్తామనని వ్రాతపూర్వకమైన హామీ ఇవ్వడంతో జెఏసి పోరాటాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు నాయకులు తెలిపారు. ఈ చర్చల్లో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.జయకర్, బి.గోపిమూర్తిలు పాల్గొన్నారు.

### ఎంఇఓ నిరంకుశ వైఖరి



**పోడూరు :** పోడూరు ఎంఇఓ శ్రీరామకృష్ణ నిరంకుశ వైఖరి, యుటియఫ్ సభ్యుల పట్ల వ్యవహరిస్తున్న పక్షపాత వైఖరికి నిరసనగా పోడూరు మండలశాఖ మార్చి 21న మెరుపు ధర్నా నిర్వహించారు. ధర్నా శిబిరాన్ని రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ సందర్శించారు. ఎంఇఓ అవినీతి అక్రమాలను ఉన్నతాధికారులకు నివేదిస్తానని తెలియ జేశారు. తదనంతరం ఎంఇఓ ధర్నా శిబిరానికి వచ్చి ఇకపై ఆ విధంగా వ్యవహరించనని, ఉపాధ్యాయులందరిని సమదృష్టితో చూస్తానని హామీ ఇవ్వగా ధర్నాను ఉపసంహరించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జెవి రమణ, ఎంవి రాజశేఖర్, జిల్లా కార్యదర్శులు మంచెం వెంకటేశ్వర రావు, సిహెచ్.శిరీష, కేతా వెంకటేశ్వరరావు, ఎస్ఎస్‌వి అవధని, పులఖండం శ్రీనివాస్, బిహెచ్ సత్యనారాయణరాజు, ఆర్.గోవింద్, డి.క్షేమమూర్తి, సిహెచ్.చిట్టిబుల్లెమ్మ అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరైరారు.

# ప్రశ్నోత్తరాలు



*నిర్వహణ :* **టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,**
**ఐక్య ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు**
**mail : ikyopadhyaya1975@gmail.com**

ప్రశ్న : **నేను ముగ్గురు బిడ్డలను కలియున్నాను. మొదటి ఇద్దరి పిల్లల వయస్సు 18 సం॥లు దాటింది. మూడవ బిడ్డ వయస్సు 18 సం॥లోపు వుంది. మూడవ బిడ్డకోసం చైల్డ్‌కేర్ సెలవు కొరకు దరఖాస్తు చేయగా మొదటి ఇద్దరు పెద్ద పిల్లలకు 18 సం॥ వచ్చే వరకు వర్తిస్తుం దని, మూడవ బిడ్డకు అర్హతలేదని అంటున్నారు. వాస్తవమేనా?**

**-ఉష, గుంటూరు**

జవాబు : మొదటి ఇద్దరి పిల్లలకు శిశుసంరక్షణ సెలవు వాడు కోవాలనేది పే కమీషన్ రికమండేషన్ మాత్రమే. ఆ విషయం మాత్రమే జిఓ 132; తేది.06.07.2016 పేర్కొనడం జరిగింది. కాని సదరు జిఓలో ఆ విధమైన ఆదేశాలు లేవు. ఇద్దరు పిల్లలకు అని మాత్రమే ఉన్నది. కావున మీకు శిశుసంరక్షణ సెలవు ఇవ్వ వచ్చు.

ప్రశ్న : **నేను సర్వీసులో చేరిన తేది.20.11.1996. నా వార్షిక ఇంక్రిమెంట్ నవంబర్‌లో ఉన్నది. నేను 20 రోజులు జీతనష్టపు సెలవు పెట్టాను. నా ఇంక్రిమెంట్ నవంబర్ లో ఇవ్వాలా? డిసెంబర్‌లో ఇవ్వాలా?**

**-రామిరెడ్డి, కనిగిరి**

జవాబు : జిఓ 133; తేది.13.05.1974 ప్రకారం జీతనష్టపు సెలవు పెట్టినప్పుడు ఒకటవ తేదీనుండే లెక్కించి ఇంక్రిమెంట్ వాయిదా వేయవలసివుంటుంది. మీరు 20 రోజులు సెలవు పెట్టినందున నవంబర్ 20కి వాయిదా వేయాలి. నెల మధ్యలో ఇంక్రిమెంట్ ఉండదుకాబట్టి నవంబర్ ఒకటవ తేదీనే మీ వార్షిక ఇంక్రిమెంట్ కొనసాగు తుంది.

ప్రశ్న : **పెన్షన్ కమ్యూటేషన్ పై సీలింగ్ ఉన్నదా?**

**-కృష్ణమనాయుడు, విజయనగరం**

జవాబు : పెన్షన్‌లో గరిష్టంగా 40% మాత్రమే కమ్యూటెడ్ చేసుకొనవచ్చును. వచ్చే కమ్యూటేషన్ మొత్తంపై సీలింగ్‌లేదు.

ప్రశ్న : **ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకేరోజు ఇద్దరు స్కూల్ అసిస్టెంట్‌లు నేరుగా నియామకం పొంది చేరారు. ఎవరి పేరు ముందు రాయాలి?**

**-వెంకటేశ్వర్లు, ఇ-మెయిల్**

జవాబు : వారి పుట్టిన తేదీల ఆధారంగా రాయాలి.

ప్రశ్న : **నేను జిల్లా విద్యాశాఖాధికారి ముందస్తు అనుమతితో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుకు దరఖాస్తు చేశాను. నేను ఎంపికైతే నా పాత సర్వీస్ పరిగణించబడుతుందా?**

**-యం.చంద్రశేఖర్, అనంతపురం**

జవాబు : మీరు ఎంపిక అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి అనుమతితో రిలీవ్ అయితే మీ పాత సర్వీస్‌కు రక్షణ ఉంటుంది.

ప్రశ్న : **నేను డిగ్రీలో జువాలజీ, డైరిసైన్స్ మరియు కెమిస్ట్రీ మరియు బిఇడిలో బిఎస్, తెలుగు మెథడాలజీలను కలిగి ఉన్నాను. నేను స్కూల్ అసిస్టెంట్ (బిఎస్) ప్రమోషన్‌కు అర్హుడనేనా?**

**- వై.రామకృష్ణుడు, కర్నూలు**

జవాబు : జిఓ ఎంఎస్ నం.12 విద్య; తేది.23.01.2009 ప్రకారం స్కూల్ అసిస్టెంట్ (బిఎస్)గా పదోన్నతి పొందాలంటే డిగ్రీలో బోటనీ మరియు జువాలజీ చదివి వుండాలి.

ప్రశ్న : **నేను ఎస్‌జిటిగా 18 సం॥ల స్కేలు తీసుకున్నాను. తదుపరి ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పదోన్నతిపొంది 6 సం॥ల స్కేలు తీసుకున్నాను. 12 సం॥లు, 18 సం॥లు తీసుకోవాలంటే ఏ అర్హతలు కలిగి వుండాలి?**

**-ఎమ్.కోటిరెడ్డి, పెద్దారవీడు, ప్రకాశం**

జవాబు : ఎల్ఎఫ్ఎల్ కేడర్‌లో 12 సం॥ల స్కేలు పొందాలంటే ఉన్నత పాఠశాల హెచ్ఎం అర్హతలైన డిగ్రీ, బిఇడి, డిపార్ట్‌మెంట్ టెస్ట్‌లు పాసై ఉండాలి. 18 సం॥ల ఇంక్రిమెంట్‌కు ఎటువంటి అదనపు అర్హతలు అవసరం లేదు.

ప్రశ్న : **నేను 24.04.2017 నుండి ప్రభుత్వ అనుమతితో విదేశాలకు వెళ్ళి ఆగస్టు 20న విధులలో చేరాను. వేసవి సెలవులు ప్రిఫిక్స్ ఇస్తూ, మిగిలిన కాలానికి అర్హతగల సెలవు మంజూరు చేస్తూ జీతభత్యాలు చెల్లించారు. నా ఇంక్రిమెంట్ మే 1వ తేదీ అరియర్ బిల్లు పంపగా ట్రెజరీ వారు విధులలో చేరిన తేదీ నుండి మాత్రమే అరియర్ ఇస్తామంటున్నారు. ఎంఇఓగారు వేసవి సెలవు జీతం వెనక్కి కట్టమంటున్నారు. సమం జసమేనా?**

**-పి.శివలక్ష్మి, మార్టూరు, ప్రకాశం**

జవాబు : సర్క్యులర్ మెమో నం.86595/1210/ఎఫ్ఆర్.17 ఆర్థిక; తేది. 29.05.1961 ప్రకారం ప్రిఫిక్స్‌కు ముందు రోజు జీతం మాత్రమే చెల్లించబడుతుంది. కావున మీ ఇంక్రిమెంట్ మే 1 నుండి మంజూరు చేస్తూ ఆర్థిక లాభం ఆగస్టు 20 నుండి ఇస్తారు. ఎల్‌డిస్ నం. 1933/జి3/83; తేది.30.03.1984 ప్రకారం వేసవి సెలవులకు ప్రిఫిక్స్ చేసుకోవచ్చు కాబట్టి వేసవి సెలవుల జీతం వెనకకు కట్టనవసరం లేదు.

## పాఠకులకు గమనిక

ఇ–మెయిల్ (**ikyopadhyaya1975@gmail.com**) లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

# ప్రత్యేక హోదా – ఆంధ్రుల హక్కు

## శ్రీకాకుళం జిల్లా



రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలని, విభజన హామీలను అమలు చేయాలని కోరుతూ మార్చి 13న శ్రీకాకుళంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకత్వంలో ర్యాలీ జరిగింది. ర్యాలీకు జెఏసి జిల్లా చైర్మన్ హనుమంతు సాయిరామ్, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, ఎన్‌జిఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌదరి పురుషోత్తం నాయుడు, ఎన్‌జిఓ జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాసరావు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.వాగ్దేవి, జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, జెఏసి నాయకులు జి.అప్పారావు, సరస్వతి, చలపతిరావు, కె.అప్పల రాజు, ధనుంజయ, సుధాకర్, రాంమోహన్, పాపారావు, నాగరాజు, రాజశేఖర్, రవి, బొండేపల్లి మోహనరావు, కిషోర్‌కుమార్, అప్పారావు, కెవి శ్రీరామ్మూర్తి, శారద, రవి, శ్రీనివాస్, రంగ నాయకులు, క్రాంతి, నారాయణరావు, శశిభూషణ్, పూర్ణచంద్ర, చంద్రపతిరావు తదితరులు నాయకత్వం వహించారు. సుమారు మూడువందలమంది పైగా పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా



ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలనే డిమాండ్ల సాధనకు జెఏసి ఆధ్వర్యం లో కాకినాడ కలెక్టరేట్ నుండి బాలాజీ చెరువు వరకు ర్యాలీ జరిగింది. ర్యాలీ అనంతరం జిల్లా జెఏసి చైర్మన్ బూరిగ ఆశీర్వాదం అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో జిల్లా జెఏసి కన్వీనర్ మరియు యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా అంశం రాజ్యసభలో అప్పటి ప్రధాని చేసిన ప్రకటనను స్వాగతించి ఐదు సంవత్సరాలు కాదు పదేళ్ళు హోదా ఇవ్వాలని డిమాండ్ చేసిన వారు అధికారంలోకి వచ్చి దానికి తూట్లుపొడిచారని విమర్శించారు. విభజన చట్టంలోని అంశాలకు అరకొర నిధులు కేటాయింపుతో రాష్ట్రానికి గత నాలుగు సంవత్సరాలుగా అన్యాయం జరుగుతోందన్నారు.

రాష్ట్ర బాధ్యులు జి.ప్రభాకరవర్మ, కె.సత్తిరాజు, జిల్లా బాధ్యులు జోగా అప్పారావు, డి.వి.రాఘవులు, యం.విజయగౌరి, టి.వి.జి.జి. ఆర్.చక్రవర్తి, టి.కామేశ్వరరావు, పెంకె వెంకటేశ్వరరావు, యస్. జ్యోతిబసు, యం.ఆర్.సి.మోహన్, ఎ.షరీఫ్, ఎస్.ఎస్.వి.చలపతి, వి.సోనీ, ఆర్.వి.రమణమూర్తి, కె.వి.వి.నాగేశ్వరరావు, యం.వి. సాయిరామ్, కె.సురేష్‌కుమార్, యు.వి.సత్యనారాయణ, యస్. వీరబాబు, జెఏసి భాగస్వామ్య సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా



**ఏలూరు :** ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా – ఆంధ్రుల హక్కు విభజన చట్టంలోని హామీలన్నీ అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర జెఏసి ఇచ్చిన పిలుపుమేరకు ఏలూరులో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జెఏసి కో–చైర్మన్ మరియు యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లా డుతూ రాష్ట్రాన్ని పాలక, ప్రతిపక్ష పార్టీలు కలిసి విభజించి ఇప్పుడు పూర్తి నిందలు ఎదుటివారిపై మోపుతూ తప్పించుకుంటున్నాయని అన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఆంధ్రా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. వెంటనే ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేకహోదా ఇచ్చి ఆంధ్రాకి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా




**గుడివాడ :** ప్రత్యేక హోదా – ఆంధ్రుల హక్కు నినాదంతో యుటియఫ్ ఆధ్వర్యంలో మార్చి 12న గుడివాడలో క్యాండిల్ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యుటియఫ్ కృష్ణా జిల్లా ప్రధానకార్యదర్శి కె.ఏ. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా – విభజన చట్టంలోని అన్ని హామీలు నెరవేర్చాలని లేని పక్షంలో ప్రభుత్వం తన విశ్వశనీయత కోల్పోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమేష్, జిల్లా సహాధ్యక్షులు జి.లెనిన్‌బాబు, జిల్లా కార్యదర్శులు బి.గోవర్ధన్, టి. సీతారామయ్య, కె.ఎల్.శ్రీనాథ్, జె.రామ్‌ప్రసాద్, గుడివాడ ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని మండల బాధ్యులు, యుటియఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు సి.సి.రెడ్డి, సిఐటియు నాయకులు శ్రీనివాసరావు, గుడివాడ టౌన్ ఎన్‌జిఓల నాయకులు రాజేంద్ర ప్రసాద్, బాషా, యుటియఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రాజా, ఆడిట్ కమిటీ సభ్యులు బెతాళరావు పాల్గొన్నారు.

# సదస్సులు - సమావేశాలు

## శ్రీకాకుళం జిల్లా

### మండల విద్యాశాఖాధికారిని నియమించండి



**సంతకవిటి :** సంతకవిటి మండంలోని గుళ్ళసీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో యుటియఫ్ మండల శాఖ సమావేశమై సంతకవిటి మండల విద్యాశాఖాధికారి (ఎంఇఓ)ని నియమించాలని డిమాండ్ చేయడమైనది. సంతకవిటి ఎంఇఓగా పనిచేసిన శాంతకుమారి మార్చి ఒకటవ తేదీనుంచి మెటర్నీటి సెలవు పెట్టి నేటికి 21 రోజులు గడిచినప్పటికీ ఇంతవరకు ఎంఇఓని నియమించలేదు. చాలామంది ఉపాధ్యాయుల మెడికల్ లీవ్, జీతాల బిల్స్ మరియు ఉపాధ్యాయులకు సంబంధిత పనులు జరగక ఇబ్బందులు పడుతున్నారు. కావున తక్షణమే ఎంఇఓని నియమించ వలసినదిగా కోరడమైనది. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి ఎ.వెంకటప్పల నాయుడు, యుటియఫ్ నాయకులు డోల క్రిష్ణారావు, యం.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, అప్పారావు, ఎం.వి.రమణ మూర్తి, మోహనరావు, యస్.సూర్యనారాయణ, పి. నారాయణరావు, వి.మమత, బాల, సౌజన్య, అనూరాధ మొదలైన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం జిల్లా

### ప్రత్యేకహోదా - విభజన హామీలు అమలు చేయాలి



**అరకులోయ :** రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ, రాష్ట్రానికి ప్రత్యేక హోదాతోపాటు విభజన చట్టంలో పెట్టిన ప్రతి అంశాన్ని అమలు చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో జెఏసి ఆధ్వర్యంలో నిరసనలు, ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించినట్లు యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి తెలిపారు. స్థానిక గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను సైతం మరిచిపోయి కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తున్న నేపథ్యంలో జెఏసి ఆధ్వర్యాన రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 13న జిల్లా కేంద్రాల్లో నిరసన ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. అలాగే ఉపాధ్యాయులకు నాలుగుసార్లు పిఆర్‌సి ఇవ్వాల్సి ఉన్నా, ఒక్కటికూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. జులై వస్తే 11వ పిఆర్‌సి అమలు చేయాల్సి వుంటుందన్నారు.

ఉపాధ్యాయులకు బోధనేతర పనులను అప్పగించడంతో విద్యా బోధన సక్రమంగా చేయలేని పరిస్థితి నెలకొంటోందని, ఆన్‌లైన్ పనులన్నీ అప్పగించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇందుకు నిరసనగా పదవ తరగతి పరీక్షల సమయంలో విధులకు నల్లబ్యాడ్జీలతో హాజరుకావాలని నిర్ణయించామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డిఎస్‌సిలను నిర్వహించి ఖాళీగా ఉన్న 15వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కెకె జాజులు, వై.ఏ.ఆర్.కె.ప్రసాద్, మహేశ్వరరావు, నిలకంఠం, డివిజన్ కన్వీనర్ రాంబాబు, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, ప్రతినిధులు చిట్టిబాబు, రఘునాధ్, కన్నయ్య, అప్పలస్వామి, గానన్న తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### ఉద్యమ శిక్షణా తరగతులు



మార్చి 10వ తేదీన కాకినాడ యుటియఫ్ హోంనందు జిల్లా ఆఫీస్ బేరర్స్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆహ్వానితులకు ఉద్యమ శిక్షణా తరగతులు నిర్వహించడమైనది. జిల్లా గౌరవాధ్యక్షులు జోగా అప్పారావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్ నిర్మాణం-శాఖల గైడెన్స్; జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు సర్వీస్ రూల్స్, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా - విభజన చట్టం హామీలు గురించి జిల్లా అధ్యక్షులు డి.వి. రాఘవులు ఉపన్యాసం ప్రసంగం పద్ధతి వివరించారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు శిక్షణా తరగతులను ప్రారంభించారు.

### ప్రధానకార్యదర్శుల కార్యశాల

మార్చి 10వ తేదీన కాకినాడ యుటియఫ్ హోంనందు జిల్లాలోని మండల / పట్టణ / నగర శాఖల ప్రధాన కార్యశాల నిర్వహించడమైనది. రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు నిర్మాణం-నిబంధనావళి-పని పద్ధతులు, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకహోదా - విభజన చట్టం హామీలు, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్ రోజువారి పని - కార్యాచరణ - అమలు వివరించారు.

## హైస్కూల్ టీచర్ల వర్క్‌షాప్

మార్చి 11వ తేదీన కాకినాడ యుటియఫ్ హోంనందు రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ అధ్యక్షతన హైస్కూల్ టీచర్ల వర్క్‌షాప్ జరిగింది. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రత్యేకించి హైస్కూల్ సమస్యలను చర్చించి కార్యాచరణను రూపొందించుట కోసం జిల్లా ఈ హైస్కూల్ కమిటీ లను ఏర్పాటు జరిగిందన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వర రావు, జిల్లా కార్యదర్శి ఎ.షరీఫ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.సత్య నారాయణ తదితరులు హాజరైనారు. జిల్లా కమిటీని ప్రకటించడ మైనది. చైర్మన్‌గా జిల్లా కార్యదర్శి టి.జి.వాషింగ్టన్, కన్వీనర్‌గా జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు టి.వి.జి.జి.ఆర్.ఆర్.చక్రవర్తి, కో-కన్వీనర్ గా జిల్లా కార్యదర్శి కె.వి.వి.నాగేశ్వరరావు (నగేష్)లను, ప్రతి డివిజన్ నుండి ముగ్గురు సభ్యుల చొప్పున ఎంపిక చేయడమైనది.

## కర్తవ్యాలను దిశానిర్దేశం చేసిన ప్రాంతీయ కార్యవర్గ సమావేశాలు

జిల్లాలో మూడు రోజులు జరిగిన ప్రాంతీయ కార్యవర్గ సమావేశాలు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశాయి. మార్చి 20న అమలాపురం, రాజమండ్రి, జగ్గంపేట, తుని, రామచంద్రాపురం లోను, మార్చి 22న కాకినాడ, రంపచోడవరంలోను, మార్చి 23న విఆర్ పురంలోను ప్రాంతీయ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలలో జిల్లా, ఆయా ప్రాంతాల ఉద్యమాలను సమీక్షించారు. ఈ సమావేశాలలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు, సహాధ్యక్షులు యం.విజయగౌరి, చక్రవర్తి, జిల్లా గౌరవాధ్యక్షులు జోగా అప్పారావు, కోశాధికారి పెంకే వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు కె.వి.వి. నాగేశ్వరరావు, కె.సురేష్‌కుమార్, యస్.యస్.వి.చలపతి, ఎ.షరీఫ్, ఇ.చైతన్యకిరణ్, యస్.సరోజినిదేవి, యం.శివాజీ, సాయిరాం, వీర బాబు, వాషింగ్టన్, ఆర్.వి.రమణమూర్తి, యు.వి.సత్యనారాయణ, కె.ఆదిరెడ్డి, మోహన్, యస్.నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.సత్యనారాయణ, బి.శ్రీనివాసరావు, ఎన్.అరుణకుమారి, జె.రూపస్ రావు, ఇ.శ్రీమణి, రాష్ట్ర కౌన్సిలర్ జి.అప్పలనాయుడు, జిల్లా ఆడిట్, ఐక్యఉపాధ్యాయ కన్వీనర్లు కె.వి.ప్రసాద్‌బాబు, ఐ.ప్రసాదరావు మరియు పి.సురేంద్రకుమార్ ఆయా కేంద్రాలలో పాల్గొన్నారు.

### పశ్చిమగోదావరి జిల్లా

## విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

**పాలకొల్లు :** విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాల్లో చదివే బాలలను ప్రీ స్కూల్ ద్వారా ఒకటవ తరగతిలో చేర్చేలా ఏర్పాటు చేయాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ కోరారు. స్థానిక సమతాభవన్‌లో మార్చి 21న ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైస్కూల్ పూర్తయిన విద్యార్థులు జూనియర్ కళాశాలలో చేరేలా ఒకేచోట కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేట్ స్కూల్‌లో ఎల్‌కెజి నుండి విద్యార్థులు చదివే ఏర్పాటు ఉండడంతో ప్రైవేట్ సంస్థల్లో విద్యార్థుల శాతం నానాటికీ పెరుగుతోందన్నారు. గతంలోనే ప్రభుత్వ ప్రీ స్కూల్‌లో విద్యార్థులు చదివేలా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చినా దానిని అమలు చేయలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా కల్పిం చేందుకు యుటియఫ్ తనవంతు పోరాటం చేస్తోందన్నారు. పిఆర్‌సి ఏర్పాటు కోసం కొత్త కమిటీ ఇంతవరకూ వేయలేదని, గతంలో పిఆర్‌సి బకాయిల కింద రూ.5,600కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చినా ఇంతవరకు నెరవేర్చలేదన్నారు.

సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ కె.శ్రీనివాసన్, జిల్లా బిసి మెంబర్లు పోలిశెట్టి క్రాంతికుమార్, పాలకొల్లు పట్టణ అధ్యక్షులు పి.రాజ శేఖర్, ప్రధానకార్యదర్శి డి.ఏసుబాబు, పోడూరు ప్రధానకార్యదర్శి ఎంవి రాజశేఖర్, ఉపాధ్యాయ సంఘం నేతలు వలవల శ్రీరామమూర్తి, యర్రా అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా

## బోధనేతర పనులు రద్దు చేయాలి



బోధనకు ఆటంకంగా ఉన్న బోధనేతర పనులను రద్దు చేయాలని ఫ్యాప్టో జిల్లా చైర్మన్ ఎం.హనుమంతరావు డిమాండ్ చేశారు. ఎస్టీయు జిల్లా కార్యాలయంలో జరిగిన ఫ్యాప్టో సమావేశంలో హనుమంతరావు మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులను బోధ నేతర పనులకు వినియోగించరాదన్నారు. ఫ్యాప్టో రాష్ట్ర కోశాధికారి శౌరిరాయలు మాట్లాడుతూ అన్ని కార్యక్రమాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయమనడం విరమించుకోవాలన్నారు. ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ వి.వి.శ్రీనివాసరావు ఇదే డిమాండ్‌తో ర్యాలీ నిర్వహించ నున్నట్లు, దానిని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం లో ఫ్యాప్టో జిల్లా కోశాధికారి పి.సాంబయ్య, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ఫ్యాప్టో నాయకులు ఎస్.రామ చంద్రయ్య, పి.ప్రసాద్, కె.నాగమల్లేశ్వరరావు, ఎం.వి.ప్రసాద్, వీరాంజనేయులు, సంపత్‌బాబు, విజయానంద్, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇవ్వాలి




**అచ్చంపేట :** "ఆంధ్ర ప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఆవశ్యకత" అంశంపై మండల కేంద్రమైన క్రోసూరులో సెమినార్ నిర్వహించడం

జరిగింది. అచ్చంపేట, క్రోసూరు మండల శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈ స్టడీ సర్కిల్‌కు క్రోసూరు మండలశాఖ అధ్యక్షులు ఠాగూర్ అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా విచ్చేసిన యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రత్యేకహెూదా. ఆంధ్రులహక్కు అని, ప్రత్యేక హెూదా వలన రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు వస్తాయని చెప్పారు. ఈ స్టడీసర్కిల్‌లో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు బి.నరసింహారెడ్డి, ఎ.నాగకుసుమ కుమారి, అచ్చంపేట మండల ప్రధానకార్యదర్శి షేక్ హుస్సేన్ అహ్మద్, సహాధ్యక్షులు షేక్ ఖాజావలి, క్రోసూరు మండల ప్రధాన బాధ్యులు, ఉపాధ్యాయులు, సిఐటియు పెదకూరపాడు డివిజన్ కార్యదర్శి రవి, సిఐటియు కార్యకర్తలు, డ్వాక్రా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

### ఉపాధ్యాయుల సమస్యలు సత్వరం పరిష్కరించాలి



**ఇంకొల్లు :** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్రశాఖ కోశాధికారి కొమ్మోజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక యుటియఫ్ కార్యాలయంలో మార్చి 18న జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించటం వలన విద్యా ప్రగతికి విఘాతం కలుగుతుందన్నారు. 2010కి సంబంధించిన పిఆర్‌సి బకాయిలు, రెండు విడతల డిఏలను వెంటనే చెల్లించాలన్నారు. అలాగే నూతన పిఆర్‌సిని కూడా ఏర్పాటు చేయాలన్నారు. వెలుగొండ ప్రాజెక్టుకు ఎక్కువ నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో యుటియఫ్ ప్రతినిధులు చెంచయ్య, హనుమంత రావు, సత్యనారాయణ, హనుమంతరావు, నాగేశ్వరరావు, ఉదయ కుమారి, విజయలక్ష్మి, కె.శ్రీనివాసరావు, ప్రభాకర్, వీరాంజనేయులు కమలేశ్వరరావు, రమేష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

### విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలి

విభజన చట్టంలోని హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ప్రకాశం జిల్లా యుటియఫ్ గౌరవాధ్యక్షులు డి.వీరాంజ నేయులు అన్నారు. మార్చి 18న ఇంకొల్లు స్థానిక టీచర్స్ హెూంలో జరిగిన స్టడీసర్కిల్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజనతో ఆంధ్ర ప్రదేశ్ నష్టపోయిందన్నారు. యుటియఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ యు.చెంచయ్య, రాష్ట్ర కోశాధికారి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సభ్యులు ప్రభాకర్, రమేష్‌బాబు, మస్తాన్‌వలి, సాంబ శివరావు పాల్గొన్నారు.

### జంబ్లింగ్ విధానం తగదు



**చీరాల :** విద్యాశాఖ వింతపోకడలకు ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.వీరాంజనేయులు ఆరోపించారు. యుటియఫ్ ఆధ్వర్యంలో మార్చి 19న స్థానిక ఎన్జీవో భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు కాపీలకు పాల్పడితే ఇన్విజి లేటర్లకు జరిమానాలు, జైలుశిక్ష, సస్పెండ్ చేయడం వంటివి మంచి విధానం కాదన్నారు. గతంలో లేని విధంగా ఈ యేడాది ఇన్విజిలేట ర్లను నాలుగు రోజులకు ఓసారి జంబ్లింగ్ చేయడం ఉపాధ్యాయు లను అవమానించడమేనని ఆరోపించారు. సుబ్బారెడ్డి, రాజేష్, రామారావు, జానీబాషా తదితరులున్నారు.

## నెల్లూరు జిల్లా

### స్టడీ సర్కిల్స్ సమావేశాలు



ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లాలో "ప్రత్యేక హోదా – విభజన చట్టం అమలు"పై స్టడీ సర్కిల్స్ విస్తృతంగా నిర్వహించడమైనది. జిల్లాలోని 13 సెంటర్లలో అనగా నెల్లూరు, గూడూరు, కోట, నాయుడుపేట, సూళ్ళూరుపేట, వెంకటగిరి, బుచ్చి, ఆత్మకూరు, ఉదయగిరి, వింజమూరు, కావలి, కోవూరు మరియు విడవలూరు లలో మొత్తం 400మంది యుటియఫ్ కార్యకర్తలకు ప్రత్యేక హోదాపై అవగాహన కలిగించడమైనది.

## కడప జిల్లా

### ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతులు, నియామకాల్లో భారీ అవినీతి




ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతులు, నియామకాల్లో భారీ అవినీతి, కుంభకోణం జరిగిందని, కడపజిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారులు దాదాపు కోటి రూపాయలు ముడుపులు తీసుకున్నారని

దీనిపై వెంటనే సిబిసిఐడి విచారణ నిర్వహించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.విజయకుమార్, ఎస్.వి.సుబ్బరాజు డిమాండ్ చేశారు.

జిల్లా ఆఫీస్‌బేరర్స్ సమావేశంలో లక్ష్మీరాజా, విజయకుమార్, సుబ్బరాజులు మాట్లాడుతూ ఇటీవల విద్యాశాఖ చేపట్టిన ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతులు, నియామకాల్లో కోటి రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. ఎయిడెడ్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న దాదాపు 60 స్కూల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకోసం ఒక్కొక్కరి నుండి 60 నుండి 80 వేల రూపాయల వరకు డిఇఓ కార్యాలయం వారు బలవంతంగా వసూలు చేశారని ఆరోపించారు. బేరసారాలు కుదిరి ముడుపులు అందేవరకు ప్రమోషన్లు ఇవ్వకుండా ఆపివేశారన్నారు. ఇక ఖాళీగా ఉన్న ఎయిడెడ్ పోస్టుల భర్తీకోసం ఒక్కొక్క అభ్యర్థి నుండి డిఇఓ కార్యాలయ అధికారులు 3 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు, ఈ విషయం పలువురు అభ్యర్థులు తమ దృష్టికి తెచ్చినట్లు చెప్పారు.

డిఇఓ కార్యాలయంలో ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించి బహిరంగంగానే వసూలు చేస్తున్నారన్నారు. అవినీతి నిజానిజాల నిగ్గుతేలాలంటే సిబిసిఐడి విచారణ చేపట్టా లన్నారు. ఈ అవినీతిపై విజిలెన్స్, ఎసిబి, ఇంటిలిజెన్స్ డిపార్ట్‌మెంట్ తోపాటు ముఖ్యమంత్రి, విద్యాశాఖమంత్రి, పాఠశాల విద్యాశాఖ కమీషనర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు వారు తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు పి.మహేష్, వై.మస్తానయ్య, ఎస్.రామాంజనేయులు, రమణ, గంగన్న, జి.వెంకటసుబ్బయ్య, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### టీచర్స్ ప్లాట్ల అక్రమార్కుల ఆగడాలు అడ్డుకుంటాం



కడప జిల్లా ఎలిమెంటరీ మరియు సెకండరీ స్కూల్ టీచర్స్ కో–ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ మహాజన సమావేశం మార్చి 11న పబ్బాపురం టీచర్స్ ప్లాట్ల వద్ద జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడు బి.లక్ష్మీరాజా, కార్యదర్శి బి.వి.శివారెడ్డి మాట్లాడుతూ కొంతమంది ఆక్రమణదారులు తెలుగుదేశం నాయకుల పేర్లు చెప్పి ప్లాట్లను ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, వారి ఆటలు సాగనీయమని పోలీస్, రెవెన్యూ అధికారుల సహకారంతో వారి ఆగడాలకు అడ్డుకట్టవేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కె.ప్రసాదరావు, డైరెక్టర్లు ఎస్.రామమోహన్‌రెడ్డి, ఎల్.బాలశౌరిరెడ్డి, కె.ఎస్.ఫర్వతుల్లా, సి.విశ్వనాధ రెడ్డి, కె.శ్రీనివాసులు, యు.పాలకొండయ్య, మాజీ ఎమ్మెల్సీ పోచం రెడ్డి సుబ్బారెడ్డి, యుటియఫ్, ఎస్‌టియు నాయకులు ఎస్.వి.సుబ్బరాజు, యు.జయరామయ్య, ఎస్.ఇలియాస్, బాషా తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### ఏవిఎస్ వర్థంతి సభ ఘనంగా నిర్వహించాలి



జిల్లా కార్యవర్గ సమావేశం మార్చి 25న జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ 5న కర్నూలులో ఏవిఎస్ స్మారకోపన్యాసం పెద్దఎత్తున నిర్వహించాలని, అందుకొరకు కార్యకర్తలు ఉపాధ్యాయులను సమీకరించాలని పిలుపునిచ్చారు. స్టడీసర్కిల్స్ అన్ని కేంద్రాలలో నిర్వహించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సుధాకర్ మాట్లాడుతూ జిల్లాలో సంఘ పక్షాన చేపట్టిన కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. సీనియర్ నాయకులు ఎన్.నరసింహుడు మాట్లాడుతూ భవన నిధి విరాళాల సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. డి.రామశేషయ్య మాట్లాడుతూ మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. యుటియఫ్ సీనియర్ నాయకులు ఎ.నాగేశ్వరరావు భవన నిధికి రూ.10,000/–లు, ఆడిట్ కన్వీనర్ రఫిక్ ఏవిఎస్ స్మారకోపన్యాసానికి రూ.2000/–లు విరాళం అందజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్స్ కృష్ణమూర్తి, రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శులు తిమ్మన్న, జాకీర్ హుస్సేన్, అబ్దుల్ లతీఫ్, సుబ్బారెడ్డి, జయరాజు, కోశాధికారి హేమంత్ కుమార్, వివిధ మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

### ఎఫ్ఆర్‌డిఐ బిల్లు ప్రమాదకరం

**డోను :** ఎఫ్ఆర్‌డిఐ బిల్లు పర్యవసానాలు అంశంపై డోను యుటియఫ్ కార్యాలయంలో స్టడీసర్కిల్ జరిగింది. ప్యాపిలి మండల ప్రధానకార్యదర్శి నరసింహారెడ్డి ఎఫ్ఆర్‌డిఐ బిల్లు పూర్వాపరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, బాబు, అంజనప్ప, లక్ష్మీనాయక్, రఘునాయక్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ పదోన్నతుల్లో స్పందనలేని మున్సిపల్ శాఖ

**ఆదోని :** పురపాలక సంఘం మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతుల్లో మున్సిపల్ యంత్రాంగం స్పందించకపోవడం దారుణమని యుటియఫ్ జిల్లా కార్యదర్శి సునీల్ రాజ్‌కుమార్, నాయకులు రామకృష్ణుడు అన్నారు. మార్చి 20న స్థానిక యుటియఫ్ కార్యాలయంలో పట్టణశాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతుల విషయంలో మున్సిపల్ ఉన్నతాధికారులు, మున్సిపల్ మంత్రి పట్టించుకోకపోవడం బాధకరమన్నారు. కోర్టు స్టే విధించి నెలరోజులు గడిచినా ఇంతవరకు కోర్టు స్టే వెకేట్ చేయించుకోకపోవడం పట్ల వారికి ఏ మాత్రం శ్రద్ధ ఉందో అర్థమవుతోందన్నారు. వెంటనే పదోన్నతుల విషయంలో తక్షణచర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు మల్లికార్జున, నాగేష్, రెహమాన్, జీయావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏవిఎస్ వర్ధంతి సభలు

## శ్రీకాకుళం జిల్లా

### సమస్యలపై యుటియఫ్ నిరంతర పోరాటం

**నరసన్నపేట :** విద్యారంగాభివృద్ధి, ఉపాధ్యాయ సమస్యలపై యుటియఫ్ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని సంఘ జిల్లా సహాధ్యక్షులు బమ్మిడి శ్రీరామ్మూర్తి అన్నారు. మార్చి 23న జోగంపేట పాఠశాలలో యుటియఫ్ వ్యవస్థాపకులు అప్పారి వెంకటస్వామి వర్ధంతి నిర్వహించి ఘన నివాళులర్పించారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కింతలి హరినారాయణ, ప్రతినిధులు ఆర్.శ్రీనివాసరావు, నడిమింటి అప్పలనాయుడు, యు. రామారావు, జె.రామచంద్రరావు, జి.పాపారావు, కె.రమణ, సంతోష్ కుమార్, శివప్రసాద్, సుభాష్‌బాబు, అన్నారావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

**సోంపేట :**



అప్పారి వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమంలో మార్చి 24న యుటియఫ్ సోంపేట మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక బారువా గాంధీపేట ప్రాథమిక పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో అప్పారి వెంకటస్వామి చిత్రపటానికి జిల్లా సెక్రటరీలు సుశీల, లండ బాబురావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన యుటియఫ్‌కు అందించిన సేవలను గురించి పలువురు కార్యకర్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జానకి రామయ్య, సోంపేట మండల ప్రధానకార్యదర్శి సంతోష్, గొరకల శ్రీనివాస్, హేమచంద్ర, ధనరాజ్, కాళిదాసు, దొరబాబు, ఈశ్వర్‌రావు, రమేష్, దేవేంద్ర, తేజేస్వరరావు, గొళయ ప్రకాశ్, గోపీ, యశోదమ్మ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### ఏవిఎస్, విఎస్ఆర్ ఆశయాల సాధనే మనం ఇచ్చే నివాళి



**కాకినాడ :** ఉపాధ్యాయ ఉద్యమాన్ని తీర్చిదిద్దిన వ్యక్తి అప్పారి వెంకటస్వామి అని యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె. సత్తిరాజు అన్నారు. కాకినాడ యుటియఫ్ హోంలో మార్చి 21న జరిగిన ఏవిఎస్, విఎస్ఆర్ వర్ధంతి సభ జరిగింది. సభకు కరప మండలశాఖ అధ్యక్షులు బి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సత్తిరాజు మాట్లాడుతూ ఏవిఎస్, వత్సవాయి సూర్యనారాయణ సంఘం కోసం జీవితాలను త్యాగం చేశారన్నారు.

ఐక్యఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ ఐ.ప్రసాదరావు మాట్లాడుతూ యుటియఫ్‌ను అన్ని జిల్లాలకు విస్తరించిన ఘనత ఏవిఎస్‌దైతే, తూర్పుగోదావరి జిల్లాలో అన్ని మండలాలకు సంఘాన్ని విస్తరించిన ఘనత విఎస్ఆర్‌ది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ఎస్‌వి చలపతి, పి.రాజబాబు, జి.శ్రీనివాస్, శ్రీరాములు, వివి రమణ, గణపతిరావు, సిహెచ్ రమణ, సుబ్బారావు, హరి తదితరులు పాల్గొన్నారు.

### ఏవిఎస్, విఎస్ఆర్, భగత్‌సింగ్‌ల వర్ధంతి సభ



**ప్రత్తిపాడు :** అప్పారి వెంకటస్వామి, వి.సూర్యనారాయణరాజు, భగత్‌సింగ్‌ల వర్ధంతి సభ మార్చి 23న ప్రత్తిపాడు ఎంఆర్‌సిలో కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐక్యఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ ఐ.ప్రసాదరావు మాట్లాడుతూ అమరుల త్యాగాలను మరిచిపోరాదన్నారు. ప్రత్యేక హోదా, విభజన చట్టం హామీల అమలుకోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి ఇ.రాంబాబు, ఎస్.వి.సూర్యనారాయణ, సూర్యావతి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### అప్పారి వెంకట స్వామి గారి వర్ధంతి సభ



**తాడేపల్లిగూడెం:** యుటియఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి "అప్పారి వెంకట స్వామి" వర్ధంతి సభ యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షతన జరిగింది. సభనుద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ 1974లో అప్పారి వెంకట స్వామి యుటియఫ్ స్థాపించి 25 సంవత్సరాలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసి సంఘాన్ని లక్షకు పైగా సభ్యత్వంతో అత్యంత

బలమైన సంఘంగా రూపొందించారన్నారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా, హక్కులు – బాధ్యతలు రెండు నేత్రాలుగా ఉపాధ్యాయులంతా ఉద్యమించాలని అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎం.ఎల్.సి రాము సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమంలో యుటియఫ్‌ను బలమైన సంఘంగా రూపొందించడం కోసం అప్పారి వెంకట స్వామి 14 సంవత్సరాలు సర్వీస్‌ను త్యాగం చేసిన మహనీయుడని అన్నారు.

విద్యా వేత్త, మాజీ ఎం.ఎల్.సి కె.ఎస్.లక్ష్మణరావు ప్రత్యేక హోదా సాధనా విభజన చట్టం హామీల అమలు అనే అంశంపై మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా వ్యవసాయ రంగంలో మొదటి స్థానంలోను పారిశ్రామిక రంగంలో 7వ స్థానంలో ఉందన్నారు. తలసరి ఆదాయంలో 4వ స్థానంలో ఉందన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ విభజన చట్టంలో పేర్కొన్న 11 కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు నెలకొల్పడానికి 10 సంవత్సరాలలో 11,673 కోట్లు కేటాయించాల్సి ఉండగా ఇప్పటిరకు 521 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ, గిరిజన యూనివర్సిటీ ఎయిమ్స్ వంటి సంస్థలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేసారు. వర్ధంతి సభలో రాష్ట్ర కార్యదర్శి వి.కనక దుర్గ, జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్. జగన్మోహనరావు, ప్రధాన కార్యదర్శి బి.గోపీమూర్తి, సహాధ్యక్షులు ఎకెవి రామభద్రం, కె.హరిప్రియ, కార్యదర్శి పి.శివ ప్రసాద్, కోశాధికారి జి.వి.సూరపరాజు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

### అమరజీవి అప్పారి వెంకటస్వామి ఆదర్శాలే మనకు స్ఫూర్తి కావాలి



విజయవాడ యుటిఎఫ్ రాష్ట్రకార్యాలయంలో మార్చి 21న యుటిఎఫ్ ఉద్యమ నిర్మాత అమరజీవి అప్పారి వెంకటస్వామి 17వ వర్ధంతి సభ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.పి.మనోహర్ కుమార్ అధ్యక్షతన జరిగింది.

ఈ సభకు ముఖ్యఅతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్ శర్మ మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి ఆశయాలు, త్యాగం, పనిపద్ధతులు, ఆర్థిక క్రమశిక్షణ, సంఘనిర్మాణం, నిబద్ధతను నేటి ఉపాధ్యాయులకు ఆదర్శం కావాలన్నారు. 25సంవత్సరాల పాటు 1974 నుంచి 2000సంవత్సరం వరకూ రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన కాలంలో ఉపాధ్యాయ ఉద్యమాన్ని యుటిఎఫ్ ఒక మలుపుతిప్పిందని ఆకాలంలో సాధించినన్ని విజయాలు ఎన్నో ఉన్నాయని, నేటి ఉపాధ్యాయ తరం యుటిఎఫ్ కార్యకర్తలు అప్పారి ఆశయాల సాధనలో మరింతగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ యుటిఎఫ్ లక్ష్యాలైన అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహల పట్ల అప్పారికి లోతైన అవగాహన ఉందన్నారు. అప్పారి పాతికేళ్ళ ప్రస్థానంలో ఉద్యమాలు, సంఘవిస్తరణ, ఐక్యఉద్యమాలు, అఖిల భారత ఉద్యమాలు పరంగా ఎన్నో విజయాలు సాధించారన్నారు. యుటిఎఫ్ నిర్మాతగా, వక్తగా, వ్యంగ్య రచయితగా, ఐక్యఉపాధ్యాయ పత్రిక సంపాదకునిగా, సాహితీప్రియునిగా యుటిఎఫ్ ఉద్యమాన్ని నడిపిన అమరజీవి అప్పారి వెంకటస్వామి ఆశయ సాధనలో కృషిచేయడమే మనం ఆయనకు ఇచ్చే నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు కె.భగీరధి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కె.సంజీవరెడ్డి, పి.లీల, జిల్లా కార్యదర్శి సాయిరున్నీసా బేగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, విజయవాడ సిటి అధ్యక్షప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, షేక్‌సేదా సాహెబ్, విజయవాడ రూరల్ ప్రధానకార్యదర్శి ఎం.రత్నకమల్ బాబు, ఇబ్రహీంపట్నం మండల ప్రధానకార్యదర్శి బి.రెడ్‌స్టార్, కంచికచర్ల మండల శాఖ అధ్యక్షులు గంగాధర్, మాజీ ప్రధానోపాధ్యాయులు డి.వీరభద్రరావు వివిధ మండలాల ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### వెంకటస్వామి జీవితం ఆదర్శనీయం




అప్పారి వెంకటస్వామి వంటి త్యాగధనులు ఉద్యమాల ద్వారా సాధించిన ఫలితాల వల్లే నేటి తరం ఉపాధ్యాయులు అనేక సౌకర్యాలు అనుభవిస్తున్నారని ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు పేర్కొన్నారు. వెంకటస్వామి 17వ వర్ధంతి కార్యక్రమం స్థానిక యుటియఫ్ కార్యాలయంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం నికరంగా నిలబడిన వ్యక్తి వెంకటస్వామి అని కొనియాడారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి, విద్యారంగం వికాసానికి తన జీవితాంతం కృషి చేశారన్నారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏవిఎస్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. యుటియఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్. తాండవకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సామాజిక స్పృహ కలిగి ఉండాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవాలన్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులు కృషి ఫలితంగా మనం

అనుభవిస్తున్న సౌకర్యాలను భవిష్యత్ తరానికి అందించటానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమానికి ముందుగా ఏవిఎస్ చిత్రపటానికి సీనియర్ నాయకులు వి.విశ్వనాథం పూల మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఎండి గౌస్, జిల్లా సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి పి. ప్రేమ్‌కుమార్, పిఐ పాల్‌రాజ్, ఎ.ఆదినారాయణ, షకీల బేగం, ఎన్‌విఎస్ జగదీష్ పాల్గొన్నారు.

**అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ**



**చేబ్రోలు:** ఏవిఎస్ వర్ధంతి సభ మార్చి 22న చేబ్రోలులో మండల శాఖ అధ్యక్షులు వై.రమేష్‌బాబు అధ్యక్షతన జరిగింది. సభలో జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు పాల్గొని ప్రసంగిస్తూ హక్కుల రక్షణకై ఉపాధ్యాయులు ఏవిఎస్ బాటలో కృషి చేయాలన్నారు. ఈ సభలో మండలశాఖ ప్రధానకార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, గౌరవా ధ్యక్షులు వెంకటరెడ్డి, కోశాధికారి ఎమ్.శ్రీరామమూర్తి, జిల్లా కార్యదర్శి పి.ఐ.పాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా**



**కనిగిరి :** యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ కనిగిరి యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మార్చి 21న జిల్లా కార్యదర్శి నల్లపు రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 16 సంవత్సరాల సర్వీస్‌ను తృణప్రాయంగా ఉద్యమం కోసం త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి ఏవిఎస్ అని అన్నారు.

**నెల్లూరు జిల్లా**

**విస్తృతంగా ఏవిఎస్ వర్ధంతి సభలు**

నెల్లూరులో ఏవిఎస్ వర్ధంతి సభ మార్చి 21న జరిగింది. సభకు అధ్యక్షత వహించిన జిల్లాశాఖ అధ్యక్షులు ఎం.మస్తానయ్య మాట్లాడుతూ ఏవిఎస్‌ను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ వర్ధంతి సభలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి మాట్లాడుతూ అప్పారి, రామిరెడ్డి ఇద్దరూ రథానికి రెండు చక్రాలుగా సమన్వయంతో ఈ సంఘాన్ని నడిపించారని, ప్రాంతాలు, క్యాడర్ల అడ్డుగోడలు తొలగించి విశాల ఉద్యమాన్ని నిర్మించారని, వారి ఆశయాల సాధనకు అంకితమై పనిచేయాలని కోరారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ 1968 నుండి 1974 వరకు చెన్నుపాటి ఆశయాలకనుగుణంగా యుటియఫ్‌ను నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, రాష్ట్ర కౌన్సిలర్ డి.గోపాల్, కోశాధికారి వివి శేషులు, జిల్లా కార్యదర్శులు ఎంసి అచ్చయ్య, ఎన్.మధుసూధనరావు, ఆడిట్ కన్వీనర్ వి.వీరేంద్రనాథ్, మహిళా కన్వీనర్ హైమావతి, ప్రాంతీయ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

**కోట :**



అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ కోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మార్చి 24న నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సహాధ్యక్షులు జి.జె.రాజశేఖర్ మాట్లాడుతూ ఉద్యమనేతగా, ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకుడిగా ఆయన సంఘానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు నుమాయిష్, ఇ.వేణుగోపాల్, కోట, వాకాడ, చిట్టమూరు మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రహంతుల్లా, పేరారెడ్డి, ధనశేఖర్, మస్తానయ్య, సంతోష్, రమేష్, మహిళా కార్యదర్శులు సంపూర్ణమ్మ, కల్పన, నేతలు రమణారెడ్డి, రామ చంద్రయ్య, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

**నేటితరం ఉపాధ్యాయులు అప్పారి వెంకటస్వామిని ఆదర్శంగా తీసుకోవాలి**

ఉపాధ్యాయ ఉద్యమానికి అప్పారి వెంకటస్వామి స్ఫూర్తి అని రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా తెలిపారు. కడప యుటియఫ్ కార్యాలయంలో మార్చి 22న జరిగిన ఏవిఎస్ వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ ఏవిఎస్ త్యాగం, పని పద్ధతులు, ఆర్థిక క్రమ శిక్షణ, సంఘ నిర్మాణం, నిబద్ధతను వివరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు మాట్లాడుతూ ఐక్యఉపాధ్యాయ పత్రిక సంపాదకునిగా, సాహితీ ప్రియునిగా, యుటియఫ్ ఉద్యమాన్ని నడిపినటువంటి వ్యక్తి అమరజీవి అప్పారి వెంకటస్వామి అన్నారు. జిల్లాలో అన్ని మండలాలలో ఏవిఎస్ వర్ధంతిని వారంరోజులపాటు నిర్వహించాలని తెలిపారు.

**కర్నూలు జిల్లా**

**అప్పారి వెంకటస్వామికి ఘన నివాలి**

**నందికొట్కూరు:** యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామి 17వ వర్ధంతి స్మారక సభను స్థానిక నంది

# ఎస్‌టిఎఫ్ఐ కార్యవర్గ సమావేశం



మార్చి 11న ఎస్‌టిఎఫ్ఐ ఆల్ ఇండియా కార్యవర్గ సమావేశం న్యూఢిల్లీలోని ఎస్‌టిఎఫ్ఐ కార్యాలయనందు జాతీయ అధ్యక్షులు అభిజిత్ ముఖర్జీ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ప్రధాన కార్యదర్శి సిఎన్ భారతి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. 2018 మే నెల 4,5,6 తేదీలలో ఒరిస్సాలోని పూరిలో నిర్వహించు కునే జాతీయ మహాసభలు నిర్వహణ గురించి చర్చ జరిగింది. తమిళనాడు రాష్ట్రం నుండి నూతనంగా 4 సంఘాలను ఎస్‌టిఎఫ్ఐ లో సభ్య సంఘాలుగా చేర్చుకోవడానికి సమావేశం ఆమోదం తెలిపింది. కార్యదర్శి నివేదికను వివిధ రాష్ట్రాల నుండి పాల్గొన్న ప్రతినిధులు చర్చించి ఆమోదించారు. ఏపియుటియఫ్ నివేదికను రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ప్రవేశపెట్టారు.

**Education for progress with scientific Temper**
**Protect Teachers rights and dignity**

ప్రధాన లక్ష్యాలుగా అఖిలభారత మహాసభలు జరపాలని ఎస్‌టిఎఫ్ఐ నిర్ణయించింది. సిపిఎస్ రద్దు, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు దేశవ్యాప్తంగా ఉద్యమాలను రూపొందించనున్నారు.

కొట్టూరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యుటియఫ్ మండల గౌరవాధ్యక్షు లు కె.సోమిరెడ్డి అధ్యక్షత వహించారు.



ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి ముర్తుజావలి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై గళమెత్తి నిరంతర పోరాటాలు చేస్తూ ఉపాధ్యాయులందరిని ఏకతాటి పైకి తెచ్చిన గొప్ప మహనీయుడు అప్పారి వెంకటస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, తిమ్మప్ప, జాన్‌క్రిసోస్టం, ఇలియాజ్, సలీం, ముజింద్ర, శేషన్న, నాగేశ్వరరావు, అన్వర్, నాగశేష, అమర్, చక్రధర్, ప్రదీప్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

**ఆదర్శప్రాయుడు అప్పారి వెంకటస్వామి**



**గోనెగండ్ల :** ఉపాధ్యాయులకు ఆదర్శం అప్పారి వెంకటస్వామి అని ఆయన సేవలు మరవరానివని యుటియఫ్ సీనియర్ నాయకులు శాంతిరాజు, పాల్ అన్నారు. మార్చి 21న స్థానిక బస్టాండ్ ప్రాథమిక పాఠశాలలో యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జిక్రియ, నరసింహులు, రాష్ట్ర కౌన్సిలర్లు రాఘవేంద్ర, జిల్లా కౌన్సిలర్లు రంగన్న శేఖర్‌బాబు, నాయక్, నాగేశ్వరరావు, ఆనంద్, రామ్మోహన్ రావు, రామచంద్ర, ప్రకాష్, ఉసేని, వీరన్న, విజయ్‌కుమార్, శ్రీనివాసులు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**డోన్ :** యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి 17వ వర్ధంతి సభ కర్నూల్ జిల్లా డోన్ పట్టణంలో మార్చి 21న ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు ఎన్.నరసింహుడు మాట్లాడుతూ వెంకటస్వామి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్, చిన్నపరెడ్డి, బాబు, సుబ్బారెడ్డి, నరసింహుడు, ప్యాపిలి మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయుడు అప్పారి వెంకటస్వామి**




**ఆదోని :** స్థానిక యుటియఫ్ కార్యాలయంనందు అప్పారి వెంకటస్వామి 17వ వర్ధంతి సభ జిల్లా కార్యదర్శి సునీల్‌రాజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ సీనియర్ నాయకులు పాపయ్య మాట్లాడుతూ వెంకటస్వామి తుది శ్వాసవరకు సామాజిక స్పృహతో సంఘ నిర్మాణం, తాను నమ్మిన ఆదర్శాలను త్రికరణశుద్ధిగా ఆచరించి చూపారన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, భాస్కర్, గాది లింగప్ప, రంగన్న, జగదీశ్వరయ్య, రాముడు, అంజి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు

## శ్రీకాకుళం జిల్లా

### మహిళా సాధికారత కోసం కృషి చేయండి



యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా యుటియఫ్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు జిల్లా నాయకులు కె.రామలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి ప్రసంగిస్తూ మహిళలు ఆర్థిక స్వావలంభనతో సాధికారత సాధించాలని, అందుకు ఉపాధ్యా యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సదస్సులో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అరాచకాలకు వ్యతిరేకంగా మద్యపానానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర ప్రసంగిస్తూ మహిళా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యుటియఫ్‌గా సంపూర్ణ కృషి చేస్తామన్నారు. హెడ్‌మాస్టర్ సూర్యప్రభ ప్రసంగిస్తూ మహిళల సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సదస్సులో యుటియఫ్ జిల్లా కార్యదర్శి జి.శారద, మహిళా విభాగం జిల్లా కో-కన్వీనర్ పి.వసుంధర, మహిళా విభాగం జిల్లా నాయకులు బి.విజయకుమారి, పి.రమణి కుమారి, మాలతి, రాజకుమారి, ఉమామహేశ్వరి, సుమలత, గుణలక్ష్మి, సుజాత, వెంకటలక్ష్మి, ఇందిరమ్మ, కృష్ణవేణి, తేజశ్రీ, శ్రీదేవి 120మంది మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పిల్లల సంరక్షణ సెలవులు రెండేళ్లకు పెంచాలి



**రాజాం :** రాష్ట్ర మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్‌కేర్ సెలవులు రెండేళ్ళు మంజూరు చేయాలని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు కె.విజయగౌరి అన్నారు. రాజాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మార్చి యుటియఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దీనికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యమాల్లో మహిళలు ముందుండాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అంకెల రూపంలో ఆశాజనకంగా కనబడుతున్నా శాతంపరంగా కోతపడిందని ఆందోళన వెలిబుచ్చారు. ఉద్యమాల్లో మహిళలు కీలకంగా వ్యవహరించాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా మహిళా ఉపా ధ్యాయులు పి.రమాదేవి, కె.రమాదేవి, బి.ఆదిలక్ష్మి, వి.కృష్ణకుమారి, ఎ.సూర్యకళ, బి.సుందరమణి, సిహెచ్.జయలక్ష్మి, బి.హైమావతి, వి.రాజ్యలక్ష్మి, ఎల్.అరుణకుమారిలను ఘనంగా సన్మానించారు. యుటియఫ్ నాయకులు బి.ధనలక్ష్మి, ఎం.జ్యోతి, జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు, కార్యకర్తలు టి.బలరాం, ఎం.కృష్ణమూర్తి, పి. సురేష్‌కుమార్, వి.సత్యంనాయుడు, వై.కిషోర్, డి.రామారావు, బాబూ రావు, ఎ.వెంకటప్పలనాయుడు, బి.గౌరీశ్వర రావు, ఆర్.సులోచన, జి.రుద్రాని, వి.ఉషారాణి, ఆర్.దాలినాయుడు, టార్జన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం జిల్లా




ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) మహిళా విభాగం, ఐద్వా, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు మార్చి 8న శివాజీపార్కులో ఘనంగా జరిగాయి. జిల్లాలోని వివిధ మండలాల నుండి వందలాది మంది మహిళా ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటలు, పాటల పోటీల్లో మహిళా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సదస్సుకు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.ఎస్.నాగమణి అధ్యక్షత వహించారు.

ముఖ్య వక్తగా పాల్గొన్న యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.వాగ్దేవి మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యాచరణను వివరించారు. పోరాటంలో మహిళలు ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు.

ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి మాట్లాడుతూ మహిళలపై వివక్షను వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మార్పు మన ఇంటి నుండే ప్రారంభమవ్వాలని పేర్కొన్నారు. భార్యభర్తలు ఇంటి పనిని సమానంగా పంచుకునేలా సమాజం మారాలన్నారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ ఎల్.కామేశ్వరి మాట్లాడుతూ విద్య విషయంలో బాలికలపై వివక్ష తగదన్నారు.

యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు ఎస్.పద్మ మాట్లాడుతూ యుటిఎఫ్ మహిళా విభాగం ఆవశ్యకతను వివరించారు. జిల్లా కార్యదర్శి ఎ.విజయకుమారి, మహిళా విభాగం కన్వీనర్ జి.ఉషా రాణి, కోకన్వీనర్ శ్రీలక్ష్మి, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.కె.

జాజులు, వై.ఎ.ఆర్.కె.ప్రసాద్, కోశాధికారి టి.అప్పారావు, విద్యా వికాస వేదిక కన్వీనర్ టి.అంబేద్క ర్, పెదగంట్యాడ మండలం ప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణ, పెందుర్తి మండలం ప్రధాన కార్యదర్శి సత్యం, వందలాది మంది మహిళా ఉపాధ్యాయులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### సమాజ మార్పుకోసం తెగువ చూపండి



సమాజ మార్పుకోసం మహిళలు తెగువ చూపాలని యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. యుటియఫ్ తూర్పుగోదావరి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు యం.విజయగౌరి అధ్యక్షతన మార్చి 4వ తేదీ కాకినాడ రూరల్ మండలంలో గల ఇంద్రపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలయందు నిర్వహించిన జిల్లా మహిళా టీచర్ల సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలపై పెరుగుతున్న హింస, అత్యాచారాలను అరికట్టాలంటే ప్రస్తుతమున్న చట్టాలు మరింత పదును కావాలన్నారు. వాటి అమలులో పాలకులు చిత్తశుద్ధి చూపాలన్నారు. జిల్లా కార్యదర్శి యస్.సరోజినీదేవి స్వాగతోపన్యాసం చేశారు. జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ జి.బేబీరాణి, ఐద్వా జిల్లా కార్యదర్శి సిహెచ్.రమణి మాట్లాడుతూ మహిళలు వివక్ష నుండి బయటపడాలంటే చదువే ఆయుధమని అన్నారు.

ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పిల్లి అనంతలక్ష్మి మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.అరుణకుమారి, ప్రధానోపాధ్యాయిని పి.నాగేశ్వరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ.శ్రీమణి, ఎన్.వి.రత్నకుమారి, జిల్లా కార్యదర్శి వి.సోనీ, జిల్లా కార్యవర్గ సభ్యులు యం.శ్రీపద్మ మణి మాట్లాడారు. ఈ సదస్సులో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, జిల్లా బాధ్యులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

### యుటియఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం




**కాకినాడ :** మహిళా సాధికారిత ఆచరణాత్మకంగా సాధించినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం అని జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్.లక్ష్మీ కుమారి అన్నారు. యుటియఫ్ నగర కార్యదర్శి జిడివికె కుమారి అధ్యక్షతన అర్బన్ డిఇ కార్యాలయం కాకినాడనందు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంనకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ఇంకా పోటీపడాలని కోరారు. యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ అరుణకుమారి స్వాగతోప న్యాసం చేశారు.

శ్రామిక మహిళా కన్వీనర్ జి.బేబిరాణి మాట్లాడుతూ సాధికారత సమావేశాలు ద్వారా కాకుండా రాజకీయాల ద్వారా మరియు పోటీతత్వం ద్వారా చైతన్యంతో హక్కులు సాధించాలని కోరారు. అనంతరం సిహెచ్ గిరిజ, పి.అనుపమలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కెఎన్ సుధారాణి, నఫీసా సుల్తానా, వై.రమ, పి.శ్రీలక్ష్మి, ఎం.వి.రత్నమాల, నోరు బలరామకృష్ణ, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ముక్తేశ్వరం :** అయినవిల్లి మండలంనందు మార్చి 8న అసోసి యేట్ అధ్యక్షురాలు హెచ్.కృష్ణకుమారి అధ్యక్షతన మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు ముఖ్యవక్తగా హాజరై మహిళలు మహిళా శక్తిగా ఎదగాలని, తమ సమస్యలను తామే పరిష్కరించే విధంగా ప్రతీ మహిళా చైతన్యం, ఆత్మ విశ్వాసం పొందాలన్నారు. ఈ కార్యక్రంలో స్థానిక పాఠశాల ప్రధానో పాధ్యాయిని ఎస్.దుర్గాదేవి, ఎంఇఓ జె.వి.కనక దుర్గ, జడ్పీటిసి జి.కాశీ అన్నపూర్ణ, పిహెచ్‌సి డాక్టర్ కుమారి మంగాదేవి, జిల్లా కోశాధికారి పి.వెంకటేశ్వరరావు, మండలశాఖ అధ్యక్షులు బంగార్రాజు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

**పి.గన్నవరం:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం యుటియఫ్ మండల సహాధ్యక్షురాలు కుంభా జ్యోతి అధ్యక్షతన పి.గన్నవరం మానవ వనరుల కేంద్రంనందు మార్చి 8న జరిగింది. ఈ కార్యక్రమ మునకు ముఖ్య అతిథిగా హాజరయిన రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యన్.అరుణకుమారి మాట్లాడుతూ మహిళల హక్కుల కొరకు చేసిన పోరాటాల ఫలితమే నేడు మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కె.హెలీనా, హెచ్ఎం బి.సుభాషిణి, బి.చిట్టితల్లి, గంటా వరలక్ష్మి, సిహెచ్.వి.రూపాలక్ష్మి, జి.సుదర్శిని, జి.జ్వాలా, సి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### మహిళా సాధికారత సాధన కొరకు ఉద్యమించాలి



మహిళా సాధికారత సాధన కోసం మహిళలు ఉద్య మానికి పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి డి.రమాదేవి పిలుపునిచ్చారు. భీమవరం పిఎస్ఎం బాలికల

హైస్కూలులో మార్చి 10న యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా టీచర్ల చైతన్య సదస్సు జిల్లా మహిళా విభాగం కన్వీనర్ బి.సుభాషిణి అధ్యక్షతన జరిగింది. 'మహిళా సాధికారత – ఉద్యమంలో మహిళల పాత్ర' అను అంశంపై రమాదేవి మాట్లాడుతూ, సమాజంలో సృష్టింపబడుతున్న సంపదలో 60% మహిళలు సాధిస్తుంటే 18% మాత్రమే వేతనాలుగా పొందుతున్నారని అన్నారు. ఈ అసమానతలకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని అన్నారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ 108 సంవత్సరాల క్రితం శ్రామిక మహిళలు హక్కుల సాధనలో పోరాడి సాధించుకున్న విజయానికి ప్రతీకగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని అన్నారు. మహళలు మహిళా దినోత్సవాన్ని మహిళ హక్కుల పోరాట దినంగా జరుపుకోవాలన్నారు. పాఠశాల విద్యారంగంలో 45% మంది మహిళా టీచర్లు ఉన్నారని, విద్యా కార్పొరేటీకరణ, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా మహిళా టీచర్లు ఉద్యమించాలన్నారు.

మహిళా టీచర్లకు 2 సం॥ల చైల్డ్‌కేర్ సెలవులను మంజూరు చేయాలి, మహిళా టీచర్లు అధికంగా ఉన్న పట్టణ ప్రాంతాలలో శిశు సంరక్షణాలయాలు ఏర్పాటు చేయాలని, మహిళలకు ప్రత్యేక స్టాఫ్ రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు పనిచేసే ప్రాంతాలలో మహిళల పట్ల లైంగిక వేధింపులు అరికట్టడానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు.

రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ మాట్లాడుతూ పాఠశాలల్లోని బాలికలకు నాప్‌కిన్స్ ఉచితంగా సరఫరా చేయాలని, బాలికాభివృద్ధి కోసం బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలన్నారు.

ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ మహిళా టీచర్ల సమస్యలపై శాసనమండలిలో మాట్లాడతానని అన్నారు. సదస్సుకు ముందు మహిళా టీచర్లు ర్యాలీ నిర్వహించారు.

ఈ సదస్సుకు మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయప్రభ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.జయకర్, బి.గోపిమూర్తి, జిల్లా సహాధ్యక్షులు కె.హరిప్రియ, జిల్లా కార్యదర్శులు సిహెచ్.శిరీష, ఎం.విజయకుమార్, ఎస్.రత్నరాజు, సిహెచ్.పట్టాభిరామయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.నరసింహారావు, ఆర్.బి.వి. లక్ష్మి మొదలగువారు పాల్గొన్నారు.

**కుకునూరు :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లాలో కుకునూరు డివిజన్‌లో ఆటల పోటీలు జరిపి 8వ తేదీన సదస్సు జరిపారు. ఈ కార్యక్రమంలో 40 మంది మహిళలు పాల్గొన్నారు. డివిజన్ కన్వీనర్ జిల్లా కార్యదర్శి బి.బాలకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

**ఏలూరు :** డివిజన్ కన్వీనర్ మరియు జిల్లా కార్యదర్శి ఆర్.రవికుమార్ ఆధ్వర్యంలో ఎర్‌డిజికె పాఠశాల నందు మార్చి 8న పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ నూర్జహన్ ముఖ్యఅతిధిగా వచ్చారు. ఈ కార్యక్రమంలో 80 మంది మహిళలు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి వి.కనక దుర్గ, జిల్లా మహిళా కన్వీనర్ బి.సుభాషిణి ఏలూరు టౌన్ బాధ్యులు కె.వి.అప్పారావు, బి.మోహనరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**తణుకు :**




తణుకు డివిజన్‌లో 8వ తేదీన ఆటల పోటీలు జరిపి సదస్సు నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళా ఉపాధ్యాయులకు స్ఫూర్తి దాయకం అయిన సందేశాన్ని అందించారు. 65 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దత్తు, టి.జె.జయకుమార్, పి.విష్ణుమూర్తి, కాళహస్తీశ్వరరావు, వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

**చింతలపూడి :** చింతలపూడి డివిజన్‌లో ఆటల పోటీలు జరిపి బహుమతులు ఇవ్వడం జరిగింది. 30 మంది మహిళలు కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా కార్యదర్శి పూరేటి శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ అప్పారావు, మండల నాయకులు పాల్గొన్నారు.

**దేవరపల్లి :** దేవరపల్లి మండలంలో మండల స్థాయిలో ఆటలు, వ్యాసరచన మొదలగు పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐద్వానాయకులు హరిష పాల్గొన్నారు. 120 మంది మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి వి.శంకరుడు నిర్వహించారు.

**తాడేపల్లిగూడెం :** జిల్లా సహాధ్యక్షురాలు కె.హరిప్రియ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం డివిజన్‌లో మార్చి 8న 75 మందితో మహిళా సదస్సు జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ పాల్గొని ఉద్యమాల్లో మహిళ పాత్ర అనే అంశంపై సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.శివ ప్రసాద్, మండల నాయకులు జయరాజు, పి.రామకృష్ణ, ఆలిషా తదితరులు పాల్గొన్నారు.

**మొగల్తూరు :** మొగల్తూరులో యుటియఫ్ ఆఫీస్‌నందు 70 మంది మహిళా ఉపాధ్యాయులతో సదస్సు నిర్వహించారు. పి.కృష్ణ కుమారి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి. నరసింహరావు, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయ ప్రభ, జిల్లా కార్యదర్శి ఎన్.సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

**నర్సాపురం:** నర్సాపురం యుటియఫ్ ఆఫీస్ నందు ఎం.మార్కండేయులు ఆధ్వర్యంలో 40మంది మహిళలతో సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పి.వి.నరసింహరావు మండల బాధ్యులు హాజరైనారు.

**పాలకొల్లు :**



పాలకొల్లు డివిజన్‌లో బి.ఆర్.ఎం.వి ఉన్నత పాఠశాల నందు 110 మందితో మహిళా సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త డా॥ టుజియశ్రీ, అతిథులుగా ఐద్వా జిల్లా కార్యదర్శి డి.కళ్యాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సి.హెచ్.శిరీష మరియు మండల బాధ్యులు ఆహ్మదున్నిసా తదితరులు పాల్గొన్నారు.

**జంగారెడ్డిగూడెం :** జంగారెడ్డిగూడెం డివిజన్‌లో 35 మందితో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.బి.వి.వి లక్ష్మి ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. జిల్లా కార్యదర్శి ఎం.వి.శ్యాంబాబు మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

**లింగపాలెం :** లింగపాలెం మండలంలో మండల సహాధ్యక్షురాలు డి.పద్మావతి అధ్యక్షతన 70 మంది మహిళలతో మహిళా దినోత్సవం జరిగింది. మండల ప్రధానకార్యదర్శి లక్ష్మణుడు, అధ్యక్షులు చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

**కొయ్యలగూడెం :** కొయ్యలగూడెం నందు జిల్లా కార్యదర్శి ఎ.విక్టర్ ఆధ్వర్యంలో 70 మంది మహిళలతో సదస్సు నిర్వహించ బడింది.

**నిడదవోలు :** నిడదవోలులో మహిళా సదస్సు జిల్లా కార్యదర్శి వి.డి.గంగాధరరావు, మండల బాధ్యులు తరుణ్‌కుమార్, తాతారావు, సురేషల ఆధ్వర్యంలో జరిగింది.

**పెనుగొండ :** పెనుగొండ ఎం.డి.వో కార్యాలయం యందు మండల బాధ్యులు ఎస్.జగదీష్, కె.నాగేశ్వరరావు ఎకెవి సత్యనారాయణ, సి.హెచ్.వి.ఎస్.ఎన్.రాజు, ఎన్.శ్రీనుబాబుల ఆధ్వర్యంలో మహిళా సదస్సు జరపబడింది. ఎం.డి.వో శ్రీమతి డి.పద్మిని, సర్పంచ్ వేదాల ఆశా జ్యోతి, ఎంపిపి టి.జె సురేఖ సన్మానం జరిపారు.

**గణపవరం :** గణపవరం ఎంఈవో కార్యాలయంలో మహిళా సదస్సు అన్ని సంఘాలతో కలిపి నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఎస్.రత్నరాజు, మండల బాధ్యులు పాల్గొన్నారు.

**ఉండ్రాజవరం :** ఉండ్రాజవరం ఎపిపి నెం.1 పాఠశాల నందు మహిళా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి సదస్సు జరిపి బహుమతులు ఇచ్చారు. మండల నాయకులు డి.రామారావు తదితరులు పాల్గొన్నారు. 40 మంది మహిళలు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**మచిలీపట్నం :** ఆధునిక సమాజంలో మహిళలపై వివక్ష కొన సాగుతూనే ఉందని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు జె.ఝాన్సీ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక యుటియఫ్ భవన్‌లో మార్చి 8న నిర్వహించారు. "మహిళలపై దాడులు – ప్రభుత్వాల వైఖరి – పరిష్కార మార్గాలు" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. సమావేశానికి ఐద్వా పట్టణ కార్యదర్శి కె.సుజాత అధ్యక్షత వహించారు. ఝాన్సీ మాట్లాడుతూ మహిళలు మరింతగా అభివృద్ధి సాధించాలంటే అక్షరాస్యత శాతాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఐద్వా జిల్లా నాయకురాలు వి.జ్యోతి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రమాదేవి మాట్లాడారు. కార్యక్రమంలో ఐద్వా పట్టణ నాయకులు లక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు సిహెచ్ విజయలక్ష్మి, బి.భవానీ, యుటియఫ్ మండల మహిళా కన్వీనర్ పద్మాంజలి, ఐసీఈయూ నాయకురాలు డి.స్వర్ణలత, సిఐటియు జిల్లా అధ్యక్షుడు చౌటుపల్లి రవి, పౌర సంఘం నాయకుడు కొడాలి శర్మ పాల్గొన్నారు.

**నూజివీడు :**



మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరిం చుకొని యుటియఫ్ నూజివీడు ఆధ్వర్యంలో నూజివీడు డివైఇఓ ఆఫీస్ మీటింగ్ హాల్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ మహిళా విభాగం సభ్యులు కె.పద్మావతి, బి.పద్మాలత, ఎం.మార్థ, పిఎస్ఆర్ దీవెన, టి.పద్మ శ్రీవల్లి నిర్వహిం చారు. ఏటిఓ వై.కరుణా మణి, జెడ్‌పిహెచ్ఎస్ హెచ్ఎం జి.విజయ కుమారి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి.పద్మజ, ఐద్వా నాయకురాలు పద్మాంజలిను సత్కరించారు. జిల్లా కార్యదర్శి జి. వెంకటేశ్వరరావు, మహిళా జిల్లా కో–కన్వీనర్ బి.అనూరాధ, యుటియఫ్ మండల అధ్యక్షులు సాకారవి, ట్రెజరర్ టి.హరిప్రసాద్, ఎన్ఎఎంబి అధ్యక్షులు పి.జోజప్ప మరియు నాయకులు పాల్గొన్నారు.

**కలిదిండి :**



మహిళలు అన్ని రంగాలలో చైతన్యవంతులై అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి పి.వి. సాగర్‌బాబు పిలుపునిచ్చారు. యుటియఫ్ కలిదిండి మండల మహిళా విభాగం కన్వీనర్ బి.ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో కలిదిండి హైస్కూల్‌నందు మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సున్న ఆంజనేయులు, మత్తి శ్రీనివాస్,

ఎండిఓ ఆంజనేయులు, ఎంఆర్ఓ వెన్నెల శ్రీనివాస్, ఎంఇఓ కె.నరేష్‌కుమార్, జెడ్‌పిటిసి నున్న రమాదేవి, ఎంపిపి బండి లక్ష్మి, యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ వరలక్ష్మి, భాస్కరరావు హెచ్ఎం జ్యోతి, యుటియఫ్ మండల శాఖ కోశాధికారి జి.భోగేశ్వరరావు, ఎం.ఎన్.స్వామి, రాజ మోహన్, రంగనాయకులు, మధుబాబు, టివిఎస్ మూర్తి, రేణుకాల రావు, కపర్ది, సుజ్యుడు, ప్రసాదరావు, రామకృష్ణ, సుప్రియన్, అప్పారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఏ.కొండూరు :**



యుటియఫ్ ఏ.కొండూరు మండల శాఖ ఆధ్వర్యంలో మార్చి 8న కంభంపాడు నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహింప బడింది. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ నాంచారావు హాజరైనారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. యుటియఫ్ నాయకులు సూర్య, ఇస్సాకు, చంటి, గోపి, రమేష్, లీల, కెఏ మంగమ్మ, ఉమాదేవి, సిహెచ్.కృష్ణారావు, కె.నాగరాజు, బి.విశ్వభారతి, తేజస్విని, వి.శ్రీ లక్ష్మి, కె.కె.జమున భాయి, ఎన్.అంజలిదేవి తదితరులు పాల్గొన్నారు.

**ఆగిరిపల్లి :**



స్థానిక జడ్పి హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సీనియర్ ఉపాధ్యాయులను జిల్లా యుటియఫ్ మహిళా కో-కన్వీనర్ అనురాధ, యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎ.జ్ఞానసుందరం, ఎం.జోగిరాజు, జిల్లా ప్రతినిధులు గంపా వెంక ట్రావు, రెడ్డి వెంకటేశ్వరరావు, జలసూత్రం వెంకటేశ్వరరావు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయులైన జి.వెంకటేశ్వ రమ్మ, రాణీ రత్నప్రభ, శారద, విజయలక్ష్మిలను ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ గౌసియాబేగం, ఎంఇఓ రత్న కుమార్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కొవ్వలి ఆనందకుమార్‌లు మాట్లాడుతూ మహిళలు సమాజంలో పురుషులతో పాటు సమానంగా ఎదగాలని, ఎదుగుతారని కొనియాడారు.

## గుంటూరు జిల్లా

### పురుషుల దృక్పథంలో మార్పు రావాలి

సమాజంలో మహిళల పట్ల పురుషుల దృక్పథంలో మార్పు రావాలని రాష్ట్ర పౌర గ్రంథాలయాల శాఖ అదనపు డైరెక్టర్ పి.పార్వతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యాలయంలో మార్చి 7,8 తేదీలలో 'మహిళలు-సాధికారత' అంశంపై నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభకు జిల్లా సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు.

పార్వతి మాట్లాడుతూ పిల్లలను పెంచడం, చదివించడం మొ॥ అన్ని అంశాలలో ఆడపిల్ల పట్ల ప్రతి దశలోనూ వివక్ష చూపుతున్నారని చెప్పారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి, శ్రామిక మహిళ కన్వీనర్ శివకుమారి, ఆఖలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు డి.రమాదేవి మాట్లాడారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా సబ్ కమిటీ కన్వీనర్ బి.ఆదిలక్ష్మి, జిల్లా కార్యదర్శి ఎం.డి.షకీలా బేగం, జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు, ప్రధానకార్యదర్శి ఎం.హనుమంత రావు, గౌరవాధ్యక్షులు ఎండి గౌస్, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

**అచ్చంపేట :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మండల ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మార్చి 8న అచ్చంపేటనందు మండల అధ్యక్షులు ఎం. శ్రీనివాసరావు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించుట జరిగినది. ఈకార్యక్రమానికి ముఖ్యవక్తగా మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పాల్గొని "గతంలో రోజుకు 15 గం॥లు పనిచేయాల్సి ఉండేదని, ఆ తర్వాత 12, 10..... 8 గంటలకు రావడానికి కారణం క్లారా జెట్కిన్ అనే మహిళ ఉద్యమాలు, త్యాగం ద్వారా సాధించిన ఘనత అని, ఉద్యమాలు, త్యాగాలతోనే సమస్య లకు పరిష్కారం లభిస్తుందని వివరించారు.

యుటియఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి ఎ.నాగకుసుమ కుమారి మాట్లాడుతూ ఉద్యమ పోరాటాలలో మహిళలను భాగస్వామ్యం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రాజశేఖర్, ఎం.పి.పి.ఉపాధ్యక్షులు పి.రామరావు, ఎంపిపి అధ్యక్షురాలు గూడేటి మార్తమ్మ, ఎస్‌బిఐ ఫీల్డ్ ఆఫీసర్ అరుణ, ఎస్‌బిఐ మేనేజర్ రాజారామ్ మోహన్‌రాయ్, ఎంపిడిఓ జి.నాయక్, మండల ప్రధాన కార్యదర్శి షేక్. హసన్ అహ్మద్, యుటియఫ్ సీనియర్ నాయకులు టి.శౌరి రెడ్డి, యుటియఫ్ కార్యకర్తలు, ఏపిసిపిఎస్ఇ మండల అధ్యక్షులు

గోపికృష్ణ, స్నేహ హస్తాల కో–ఆర్డినేటర్ కరిముల్ల బాబు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, మండల మహిళా ఉపాధ్యాయినీలు, ఛత్రోపాధ్యాయినీలు పాల్గొన్నారు

**సత్తెనపల్లి :**



మార్చి 8న సత్తెనపల్లి యుటియఫ్ ప్రాంతీయ కార్యా లయంలో "అంతర్జాతీయ మహిళా దినోత్సవం" ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా సత్తెనపల్లి యుటియఫ్ శాఖ గౌరవాధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్. ఆదినారాయణ మాట్లాడుతూ స్త్రీని ఒక వస్తువుగా పరిగణించకుండా అందరూ గౌరవించాలని, వారి ఎదుగుదలకు అందరం సహకరిద్దా మని కోరారు.

అనంతరం సీనియర్ మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ సత్తెనపల్లి ప్రాంతీయ శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సిహెచ్.శ్రీనివాసరావు, డి.కిషోర్, ఎం.బురాన్, కె.నరసింహరావు, బి.శేషరెడ్డి, చంద్రయ్య, పాల్‌రాజు, పి.హరిబాబు, సలీంగౌస్, భైరాణి హనుమంతరావు మరియు మహిళా ఉపాధ్యాయులైన ఎం.నాగకుసుమ కుమారి, శివభాయ్, షకీలా బేగం, అహ్మదీబేగమ్, వాసవి కన్యత, రమణమ్మ, అనురాధలను ఘనంగా సన్మానించారు.

### మహిళలు సాధికారతను సాధించాలి



**తుళ్ళూరు :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం తుళ్ళూరు మండల విద్యా వనరుల కేంద్రంలో స్థానిక యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో మార్చి 8న నిర్వహించారు. కార్యక్రమానికి మండల శాఖ సహాధ్యక్షులు కరుణకుమారి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల పరిషత్ అధ్యక్షులు వడ్లమూడి పద్మలత మాట్లాడుతూ "మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలంటే ఉపా ధ్యాయులు తరగతి గదుల్లోనే విద్యార్థినులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి గద్దె కోటేశ్వరరావు పాల్గొని సందేశమిచ్చారు. సాంస్కృతిక, క్రీడా పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమానికి యుటియఫ్ జిల్లా ఆడిట్ కన్వీనర్ కె.రవిచంద్రశేఖర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.శ్రీనివాసరావు, షేక్ బాజి మరియు వై.మెహర్ బాబా సహకారం అందించారు.

## ప్రకాశం జిల్లా

### ఉత్సాహంగా మహిళా దినోత్సవ వేడుకలు

**చీరాల :** పట్టణంలోని స్థానిక ఎన్‌జిఓ కార్యాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న మండలంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మహిళలకు యుటియఫ్ నాయకులు సమావేశం ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ ఉషారాణి, ఎస్‌టిఓ భాగ్యలక్ష్మి, కొత్తపేట ఎస్‌బిఐ మేనేజర్ ప్రమీల, ఈపూరు పాలెం ప్రధానోపాధ్యాయురాలు రత్నకుమారి, యుటియఫ్ సీనియర్ నాయకులు కుసుమకుమారి పాల్గొన్నారు. సదస్సుకు రాష్ట్ర మహిళా కౌన్సిలర్ ఎం.జ్ఞానమ్మ, అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు కె.వీరాంజనేయులు, సూరిబాబు, గవిని నాగేశ్వరరావు, పి.సురేష్, ఎస్‌కె జానీభాషా, సుభానీ, కుర్రా రామా రావు, కుర్రా శ్రీనివాసరావు, కాశీం, సుబ్బారెడ్డి, డి.నారపరెడ్డి, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

**కనిగిరి :**



యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం యుటియఫ్ సహాధ్యక్షురాలు గంగిరెడ్డి స్వప్న అధ్యక్షతన జరిగింది. కనిగిరి జడ్జి తంగమని మాట్లాడుతూ మహిళలపై జరుగుచున్న హింస, లైంగిక వేదింపులు, లింగ వివక్ష, అత్యాచారాలను ఎదుర్కోవాలంటే పోరాటాలే శరణ్యమన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా మనం బాలికల విద్యకోసం కృషి చేయాలన్నారు. తద్వారా బాలికల్లో స్వయం సమృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుష్మ, సరోజిని, బత్తుల పద్మావతి, సుబ్బరత్నమ్మ, ప్రమీల, లక్ష్మి, కవిత, ప్రేమలీల,కల్పన, అరుణ, రామచంద్రారెడ్డి, రామిరెడ్డి, ఖాజారహంతుళ్ళ, మీగడ వెంకటేశ్వరరెడ్డి, మున్నెల్లి తిరుపతిరెడ్డి, రాము, సుబ్బారావు, ఖాజా నాయబ్ రసూల్, జిలాని, గౌస్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**కందుకూరు :**



మార్చి 8న కందుకూరులోని జనార్ధనస్వామి కళ్యాణమండపం (ఎన్.అనసూయ ప్రాంగణం)లో యుటీఎఫ్,ఐద్వా, సిఐటియు, జె.వి.వి ఆధ్వర్యంలో 108వ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన సభకు యుటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎమ్.లెనినా అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి శ్రీదేవి మాట్లాడుతూ మహిళలలో 100శాతం అక్షరాస్యత సాధించటం ద్వారానే పాలకుల వైఖరి మారుతుందన్నారు. బాలికలు ఉన్నత విద్యను అభ్యసించటం ద్వారానే సమాజాన్ని మార్చగలం అన్నారు.

యుటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు పనిచేసేచోట భద్రత లేకపోవడం,లైంగిక వేధింపుల వల్ల మహిళలు అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందన్నారు. తూటాలను సైతం లెక్కచేయని మలాలా, సారాకి వ్యతిరేకంగా ఉద్యమించిన మొదటి మహిళ రోశమ్మ, తొలి ఉపాధ్యాయురాలు పూలే వంటి మహిళలు మనకు ఆదర్శం కావాలన్నారు. న్యూనతా భావాన్ని తొలగించుకొని మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చేటట్లు చైతన్యవంతులు కావాలన్నారు.

ఈ సభలో కందుకూరు సివిల్ కోర్టు ఏపిపి వి.చంద్రకుమారి, జెడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు డి.అనురాధ, కె.విజయలక్ష్మి, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్ కె.మున్వర్ సుల్తానా, సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎమ్. మనోజ,యూటీఫ్ జిల్లా కార్యదర్శి పి.రమణారెడ్డి, జిల్లా కౌన్సిలర్ పద్మ కిశోరి, జిల్లా కో-కన్వీనర్ కె.సరోజిని, జి.వీరమ్మ మాట్లాడారు. 400 మంది మహిళా ఉపాధ్యాయులు, అంగన్వాడీ, ఐద్వా మహిళలు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**కావలి :** యుటియఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కావలి పెన్షనర్స్ భవనంనందు జిల్లా కార్యదర్శి పి.మాధవ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సభకు కావలి డివిజన్ పరిధిలోని 150మంది మహిళా టీచర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో మార్పుకోసం మహిళలు కృషి చేయాలని కోరారు. ఈ సభకు రాష్ట్ర కమిటీ సభ్యులు సిఆర్ఎం లక్ష్మి అధ్యక్షత వహించారు. పెన్షనర్స్ అధ్యక్షులు ఆకుల రమణమ్మ, యుటియఫ్ నెల్లూరు జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.వి. సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి, డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు వత్తిడి వలన అనేక అనారోగ్యా లకు గురికావలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మధ్యాహ్న భోజన కార్యక్రమానికి జి.కళ్యాణి మరియు ఎస్ఎస్ ఎలక్ట్రానిక్స్ కె.జనార్ధన్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యం.ఆనందరావు, జి.వేణుగోపాల్, తోట వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్, సుధాకర్‌రావు పాల్గొన్నారు.

**కోట :**




యుటియఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల అసోసియేట్ అధ్యక్షులు ఎల్.మంజుల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ సీనియర్ మహిళా కార్యకర్తలయిన ఆర్.దీనమ్మ, డి.వేళాంగిణి, ఎన్. జ్యోతిని సన్మానించడం మరియు జిల్లా స్థాయిలో జరిగిన క్రీడా పోటీలో అత్యుత్తమంగా రాణించి గెలుపొందిన పి.కల్పన, కె.సుమలత లకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు జి.జె.రాజశేఖర్ పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం విజయవంతం



**శ్రీకాళహస్తి :** మహిళా దినోత్సవం తొట్టంబేడు మండల మహిళా కార్యదర్శి టి.సుజాత అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యదర్శి నల్లందుల గుణశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాసులు విచ్చేశారు. సుజాత మాట్లాడుతూ మహిళలు వారు చేసే వృత్తిలో ఎదుర్కొనే సమస్యలపై ధైర్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని చెప్పారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి నల్లందుల గుణ శేఖర్ రెడ్డి మహిళలు ఎదుర్కొనే సమస్యలపై మహిళలే గళం విప్పాలని, చురుకుగా పోరాటాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రాగిగుంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నారాయణమ్మ, సీనియర్ ఉపాధ్యాయురాళ్ళు స్వర్ణలత, వసంత కుమారి, పద్మజ, జ్ఞానప్రసూన, ప్రతిభారాణిలు ప్రసంగించారు.

ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి డివిజన్ కన్వీనర్ సూర్య ప్రకాష్, చిత్తూరు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ దామోదరం శెట్టి, గాయత్రి దేవి, నరసయ్య, దిలీప్, గోవిందయ్య, విజయకుమార్ తదితరులు హాజరైనారు.

**కడప జిల్లా**

### మహిళా చైతన్య సదస్సు

కడప జిల్లా గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో యుటియఫ్ మహిళా విభాగము ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించడమైనది. రూతు ఆరోగ్యమేరీ అధ్యక్షులుగా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రధానోపాధ్యా

యురాలు సత్యసుజాతమ్మ మాట్లాడుతూ స్త్రీని సమాజంలో సమానంగా ఆదరించినప్పుడే ఆ సమాజము అభివృద్ధి పథంలో పయనిస్తుం దన్నారు. సాంఘిక సంక్షేమశాఖ డిడి సరస్వతి విశిష్ట అతిథిగా విచ్చేసి మహిళలు హక్కుల కోసం పోరాడాలన్నారు. అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు సులోని మాట్లాడుతూ ఈ సంవత్సరం ఈ రోజు లక్ష్యంగా ప్రెస్ ఫర్ ప్రోగ్రెస్ అని నినాదిస్తు న్నారన్నారు.



ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి మహిళా ఉపా ధ్యాయులు, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు, జిల్లా కార్యదర్శి పి.మహేష్‌బాబులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### చరిత్రగతిని మార్చిన నాటి మహిళోద్యమాలు



**ఎమ్మిగనూరు :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక వీవర్స్‌కాలని ఉన్నత పాఠశాలలో యుటియఫ్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. మహిళా విభాగం కన్వీనర్ ఆర్.ఉమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప, సహాధ్యక్షులు ఎన్.నాగమణి, యుటియఫ్ నాయకులు ఎం.కె. విజయ లక్ష్మి, దావీదు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఎన్.నాగమణి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం చరిత్రగతిని మార్చడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాల కు స్ఫూర్తిగా నిలిచిందన్నారు.

ఈ సదస్సులో యుటియఫ్ వివిధ మండలాల మహిళా నాయకులు ఎస్.ఉమా, మంజుల, తులసి, పావని, జయమ్మ, పద్మావతమ్మ, నిర్మల, సాయిలక్ష్మిదేవి, సౌజన్యం, స్వాతి, బి.సుజాత, రాఘవేణి, శారద, పద్మావతి, విజయశాంతి, రంగనాయకి, చంద్ర కళ, ఆశ, బుతురాణి, ప్రమీల, మణికుమారి, వరలక్ష్మి, శైలజరాణి, విజయకుమారి, చిన్నభారతి తదితరులు పాల్గొన్నారు.

**ఆదోని :** యుటియఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం యుటియఫ్ జిల్లా కార్యదర్శి కుముదినిదేవి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఉపాధ్యాయినిలకు ఆటలు, పోటీలు నిర్వహించారు. 70మంది మహిళా ఉపాధ్యాయులు హాజరయ్యారు. యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్, యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.హనుమంతు, ఉపాధ్యాయినిలు జ్యోతి, అరుణజ్యోతి, కళ్యాణి, మంజుల, పార్వతి, సంధ్య, అమిషా, నిర్మల, యుటియఫ్ జిల్లా కౌన్సిలర్ జి.భాస్కర్‌లు పాల్గొన్నారు.

**ప్యాపిలి :**




ప్యాపిలిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలనందు 108వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకి బహుమతు లు అందజేయడం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం చేశారు.

### మహిళలు అన్ని రంగాలలో రాణించాలి



**నందికొట్కూరు :** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, విద్యా, ఉద్యోగపరంగా, సాంకేతికంగా చైతన్యవంతులుగా ఉండా లని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్ అన్నారు. మహిళా దినోత్సవ స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొన సాగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కె.సోమిరెడ్డి, జాన్ క్రిషోస్టమ్, ఇలియజ్ భాష, వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మహిళా సాధికారితతోనే సమాజ శ్రేయస్సు




**గోనెగండ్ల :** మహిళా సాధికారితతోనే సమాజ శ్రేయస్సు సాధ్యమని యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు నాగమణి, జిల్లా కార్యదర్శి వీరనారాయణమ్మ అన్నారు. మండల యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో యుటియఫ్ మండల మహిళా కన్వీనర్ సలోమి విశ్రాంతి అధ్యక్షతన మహిళా సదస్సు నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 40మంది మహిళా ఉపాధ్యాయులకు యుటియఫ్ శాఖ గోనెగండ్ల పక్షాన మెమోంటోలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జిక్రియా, నరసింహులు, రాష్ట్ర కౌన్సిలర్ బి.రాఘ వేంద్ర, జిల్లా కౌన్సిలర్లు కాశయ్య, శాంతిరాజు, శేఖర్‌బాబు, రంగన్న,

ఆనంద్, లక్ష్మన్న, రామకృష్ణ, ప్రకాష్, పాల్, లక్ష్మి, కృష్ణవేణి, రాజేశ్వరి, సుశీల, నాగలక్ష్మి, పావని, ధనలక్ష్మి, స్వర్ణమంజుల, దస్తగిరమ్మ, లలితమ్మ, ఇందిరా పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### ఘనంగా నిర్వహించిన మహిళా దినోత్సవం



అనంతపురం జిల్లాలో 10 కేంద్రాలలో 672మంది మహిళా కార్యకర్తలతో మహిళా దినోత్సవాలను ఘనంగా నిర్వహించడమైనది.

**అనంతపురం :** ఉపాధ్యాయ భవన్‌లో 150మంది మహిళలు – ముఖ్యఅతిథి మున్సిపల్ కార్పొరేషన్ సెక్రటరీ కమ్ అడ్మిన్, ప్రగతి లెక్చరర్ జ్యోతిలక్ష్మి, ఐద్వా నాయకురాలు సావిత్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య, కార్యదర్శులు సరళ, రూత్, ప్రమీలమ్మ, అనిల్‌కుమార్‌ల ఆధ్వర్యంలో జరిగింది.

**ఉరవకొండ :**




ఉరవకొండలో 65మంది మహిళలు హాజరైనారు. జిల్లా అధ్యక్షులు ఎం.సుధాకర్, జిల్లా కార్యదర్శి రామప్పచౌదరి, ఉరవకొండ ఎంఇఓ, వజ్రకరూర్ ఎంఇఓలు హాజరైనారు. సహాధ్యక్షులు శ్రీదేవి అధ్యక్షతన జరిగింది.

**బొమ్మనహాల్ :**



బొమ్మనహాల్ ఎంఆర్‌సిలో మండల విద్యాధికారి అధ్యక్షతన, సహాధ్యక్షులు గోవిందరాజులు ఆధ్వర్యంలో 50మంది మహిళలు పాల్గొన్నారు.

**రాయదుర్గం :** రాయదుర్గం ఎంపిడిఓ ఆఫీస్‌లో 67మంది మహిళలతో ర్యాలీ జరిగింది. జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

**ధర్మవరం :** ధర్మవరంలో కోశాధికారి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రాంతీయ కార్యాలయంలో జరిగింది. 20మంది హాజరైనారు.

**పెనుగొండ :** జెడ్‌పిటిసి కవితమ్మ, ఎంపిడిఓ శివశంకరప్ప, ఐఓఆర్‌డి సరస్వతమ్మల అధ్యక్షతన జిల్లా కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. 8మంది మహిళలకు సన్మానం చేయడం జరిగింది. 70మంది హాజరైనారు.

**హిందూపురం :** జిల్లా కార్యదర్శి అశ్వత్థప్ప, మారుతీ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో, సి.జి.గర్ల్స్ హైస్కూల్ హెచ్‌ఎం జ్యోతి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. దాదాపుగా 100మంది మహిళలు పాల్గొన్నారు. చెన్నకేశవులు, బాబులు పాల్గొన్నారు.

**పరిగి :** జిల్లా కార్యదర్శి ఓబులేసు అధ్యక్షతన, ఆర్‌డబ్ల్యుఎస్, ఏఇ దివ్య, ఆయుర్వేదిక్ డాక్టర్ అనురాధ అధ్యక్షతన సమావేశం జరిగింది. 60మంది పాల్గొన్నారు.

**మడకశిర :** జిల్లా కార్యదర్శి మాలింగప్ప, మండల అధ్యక్షులు భూతన్నల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ భవన్‌లో సీనియర్ ఉపాధ్యాయులను సన్మానం చేశారు. దాదాపుగా 70మంది పాల్గొన్నారు.

**పెద్ద పప్పూరు :** జిల్లా కార్యదర్శి రఘురామయ్య ఆధ్వర్యంలో మండల వనరుల కేంద్రం పెద్దపప్పూరు మండలంనందు జరిగింది. దాదాపుగా 20మంది పాల్గొన్నారు.

### ప్రభుత్వ బడిని బ్రతికించే బాధ్యత గురువులదే

ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యా విధానం గందరగోళంగా తయా రయింది. ఇటీవల జరుగుతున్న సమ్మేటివ్ పరీక్షలే ఉదాహరణ. పరీక్షల నిర్వహణ, లీకులు, ఫలితాల ఆలస్యంలో విద్యాశాఖ నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుంది. ప్రస్తుతం అమలు చేస్తున్న విద్యావిధానం ఏమిటో ఎవరికి అర్థంకాని విధంగా రోజుకో ఉత్తర్వు, పూటకొక విధానం అమలు చేస్తూ అటు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అయోమయానికి గురిచేయడం విద్యాశాఖకు అలవాటుగా మారింది. గత మూడే యేళ్ళలో విద్యాశాఖ చేసిన వింత ప్రయోగాలు, నిర్ణయాలు అభ్యసనా వాతావరణానికి తీవ్ర విఘాతం కల్గించాయి. ప్రస్తుతం అమలు చేస్తున్న విద్యా విధానం పట్ల కనీస అవగాహన విద్యాశాఖ అధికారులు కూడా తెలియదు అనడంలో సందేహం లేదు ఎందు కంటే ఎస్‌సిఇఆర్‌టి, ఆర్‌విఎం, ఆర్‌ఎంఎస్‌ఏ వంటి విద్యా సంస్థలు మధ్య సమన్వయం లేదు. ఇవికాక పాఠ్య పుస్తకాలు సకాలంలో అందజేయకపోవడం, చాలిచాలనీ ఏకరూప దుస్తులు పంపిణీ, ఎండిఎంలో నాణ్యత లోపం, రేషనలైజేషన్, పాఠశాలల మూసివేత, మధ్యలో బదిలీలు, ఉపాధ్యాయులపై ఆన్‌లైన్ పనులు ఒత్తిడి, విద్యాయేతర కార్యక్రమాలు ఇలా ఒకటేమిటి ప్రభుత్వ విద్యా రంగాన్ని నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నారా అన్నట్లు వుంది.

విద్యాశాఖ, ప్రభుత్వ నిర్ణయాలు, బయోమెట్రిక్ మీద ఉన్న శ్రద్ధ మౌలిక సదుపాయలు కల్పించడం లేదు. చాలా పాఠశాలలకు ప్రహరీగోడ, మంచినీరు, మరుగుదొడ్డి సదుపాయాలు లేవు. ఇవి అన్నీ ఒకవైపు అయితే కార్పొరేట్ శక్తుల చేతుల్లో విద్యారంగం శాసించబడుతుంది అనే విషయం జగమెరిగిన సత్యం. ఇటువంటి పరిస్థితిని నుండి గట్టెక్కించవలసిన బాధ్యత గురువుల మీద ఉంది. విద్యను వ్యాపార దృష్టితో చూసే కార్పొరేట్ శక్తులు ఉన్నంతకాలం ఈ పరిస్థితిలో మార్పు ఉండదు. విద్యను సార్వజనీనా చేయాలంటే విద్యారంగం మొత్తం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలి. కాని ప్రభుత్వ ఆలోచనలు విరుద్ధంగా ఉంటాయి. ఏది ఏమైనా ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకునే ఉద్యమాన్ని ఉపాధ్యాయులు నడపకపోతే భారీ మూల్యం చెల్లించుకోకతప్పదు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. 5,9 తరగతుల విద్యార్థులకు జ్ఞానధార కార్యక్రమం
   **ఆర్‌సి నం.21/బి/సి & టి/ఎస్‌సిఇఆర్‌టి/ 2018; తేది.20.03.2018**
2. ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలపై ట్రెజరీ కంట్రోల్ ఎత్తివేత
   **జిఓ ఎంఎస్ నం.43 ఆర్థిక; తేది.24.03.2018**
3. ఉపాధ్యాయుల అంతర్‌రాష్ట్ర బదిలీలకు మార్గదర్శకాలు
   **మెమో నం.834401/సర్వీస్-2/ఎ.2/2017 విద్య; తేది.04.02.2018**
4. మధ్యాహ్నభోజన పథకం బడ్జెట్ విడుదల
   **జిఓ ఆర్‌టి నం.32 విద్య; తేది.19.02.2018**
5. అన్ని పాఠశాలల్లో బయోమెట్రిక్ హాజరు, సెలవుల నమోదుపై ఉత్తర్వులు
   **ఆర్‌సి నం.152/ఐటిసెల్/2016 సిఎస్ఇ; తేది.27.02.2018.**
6. పాఠశాలల్లో స్వచ్ఛప్రతిజ్ఞ నిర్వహించాలి
   **ఆర్‌సి నం.418-8/డిఎస్ఇ/డిసి/ఎల్‌సిక్యూ నం.9423/2017 సిఎస్ఇ; తేది.07.03.2018**
7. 10వ తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలనకు కమిటీ
   **ఆర్‌సి నం.3/బి/స్టిఇ/ఎస్‌సిఇఆర్‌టి/2016; తేది.09.03.2018**
8. ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు, డిఎ అరియర్ బడ్జెట్ విడుదల
   **జిఓ ఆర్‌టి నం.52 విద్య; తేది.16.03.2018**
9. 2018-19 అకడమిక్ క్యాలెండర్ తయారీకి వర్క్‌షాపు నిర్వహణ
   **ఆర్‌సి నం.443/బి2/సి&టి/ఎస్‌సిఇఆర్‌టి/2014; తేది.15.03.2018.**
10. వర్చువల్ క్లాస్‌రూం అమలుకు ఉత్తర్వులు
    **ఆర్‌సి నం.79/ఐటి-సెల్ (పిఎంయు-1)/2016 సిఎస్ఇ; తేది.13.03.2018**
11. సిఎఫ్‌ఎంఎస్ నిర్వహణ పరిశీలన ఉత్తర్వులు
    **జిఓ ఎంఎస్ నం.37 ఆర్థిక; తేది.13.03.2018**
12. సిఎంఎంఎస్ నిర్వహణకు సమాచారం నిర్ధారణకు ఉత్తర్వులు
    **జిఓ ఎంఎస్ నం.39 ఆర్థిక; తేది.17.03.2018**
13. ప్రాథమిక తరగతులలో సమాంతర ఇంగ్లీష్ మీడియంకు అనుమతి
    **ఆర్‌సి నం.29/ఎ&1/2017 సిఎస్ఇ; తేది.14.03.2018**
14. ఆం.ప్ర.ఉద్యోగుల సంక్షేమ నిధికి మ్యాచింగ్ గ్రాంట్ విడుదల
    **జిఓ ఎంఎస్ నం.25 ఆర్థిక; తేది.19.02.2018**
15. ఆం.ప్ర.ఉద్యోగుల సంక్షేమ నిధినుండి లోను మంజూరుకు నిధులు విడుదల
    **జిఓ ఎంఎస్ నం.24 ఆర్థిక; తేది.19.02.2018**

## పాఠకులకు గమనిక

తెలుగు మాస పత్రికలలో ఇంగ్లీషులో ప్రభుత్వ ఉత్తర్వులు, ఇంగ్లీషులో వ్యాసాలు వంటివి ప్రచురించ రాదని పోస్టల్ శాఖ వారు అభ్యంతరం తెలిపారు. అందువలన ప్రభుత్వ ఉత్తర్వుల నంబరు, వివరాలు మాత్రమే ప్రచురించడం జరుగుతున్నది. ప్రభుత్వ ఉత్తర్వులు యధావిధిగా ప్రచురించడా నికి పోస్టల్ డిపార్టు మెంట్ వారికి, రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ వారికి ప్రతి పాదనలు పంపడం జరిగింది. పోస్టల్ పర్మిషన్ కొరకు కృషి చేయడం జరుగుతున్నది. అసౌకర్యానికి చింతిస్తున్నాం. – సంపాదకవర్గం

## మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలు చేపట్టాలి

మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ మరియు ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలను చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.మురళీ మోహన్, ఎన్.బోసుబాబులు పాఠశాల విద్యాశాఖ కమీషనర్‌ను కోరారు. మార్చి 13న పిడిఎఫ్ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం, బి.నాగేశ్వరరావు, వై.శ్రీనివాసులురెడ్డి, రాము సూర్యారావులతో కలిసి పాఠశాల విద్యా కమీషనర్ కె.సంధ్యారాణితో మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించారు. ఈ యేడాది సాధారణ బదిలీలు చేయాలని, అకడమిక్ మానిటరింగ్ అధికారులు ఉపా ధ్యాయులపై వేధింపులు ఆపాలని, పిజిటిలు మరియు టిజిటిలకు ప్రమోషన్లు ఇవ్వాలని, ఇంటర్ స్పాట్‌కి పిజిటిలందరిని అనుమతించాలని, రెండవ ఫేజ్ పిజిటి మరియు టిజిటిలకు ప్రమోషన్లు ఇవ్వాలని, రెండవ ఫేజ్ పిజిటి మరియు టిజిటిలకు 10వ పిఆర్‌సి ఫిట్‌మెంట్‌లో తేడాను సరిచేయాలని, ఫిబ్రవరి జీతాలు చెల్లించాలని, హిందీ పిజిటి పోస్టు కేటాయించాలని, ఫిజికల్ డైరెక్టర్ల జీతాలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను పరిష్కరించరిం చాలని కమీషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి, ఏపి ఎంఎస్‌టిఎఫ్ నాయకులు సుబ్బారావు, వివి రమణయ్యలు పాల్గొన్నారు.

## యుటియఫ్ ఆర్థిక సహాయం



**కైకలూరు :** సీతనపల్లి ప్రాథమిక పాఠశాల నందు కుకింగ్ ఏజెన్సీగా పనిచేస్తున్న గోకనబోయిన మంగమ్మ ఇల్లు పూర్తిగా అగ్ని ప్రమాదంలో కాలిపోయినందున యుటియఫ్ కైకలూరు శాఖ మార్చి 13న రూ.5,000/-లు విరాళంగా అందజేసింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ కైకలూరు ప్రధానకార్యదర్శి రవిశంకర్, అధ్యక్షులు యేసురత్నం, కోశాధికారి వెంకటేశ్వర రావు, కార్యదర్శులు బ్రహ్మానందరావు, అనిల్‌కుమార్, జిల్లా కౌన్సిలర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

# ఏవిఎస్ వర్ధంతి సభలు


తూర్పుగోదావరి అమలాపురంలో


విజయవాడలో


పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో


గుంటూరులో


అనంతపురంలో


కర్నూలులో


శ్రీకాకుళంలో


విజయనగరం జిల్లా బొబ్బిలిలో


కడపలో


నెల్లూరులో


తూ॥గో॥ జిల్లా జగ్గయ్యపేటలో మన బడి కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ


శ్రీ కర్రి వెంకటరమణ, పి.ఎస్.హెచ్.ఎం. కొత్తపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా పదవీ విరమణ సందర్భంగా రాష్ట్ర సంఘానికి విరాళం రూ.2000/-


సిహెచ్.సిహెచ్. సత్యనారాయణ, పిఎస్ హెచ్ఎం, యం.పి.పి. స్కూల్, ప్రత్తిపాడు, తూ॥గో॥ జిల్లా పదవీ విరమణ సందర్భంగా రాష్ట్ర సంఘానికి విరాళం రూ.2000/-


శ్రీ శిలువ రాజు, జెడ్.పి.పి. ఉన్నత పాఠశాల ఇంద్రపాలెం, కాకినాడ రూరల్, తూ॥గో॥ జిల్లా పదవీ విరమణ సందర్భంగా రాష్ట్ర సంఘానికి విరాళం రూ.2000/-


శ్రీమతి జి.ఆర్.సూర్యకళ, కాకినాడ టౌన్ తూర్పుగోదావరి జిల్లా పదవీ విరమణ సందర్భంగా రాష్ట్ర సంఘానికి విరాళం రూ.2000/-

RNI. No. 25433/75 IKYA UPADHYAYA Dt. of Pub. : 07/04/2018 Dt. of Posting : 11,12/04/2018 No.of Pages : 44 Licence No. D/VJ/159/2018-20

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు



విజయనగరంలో



పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో



కర్నూలులో




ప్రకాశం జిల్లా కందుకూరులో



శ్రీకాకుళంలో




విశాఖలో




తూ॥గో॥ జిల్లా ఇంద్రపాలెంలో




చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో



అనంతపురంలో




నెల్లూరులో




గుంటూరులో




పశ్చిమగోదావరిలో అక్రమ సస్పెన్షన్ ధర్నా
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ




కడపలో డిఈఓ కార్యాలయం వద్ద ధర్నా

To, ____________________________________

________________________________________

________________________________________

________________________________________

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawda-02.
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao